CHAITHANYA RATHAM THURSDAY 29 JUNE 2023 https://www.telugudesam.org/



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

ముస్లిం సోదరుల త్యాగనిరతిని, ధర్మ నిబద్ధతను, దైవ భక్తినీ చాటే పండుగ బక్రీద్. మనకు కలిగిన దానిని సాటివారితో కలిసి పంచుకోవాలనే చెప్పే గొప్ప మానవతా వాదాన్ని చాటే బక్రీద్ పండుగను. భక్తి ప్రపత్తులతో జరుపుకుంటున్న ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు.

– నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



నేడే విడుదల

## జగన్ నవరత్నాల బాగోతం

### అమలు వాస్తవాలను వెల్లడించనున్న అచ్చెన్నాయుడు

2019లో అధికారంలోకి వచ్చాక సంవత్సరం గడిచీ గడవక ముందే ఎన్నికలకు ముందు తాము ప్రకటించిన మ్యానిఫెస్టోలోని 95 శాతం హామీలను అమలు చేశామని ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ప్రకటించారు. దాన్ని క్రమేణా పెంచుకుంటూ పోతూ ఇటీవల కొద్ది నెలలుగా తామిచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చామని జంకు బొంకు లేకుండా అబద్ధాలు వల్లె వేస్తున్నాడాయన. ఒక అబద్ధాన్ని 10 సార్లు చెబితే ప్రజలు నమ్మి అదే నిజం అనుకుంటారని ఆయన గట్టి విశ్వాసం. జగన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో వైసీపీ మ్యానిఫెస్టోలోని హామీల అమలును తెలుగుదేశం పార్టీ క్షుణ్ణంగా విశ్లేషించింది. జగన్ రెడ్డి మ్యానిఫెస్టోకు 'నవరత్నాలు' ఎంతో కీలకమైన అంశమని ఆయన, ఆయన అనుచరగణం తరుచుగా నొక్కి వక్కాణిస్తుంటారు. ఇవి రైతులు, ఆరోగ్యం, పిల్లల చదువులు, పింఛన్లు, పేదలకు పక్కా ఇళ్లు, ఉన్నత విద్య, సాగునీరు, మద్యపాన నిషేధం, మహిళలకు సంబంధించిన ప్రధానమైన అంశాలు. తన బటన్ నొక్కుడు ముసుగుతోటి, చెప్పినవన్నీ చేశానని పదే పదే చెప్పే అబద్ధాలతోటి ప్రజలను మోసగించి రానున్న ఎన్నికల్లో ఓట్ల కోసం ఆరాటపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి హామీల అమలులోని వాస్తవాలను అంకెల ఆధారంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు నేడు (29.06.2023) తెదేపా కేంద్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో వెల్లడించనున్నారు. జగన్ నవరత్నాల అమలుపై ఒక వివరణాత్మక నివేదికను కూడా విడుదల చేస్తారు. ఇతర నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

జగన్ రెడ్డి చెప్పిందేంటి? చేసిందేంటి ? మాట తప్పను మడమ తిప్పను అని పదే పదే చెప్పుకునే జగన్ రెడ్డి మాటకు చేతలకు వ్యత్యాసం ఎంత?

**ఈ అంశాలపై తెలుగుదేశం తీర్పు నేడే**

జారిపోతున్న దళిత ఓటు,

### వైసీపీకి తలపోటు

- చుట్టుముడుతున్న దళిత సునామీని తట్టుకునేదెలా?
- తాడేపల్లి ప్యాలెస్‌లో కలవరం
- టీడీపీ కార్యాలయంలో దళిత ఆత్మీయ సమావేశాలు గ్రాండ్ సక్సెస్
- దళిత ద్రోహి జగన్‌ను ఓడిద్దాం అంటూ దద్దరిల్లిన నినాదాలు

10

## రాష్ట్రమంతటా.. యువగళం ప్రతిధ్వనులే!



- జగన్ సభల్లో జనం ఉండరు... మా సభల్లో ఖాళీ ఉండదు!
- చంద్రబాబు హీరో అయితే జగన్ జీరో!
- జగన్ చెత్తపాలన గురించి వారి ఎమ్మెల్యేలే చెబుతున్నారు
- సిల్లీ బచ్చా...వాగుడు కట్టిపెట్టి బహిరంగచర్చకు రా!
- కలెక్షన్ ప్రసాద్ గా మారిన గూడూరు ఎమ్మెల్యే
- కోట బహిరంగసభలో నిప్పులు చెరిగిన నారా లోకేష్

4



## రాష్ట్రంలో ఓట్ల దొంగలు

7

**యువగళం పాదయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: 1835.2 కి.మీ.

28-6-2023 నడిచిన దూరం: 13.6 కి.మీ.

చైతన్యరథం

# యువగళం-జనవాణి
# 140వ రోజు




## 28-06-2023

**కాకువారిపాలెం, గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా).**
**కానిస్టేబుల్ భూమికే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు దిక్కెవరు?!**

ఈరోజు కోట క్రాస్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభించాను. కొక్కుపాడుకు చెందిన సంతోషమ్మ తమ సమస్యను తెలియజేస్తూ...మా గ్రామంలో అంగన్వాడీ సెంటర్ అధ్వాన్నంగా ఉంది. కిటికీలు, మౌలిక సదుపాయాలు లేవు. రాత్రిపూట విష పురుగులు, పాములు అంగన్వాడీ సెంటర్లోకి ప్రవేశిస్తున్నాయి. పిల్లలు స్కూలుకు వెళ్లిన సమయంలో అవి బయటకు వస్తుండటంతో పసిపిల్లల ప్రాణాలను పణంగా పెట్టి అంగన్వాడీ సెంటర్‌కు పంపాల్సి వస్తోంది. అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయింది. కోట గాంధీ బొమ్మ సెంటర్ కు చెందిన రంగారావు అనే చిరువ్యాపారి తమ ఇబ్బందులను తెలియజేస్తూ బోర్డులపై పన్ను, చెత్తపన్ను అంటూ రకరకాల పేర్లతో మాపై భారం పడుతున్నారు. కనీసం డ్రైనేజీలను శుభ్రం చేసే దిక్కులేకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ కారణంగా మా వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ఆవేదన చెందాడు. కోట దళితవాడకు చెందిన ప్రజలు తమ కష్టాలను చెబుతూ...మా కాలనీమీదుగా వెళ్లే పంటకాల్వలోకి డ్రైనేజీ మురుగును కలుపుతున్నారు, దీనివల్ల దోమలు పెరిగిపోయి తీవ్ర అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన చెందారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పట్టణాల్లో పారిశుధ్యం, డ్రైనేజిల నిర్వహణ, వీధిలైట్లను సైతం పట్టించుకునే వారు లేరు. మున్సిపాలిటీల్లో కరెంటు బిల్లులు, బ్లీచింగ్ పౌడర్‌కు కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. వైసిపి ప్రజాప్రతినిధులకు దోచుకోవడం, దాచుకోవడంపై తప్ప ప్రజా సమస్యలపై శ్రద్ధలేదు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం స్థానిక సంస్థలను బలోపేతం చేసి పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు మెరుగైన సేవలందిస్తుంది.

కోట క్రాస్ వద్ద క్యాంప్ సైట్‌లో ఓకానిస్టేబుల్ సోదరుడు నన్ను కలిసి తమ గోడు వెళ్లబోసుకుంటూ...మాది ఓజిలి మండలంలోని ఓ గ్రామం. నా తల్లికి పూర్వీకులద్వారా 3.5ఎకరాల డీకేటీ పట్టా భూమి సంక్రమించింది. ఎన్నోఏళ్లుగా మేం ఆ భూమిని సాగు చేసుకుంటున్నాం. అమ్మ గుండె జబ్బు, పక్షవాతంతో బాధపడుతోంది. మా భూమిని గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ ఆక్రమించాడు. దీనిపై మేం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేసినా ప్రయోజనంలేదు. నాభూమిని దున్నుకుంటున్న సమయంలో వైసీపీ నేతలు నాపై దాడికి వచ్చారు. ఈ విషయమై నేను ఓజిలి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే,ఎస్.ఐ నాపైనే ఎదురుకేసు పెట్టి, నన్ను నాభార్యను అర్ధరాత్రి వరకు స్టేషన్‌లోనే పెట్టి వేధించారు. ఇటువంటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదు సార్ అంటూ కానిస్టేబుల్ అన్న కన్నీళ్ల పర్యంతమయ్యాడు. రాష్ట్రంలో చట్టాన్ని పరిరక్షించే పోలీసులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు దిక్కెవరు?

కోట పట్టణంలో కొందరు స్థానికులు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ అవినీతి చిట్టాను నాకు అందజేశారు. తాను టిక్కెట్ తెచ్చుకోవడానికి జగన్ కు చాలా సమర్పించుకోవాల్సి వచ్చిందని అనుయాయుల వద్ద చెప్పుకునే ఎమ్మెల్యే... అవి రాబట్టుకోవడానికి కలెక్షన్ కౌంటర్ ఓపెన్ చేశారు. కూరగాయలు అమ్ముకునే చిరువ్యాపారుల నుంచి చికెన్ షాపులు, చేపల మార్కెట్ వరకు ఏ ఒక్కరినీ వదలకుండా వసూళ్ల పర్వానికి తెరలేపారు. గూడూరు, చిల్లకూరు మండలాల్లో ఎమ్మెల్యే కుమారుడు నవీన్ నేతృత్వాన గ్రావెల్ మాఫియా నడుపుతున్నారు. ఇప్పటికే అక్రమ గ్రావెల్‌ద్వారా రూ.100కోట్లు కొట్టేసినట్లు నియోజకవర్గంలో వైసిపినేతలే చెబుతున్నారట. తమవద్దకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు సిఫారసు లెటర్ ఇవ్వడానికి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. అంగన్వాడీ పోస్టులు, ఉద్యోగుల బదిలీలు, నామినేటెడ్ పోస్టులు, గుడి ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పదవుల వరకు ప్రతిదానికీ ఓ రేటు పెట్టి అమ్మేస్తున్నారు. గూడూరు మున్సిపాలిటీలో కమిషనర్ ను భాగస్వామిగా చేసుకొని ఏకంగా రోడ్లు వెయ్యకుండానే బిల్లులు డ్రా చేయడం వరప్రసాద్ స్పెషాలిటీ. షాపింగ్ కాంప్లెక్ లో చిరువ్యాపారులకు గదుల కేటాయింపు కోసం స్పెషల్ ఆఫీసర్లతో దొంగ సంతకాలు చేయించి 50 కోట్లు దోచేశాడు. మున్సిపాలిటీలో వసూళ్లకు మీరారెడ్డి, గ్రావెల్ అక్రమ తవ్వకాలకు సతీష్ రెడ్డిని కలెక్షన్ ఏజంట్ గా పెట్టుకున్నారు. ఇసుక, గ్రావెల్, సిలికా ట్రాన్స్ పోర్ట్ ద్వారా వచ్చే కలెక్షన్ల లెక్కల కోసం ఏకంగా 100మంది పనిచేస్తున్నారు. గూడూరు నియోజకవర్గ పరిధిలో సిలికా అక్రమ తవ్వకాలు, రవాణా ద్వారా జగన్ అండ్ కో రూ.5వేల కోట్లు దోచేసింది. ఇటువంటి అవినీతి అనకొండల భరతం పట్టడానికే యువగళం పాదయాత్ర ప్రారంభించాను... ప్రజలంతా నాతో గొంతు కలపండి.

Yours
Nara Lokesh

### యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటివరకు నడిచిన మొత్తం దూరం: **1835.2 కి.మీ.**
నిన్న నడిచిన దూరం: **13.6 కి.మీ.**
**141**వ రోజు పాదయాత్ర వివరాలు **(29.6.2023)**:
గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం (తిరుపతి జిల్లా):
సాయంత్రం
**2.00** – కాకువారిపాలెం క్యాంప్ సైట్‌లో యువతతో ముఖాముఖి.
**4.00** – కాకువారిపాలెం క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
**4.10** – కాకువారిపాలెంలో రైతులతో సమావేశం.
**5.10** – బల్లవోలులో స్థానికులతో సమావేశం.
**5.40** –బల్లవోలు ఎస్టీ కాలనీలో స్థానికులతో మాటామంతీ.
**6.10** – కొత్తపాలెం క్రాస్ వద్ద స్థానికులతో మాటామంతీ.
**6.35** – చింతవరంలో స్థానికులతో సమావేశం.
**6.50** – చింతవరం జంక్షన్‌లో స్థానికులతో సమావేశం.
**7.00** – చింతవరం అరుంధతివాడలో స్థానికులతో సమావేశం.
**7.20** – మొగలికొత్తపాలెంలో స్థానికులతో సమావేశం.
**7.35** – అల్లీపురంలో స్థానికులతో సమావేశం.
**7.50** – ఏరూరులో స్థానికులతో మాటామంతీ.
**8.55** – మోమిడి ఎస్సీ కాలనీలో సమావేశం.
**9.05** – మోమిడిలో స్థానికులతో సమావేశం.
**9.30** – వరగలి శివారు క్యాంప్ సైట్‌లో బస.




### రైతులకు వరం - సింగల్ విండో విధానం

1987కు ముందు రైతులకు 218 ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధి బ్యాంకుల ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను, 4,610 సహకార పరపతి సంఘాలలో పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలు ఒకే చోట అందించే విధానాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చిన "రైతు బాంధవుడు" అన్న ఎన్.టి.ఆర్.

– టి.డి.జనార్ధన్

### మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### అన్నగారి పిలుపుతో...

నందమూరి తారక రామారావుగారి ఆహ్వానంపై 1983లో తెలుగుదేశం పార్టీలో చేరారు మన చంద్రన్న

– టి.డి. జనార్ధన్



### జగన్ ఫిష్ ఆంధ్ర... యువత భవిత ఫినిష్ ఆంధ్ర!

ఇది గూడూరు నియోజకవర్గం కోట పట్టణంలో జగన్మోహన్ రెడ్డి ఏర్పాటుచేసి ఫిష్ అంధ్ర చేపల దుకాణం. చిత్తశుద్ధి, అవగాహన లేమి కారణంగా ప్రారంభించిన కొద్దిరోజులకే ఫిష్ ఆంధ్రా కాస్త ఫినిష్ అంధ్రగామారి, పులివెందులతో సహా రాష్ట్రంలోని అన్ని దుకాణాలు మూతబడ్డాయి. కియా, ఫాక్స్ కాన్, సెల్ కాన్ వంటి పరిశ్రమలతో విజనరీ చంద్రబాబుగారు రాష్ట్రంలో లక్షలాదిమందికి ఉద్యోగాలిస్తే, చేపలు, మాంసం దుకాణాల పేరుతో జగన్ యువత భవితను అంధకారమయం చేశారు. విజనరీ పాలనకు, విధ్వంసకుడి వికృత చర్యలకు తేడా ఇదే తమ్ముళ్లా..!

...నారా లోకేష్, (యువగళం పాదయాత్ర నుండి.)

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

# గూడూరు నియోజకవర్గంలో హోరెత్తిన యువగళం

## కోట బహిరంగసభకు కిటకిటలాడిన జనం / అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం.. ఆత్మీయ స్వాగతం



గూడూరు: రాష్ట్రంలో అరా కపాలనను అంత మొందించడమే లక్ష్యంగా యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గూడూరు అసెంబ్లీ నియోజక వర్గంలో హోరెత్తుతోంది. యువనేత లోకేష్‌కు అడు గడుగునా జనం నీరాజనాలతో బ్రహ్మరథం పడుతు న్నారు. భారీ గజమాలలతో సత్కరిస్తూ, హారతులు, పూలవర్షంతో గ్రామాల్లోకి యువనేతను స్వాగతిస్తున్నా రు. 140వరోజు యువగళం పాదయాత్రకు గూడూరు నియోజకవర్గ ప్రజలనుంచి అనూహ్య స్పందన లభిం చింది. కోట గాంధీవిగ్రహం వద్ద నిర్వహించిన బహి రంగసభకు జనంపోటెత్తారు. నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలతో కోట వీధులన్నీ కిటకిటలాడాయి. దారిపొడవునా యువనేత లోకేష్ కు వివిధ వర్గాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలుకుతూ సైకోపాలనలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. మరో ఏడాదిలో రాబో యే చంద్రన్న ప్రభుత్వం అందరి సమస్యలను పరిష్క రిస్తుందని భరోసా ఇచ్చా ముందుకు సాగారు. వివిధ గ్రామాల ప్రజలు, గీత కార్మికులు, రైతులు, దళితులు, ఎస్సీలు, ఎస్టీలు యువనేత లోకేష్‌ను కలిసి తమ సమ స్యలు చెప్పుకున్నారు. కోట క్రాస్ వద్ద నుంచి ప్రారం భమైన పాదయాత్ర... గిరిజన కాలనీ, శ్యామ సుందర పురం, ఆర్టీసి బస్టాండు, గాంధీసెంటర్, కొక్కుపాడు, సూరిశెట్టిపాలెం, చిలకలదిబ్బ, ఉత్తమనెల్లూరు, కర్లపూడిమీదుగా కాకువారిపాలెం క్యాంప్‌సైట్‌కు చేరు కుంది. 140వరోజు యువనేత లోకేష్ 13.6 కి.మీ. లు పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 1835.2 కి.మీ.లు పూర్తయింది.





## యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు

### ప్రభుత్వం నుంచి సహాయం అందడంలేదు

నా తండ్రికి కాలు లేదు. పంక్చర్ షాపు నిర్వహిస్తూ నన్ను 9 వరకు చదివించారు. తండ్రికి అనారోగ్యం రావడంతో షాపు నిర్వహణ నిలిచి పోయింది, కుటుంబం గడవడం కష్టంగా మారిం ది. తప్పని పరిస్థితుల్లో నేను చదువు మానేసి పంక్చర్ షాపు బాధ్యతలు చేపట్టాను. నా తండ్రికి సాయ పడుతూ అండగా ఉంటున్నాను. సబ్సిడీ లోన్ ఇప్పించి షాపును అభివృద్ధి చేసుకునేందుకు సహకరించాలని అధికారులు, నాయకులను అడి గినా పట్టించుకోవడం లేదు. చాలీచాలని ఆదా యంతో కుటుం బాన్ని నెట్టుకొస్తున్నాం. నా తండ్రి ఎక్కడికైనా వెళ్లాల న్నా ట్రై సైకిల్ లేదు. స్కూటీ కోసం దరఖాస్తు చేసుకున్నా ఎవరూ పట్టించు కోలేదు.

- చలువాది సంతోష్, వంజువాక, కోట మండలం

### అంగన్ వాడీ భవనం అధ్వాన్నంగా ఉంది!

మా గ్రామంలో అంగన్వాడీ సెంటర్ అధ్వానంగా ఉంది. కిటికీలు, మౌలిక సదుపాయాలు లేవు. రాత్రిపూట విష పురుగులు, పాములు అంగన్వాడీ సెంటర్లోకి వస్తున్నాయి. పిల్లలు స్కూలుకు వెళ్లిన సమయంలో అవి బయటకు వస్తున్నాయి. అధికారులు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పసిపిల్లల ప్రాణాలను పణంగా పెట్టి అంగన్వాడీ సెంటర్‌కు పంపాల్సివస్తోంది.

- సంతోషమ్మ, కొక్కుపాడు గ్రామం, కోట మండలం.

### వైసీపీ సర్పంచ్ భూమి ఆక్రమించి దౌర్జన్యం చేస్తున్నారు!

నేను కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నా. ఓజిలి మండలంలోని మా గ్రామంలో నా తల్లికి పూర్వీకుల నుండి వారసత్వంగా సుమారు 3.5ఎకరాల డీకేటీ పట్టా భూమి సంక్రమించింది. ఎన్నో ఏళ్లుగా మేం ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. నా తండ్రి చనిపోయారు. నా తల్లికి 70సంవత్సరాలు. గుండె జబ్బు, పక్షవాతంతో ఇబ్బంది పడుతోంది. మా భూమిని మా గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ ఆక్రమించాడు. దీనిపై మేం రెవెన్యూ అధికారులను సంప్రదిస్తే భూమి మీ పేరు మీదే ఉంది. బీ1 ఫారం కూడా ఉంది కదా, మీకు అన్ని ఆధారాలు ఉన్నాయి, భయపడకండి అని చెబుతున్నారు. వైసీపీ నాయకుల దౌర్జన్యం పై పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీసం ఫిర్యాదు తీసుకోలేదు. నా భూమిని నేను ట్రాక్టర్‌తో సాగుచేసుకుంటున్న సమయంలో వైసీపీ నేతలు నాపై దాడికి వచ్చారు. తిరిగి నాపైనే కేసు పెడితే ఎస్.ఐ ఏకపక్షంగా వ్యవహరించి, నన్ను నా భార్యను రాత్రి 11వరకు పోలీస్ స్టేషన్ లోనే పెట్టి వేధించారు. నా భవిష్యత్తు వైసీపీ నేతల చేతుల్లో నలిగిపోతోంది. మాకు న్యాయం చేసేవారు లేరు.

- కానిస్టేబుల్, ఓజిలి మండలం

గంగపుత్రులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి పులివెందుల పులకేశి ?

156 99% హామీల అమలు అంటే ఇదేనా?








మత్స్యకారులు

❖ మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో (ఏప్రిల్15-జూన్14) ఆర్థిక సహాయం రూ.4,000 వేలు నుంచి రూ.10,000 పెంచుతాం.

నేడు

సముద్రపు వేట విరామ సమయంలో అందించే భృతిని కొందరికే పరిమితం - అర్హుల్లో 30% మందికి కూడా అందని లబ్ధి

మత్స్యకారుల సంక్షేమం గాలికి... నిధులన్నీ తాడేపల్లి ప్యాలెస్‌కి

చైతన్యరథం

# రాష్ట్రమంతటా యువగళం ప్రతిధ్వనులే!



గూడూరు: యువగళం... మనగళం... ప్రజా బలం, యువగళాన్ని మొదటి రోజే ఆపేస్తాం అన్నారు. 140 రోజులు నడిచా. యువగళానికి అడుగడుగునా అడ్డుపడ్డారు. 1800 కిలోమీటర్లు పూర్తిచేసా. యువ గళాన్ని నొక్కేస్తాం అన్నారు. ఇప్పుడు రాష్ట్రమంతా యువగళమే ప్రతిధ్వనిస్తోందని టిడిపి యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గం కోటలో నిర్వహించిన బహిరంగసభలో యువనేత లోకేష్ మాట్లాడుతూ... సింహపురిలో నేను సింహం లా అడుగుపెట్టాను. యువగళానికి వస్తున్న రెస్పాన్స్ చూసి పిల్ల సైకోలు రోడ్ల మీదకి వచ్చి మొరుగుతు న్నాయి. పిల్ల కాలువ తవ్వడం రాని సిల్లీ ఫెల్లోస్ అంతా ఛాలెంజ్ చేస్తున్నారు. చంద్రబాబు హీరో... జగన్ జీరో, చంద్రబాబు సంపద సృష్టికర్త... జగన్ అప్పుల అప్పారావు, చంద్రబాబు అంటే భరోసా... జగన్ అంటే విధ్వంసం. యువగళం దెబ్బకి సైకో జగన్‌కి జ్వరం వచ్చింది. ప్యాలస్‌లో టివిలు పగల గొడుతున్నాడు. గూడూరు యూత్ దెబ్బకి జంక్షన్ జామై పోయింది. రాజులు ఏలిన నేల గూడూరు. అళగనాథ స్వామి దేవాలయం, మల్లం సుబ్రహ్మణ్య స్వామి ఆలయం ఉన్న పుణ్య భూమి గూడూరు. ఇక్కడ పండే నిమ్మ, ఇక్కడ పెరిగే రొయ్య రాష్ట్రమంతా ఫ్యామస్. సహజ వనరులు ఉన్న గొప్ప నేల గూడూరు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన నేదురు మల్లి జనార్ధన్‌రెడ్డి గారు జన్మించిన నేల గూడూరు. ఘన చరిత్ర ఉన్న ఈ నేలపై నడవడం నా అదృష్టం.

## జగన్ పరదాల్లో.. లోకేష్ ప్రజల్లో!

యువగళానికి వస్తున్న ప్రజాధారణ చూసి జగన్ భయపడుతున్నాడు, జగన్ టెన్షన్ పడుతున్నాడు, జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నాడు. యువగళాన్ని అడ్డుకోమని జగన్ సైకో సైన్యాన్ని పంపాడు. వాళ్లు కోడిగుడ్డు వేస్తే మన పసుపు సైన్యం ఆమ్లెట్ వేసి పంపారు. బాంబులకే భయపడని బ్లడ్ మాది నీ కోడిగుడ్డు కి భయపడతామా కోడికత్తి జగన్. నాకు అడ్డొస్తే భయ పడే రకం కాదు. జగన్ కి భయాన్ని పరిచయం చేసే రకం. నేను ముందే చెప్పా సాగనిస్తే పాదయాత్ర. అడ్డుకుంటే దండయాత్ర. మీ లోకేష్ ప్రజల్లో ఉంటా డు...జగన్ పరదాల్లో ఉంటాడు. జగన్ సభల్లో జనం ఉండరు...మీ లోకేష్ సభల్లో ఖాళీ ఉండదు.

## చంచల్ గూడా జైల్లో ప్రత్యేక హొదా!

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పాదయాత్ర చేస్తూ ప్రత్యేక హొదా ఉద్యమాన్ని ప్రారంభించాడు జగన్. 25 మంది ఎంపీలను తనకి ఇస్తే కేంద్రం మెడలు వంచి హొదా తెస్తానన్నాడు. జగన్ నాటకాన్ని జనం నమ్మారు లోక్ సభ, రాజ్య సభ కలిపి 31 ఎంపీ సీట్లు ఇచ్చారు. ప్రత్యేక హొదా సాధించాల్సిన ఆ వైసిపి ఎంపీలు ఎం చేస్తున్నారో తెలుసా? ఒక ఎంపీ బాబాయ్ ని లేపిసి అరెస్ట్ కాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఒక ఎంపీ జిప్పు విప్పి ఇండియా మొత్తం చూపించాడు. ఒక ఎంపీ యూట్యూబ్ వీడియోలు, రీల్స్ చేస్తూ పూలు చల్లమని అడుక్కుంటున్నాడు. ఒక ఎంపీ ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఇరుక్కున్న కొడుకుని కాపాడుకునే పనిలో బిజీగా ఉన్నాడు. ఒక ఎంపీ భార్యా, కొడుకు కిడ్నాప్ అయితే హైదరాబాద్ పారిపోయాడు. వీళ్లంతా కలిసి సాధించింది ఒక్కటే ఎంపీ అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్‌రెడ్డికి చంచల్ గూడా జైల్లో ప్రత్యేక ఖైదీ హొదా సాధించారు.

## ఎపిని పాతబీహార్ లా మార్చేసిన జగన్

జగన్ ఏపీని పాత బీహార్ లా మార్చేసాడు. గంటకో మర్డర్..పూటకో రేప్. 15 ఏళ్ల పిల్లాడిని పెట్రోల్ పోసి తగలబెట్టి చంపేస్తే సీఎం స్పందించలేదు. అమర్నాథ్ గౌడ్ చేసిన తప్పేంటి? తన అక్కని వేధిస్తున్న వైసిపి కార్యకర్త వెంకటేశ్వర రెడ్డి ని అడ్డుకున్నాడు. వైసిపి సైకో గ్యాంగ్ అమర్నాథ్‌పై దాడి చేసి కాళ్ళు కట్టేసి పెట్రోల్ పోసి తగలబెట్టేసారు. అమర్నాథ్ గౌడ్ బీసీ కాబట్టే జగన్ కుటుంబాన్ని పరామర్శించాడనికి కూడా వెళ్లలేదు. బీసీలు అంటే జగన్ కి చిన్నచూపు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. అమర్నాథ్ గౌడ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ చెత్త పాలన గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. వైసిపి ఎమ్మెల్యేలే నడి బజార్ లో జగన్ పరువు తీస్తున్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫాకి మంచి డౌట్ వచ్చింది? అసలు నేను ఎమ్మెల్యే నా? కాదా అని బాధపడ్డారు. లక్ష రూపాయల పని చేయించలేక ఆయన మున్సిపల్ కార్పొరేషన్ సమావేశంలో బాధపడ్డాడు. ముస్తఫా బయట ఏడ్చారు...మిగిలిన వైసిపి ఎమ్మెల్యేలు ఇంట్లో ఏడుస్తున్నారు.

## ఫిటింగ్ అండ్ కటింగ్ మాస్టర్ జగన్

జగన్ కట్టింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్. ఫిట్టింగ్ ఎలా ఉంటుందో చెబుతా. జగన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది. అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు, ఇంటి పన్ను, చెత్త పన్ను, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. కూరగాయల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. జగన్ కట్టింగ్ మాస్టర్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ జగన్. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్.

## మహిళల కష్టాలు తీర్చేందుకే మహాశక్తి!

జగన్ మహిళల్ని నమ్మించి ముంచేసాడు. సంపూర్ణ మద్యపాన నిషేధం తర్వాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు ఎం మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు. మీ కష్టాలు చూసాను...కన్నీళ్లు తుడుస్తాను. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రకటించాం. మహాశక్తి పథకం కింద... ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు - నెలకు రూ.1500 అంటే ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు. 2) తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు 3) దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం 4) ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం.

## నిరుద్యోగులకు యువగళం నిధి ఇస్తాం!

జగన్ యువత భవిష్యత్తు పై దెబ్బకొట్టాడు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు, డిఎస్సి లేదు. ఉన్న అంబే ద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. యువ గళాన్ని విన్నాం. ప్రభుత్వ, ప్రైవేట్, స్వయం ఉపాధి ద్వారా 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నిరుద్యోగ యువతకు యువగళం నిధి కింద నెలకు రూ.3000 ఇస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తాం.

## మోటార్లకు మీటర్లు... రైతన్నలకు ఉరితాళ్లు

జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. జగన్ పరిపాలనలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో రైతులు నష్టపోతున్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నంబర్ 3, కౌలు రైతుల ఆత్మహత్యల్లో నంబర్ 2. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. మోటార్లకు మీటర్లు రైతులకు ఉరితాళ్లు. రైతుల బాధలు చూసాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నదాతకు ఏడాదికి రూ.20 వేలు ఇస్తాం. జగన్ ఉద్యోగస్తులను వేధిస్తున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## వైసిపి పాలనలో మైనారిటీలకు చిత్రహింసలు

జగన్ పాలనలో మైనార్టీలను చిత్ర హింసలకు గురిచేసాడు. అబ్దుల్ సలాం, కరీముల్లా, ఇబ్రహీం, మిస్బా, హాజిరా. ఇలా ఎంతో మంది బాధితులు. మైనార్టీలకు ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, ఇమామ్, మౌజమ్ లకు గౌరవ వేతనం, మసీదుల అభివృద్ధి కి నిధులు కూడా ఇవ్వడం లేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పాత పథకాలు అమలు చెయ్యడంతో పాటు, ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. రెడ్డి సోదరులు కూడా ఆలోచించాలి. 2019 ఎన్నికల్లో మీరు ఎంతో కష్టపడి డబ్బు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. ఇప్పుడు మీకు కనీస గౌరవం అయినా ఉందా. నాడు-నేడు అన్ని సామాజిక వర్గాలకు సమాన గౌరవం ఇచ్చింది ఒక్క టిడిపి మాత్రమే.

చైతన్యరథం

# రాష్ట్రమంతటా యువగళం ప్రతిధ్వనులే!



200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. జీతం ఒకటో తారీఖున వచ్చే దిక్కు లేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. నేను ప్రతి రోజూ మాట్లాడుతుంటే భయపడి కొంత బకాయి తీర్చాడు. ఇంకా రావాల్సింది చాలా ఉంది. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది.

## బిసి రక్షణకు ప్రత్యేక చట్టం తెస్తాం!

బీసీలు పడుతున్న కష్టాలు నేను చూసాను. 26 వేల అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. డాక్టర్ సుధాకర్ దగ్గర నుండి డాక్టర్ అచ్చెన్న వరకూ జగన్ పాలనలో దళితుల్ని ఎలా చంపారో చూసారు. దళితుల్ని చంపడానికి జగన్ వైసిపి నాయకులకు స్పెషల్ లైసెన్స్ ఇచ్చాడు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తాం. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తాం.

## టిడిపి హయాంలోనే నెల్లూరు అభివృద్ధి!

ఒక్క నెల్లూరు సిటీ ని అభివృద్ధి చెయ్యడానికే గత టిడిపి ప్రభుత్వ హయాంలో 4,500 కోట్లు ఖర్చు చేసాం. ఇది నెవ్వర్ బిఫోర్, ఎవ్వర్ ఆఫ్టర్. నెల్లూరు సిటీ లో వెయ్యి కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తే. నాలుగేళ్లలో 100 కోట్లు ఖర్చు చేసి పూర్తి చెయ్యలేని వేస్ట్ ఫెల్లోస్ వీళ్లు. ఒక్క నెల్లూరు టౌన్ లోనే 17 వేల టిడ్కో ఇళ్లు కట్టాం. నెల్లూరు బ్యారేజ్ 90 శాతం, సంగం బ్యారేజ్ 70 శాతం, ఎస్ఎస్ కెనాల్ పనులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క రోజు సరిపోదు. కోపరేటివ్ జాయింట్ ఫార్మింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఉన్న 70 వేల ఎకరాల్లో రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. తెలుగుగంగ ప్రాజెక్టు కింద 2.30 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంటే అటవీ అనుమతులు లేక కేవలం లక్ష ఎకరాలకు మాత్రమే సాగునీరు అందేది. టిడిపి హయాంలో కేంద్ర ప్రభుత్వం తో పోరాడి అటవీ అనుమతులు తీసుకోని అదనంగా జిల్లాలో మరో 1.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాం.

## నెల్లూరుకు పరిశ్రమలు తెచ్చింది మేమే!

టిడిపి హయాంలో నెల్లూరు జిల్లాకి అనేక పరిశ్రమలు తీసుకొచ్చాం. వాటి ద్వారా 18 వేల కోట్ల పెట్టుబడి, 32 వేల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. గమేషా విండ్ టర్బైన్స్, థర్మల్ పవర్ టెక్, సీపీ అక్వాకల్చర్, ఫెడోరా సీ ఫుడ్స్, అంజని టైల్స్, ఇండస్ కాఫీ ప్రై.లి, సౌత్ ఇండియా కృష్ణా ఆయిల్ అండ్ ఫాట్స్ ప్రై.లి, జెల్ కాప్స్ ఇండస్ట్రీస్, యూపీఐ పాలిమర్స్, పిన్నే ఫీడ్స్, బాప్స్ ఇండియా లి., దొడ్ల డెయిరీ, పెన్వేర్ ప్రొడక్ట్స్ ప్రై.లి, అమరావతి టెక్స్ టైల్స్,అరబిందో ఫార్మా, ఓరెన్ హైడ్రోకార్బోన్స్ లాంటి ఎన్నో కంపెనీలు వచ్చాయి.

నెల్లూరు జిల్లా కి చంద్రబాబు గారు చేసింది జగన్ చెయ్యాలంటే నాలుగు జన్మలెత్తాలి. 2019లో ప్రజలు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 10కి 10 సీట్లు వైసిపి కి ఇచ్చారు. నెల్లూరు జిల్లాని వైసిపి నేతలు నాశనం చేసారు. ల్యాండ్, స్యాండ్, వైన్, మైన్, క్రికెట్ బెట్టింగ్ మాఫియాలకు అడ్డాగా మార్చేసారు.

## గూడూరు ఎమ్మెల్యే కలెక్షన్ ప్రసాద్!

గూడురు ని గొప్పగా అభివృద్ధి చేస్తారని 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో వరప్రసాద్ రావు గారిని గెలిపించారు. గూడూరు కి గుండు కొట్టడం తప్ప చేసింది ఏమైనా ఉందా? ఒక్క దళితుడి జీవితం అయినా మారిందా? కష్టపడి వరప్రసాద్ గారిని గెలిపించుకున్న వైసిపి కార్యకర్తలు, నాయకులే వరప్రసాద్ గారి పేరుని కలక్షన్ ప్రసాద్ గా మార్చరట. ఆయన పలకరింపు సూపర్ గా ఉంటుంది అంట అందరినీ బాగున్నావా నాన్న, ఎలా ఉన్నావ్ నాన్న అని పలకరిస్తారు కానీ పని మాత్రం జరగదు. ఆయన చాలా ఓపెన్ గా ఉంటారు. ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ తెచ్చుకోవడానికి జగన్ కి వందల కోట్లు లంచం ఇచ్చాను. డబ్బులు ఎం ఊరికే రావు అంటూ చికెన్ షాపులు, చేపల మార్కెట్, కూరగాయల మార్కెట్ నుండి కూడా లంచం వసూలు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే కొడుకే గ్రావెల్ మాఫియా

గూడూరు, చిల్లకూరులో అక్రమ గ్రావెల్ మాఫియా అంతా ఎమ్మెల్యే వరప్రసాద్, ఆయన కుమారుడు నవీన్ నడుపుతున్నారు. ఇప్పటికే అక్రమ గ్రావెల్ మాఫియా ద్వారా రూ.100 కోట్లు కొట్టేసినట్టు వైసిపి నేతలే చెబుతున్నారు. కలక్షన్ ప్రసాద్ గారి ఎమ్మెల్యే లెటర్ వేల్యూ ఎంతో తెలుసా? 5 వేలు. అంగన్వాడీ పోస్టులు అమ్మకం, ట్రాన్స్ఫర్లకు వసూళు, నామినేటేడ్ పోస్టులు వేలం, గుడి ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ పదవులకు రేట్ కార్డు. ఈయన స్టోరీలు విన్న తరువాత ఇలాంటి ఎమ్మెల్యే ఉంటారా అని నా దిమ్మ తిరిగిపోయింది. గూడూరు మున్సిపాలిటీ లో కమిషనర్ని పార్ట్నర్గా చేసుకొని రోడ్లు వెయ్యకుండానే బిల్లులు డ్రా చెయ్యడం. షాపింగ్ కాంప్లెక్ లో అక్రమాలు, స్పెషల్ ఆఫీసర్లతో దొంగ సంతకాలు చేయించి 50 కోట్లు దోచేసాడు. మున్సిపాలిటీ లో అక్రమాలకు మీరారెడ్డి, గ్రావెల్ అక్రమ తవ్వకాలకు సతీష్ రెడ్డి ఇలా కలక్షన్ ఏజెంట్లు పెట్టుకున్నారు కలక్షన్ ప్రసాద్.

## కలెక్షన్ లెక్కు రాయడానికి 100మంది!

కలక్షన్ ప్రసాద్ అవినీతి ఏ రేంజ్ లో ఉందో తెలిస్తే స్టేట్ షాక్ అవుతుంది. ఇసుక,గ్రావెల్, సిలికా ట్రాన్స్ పోర్ట్ లో లెక్కలు పక్కాగా రాసేందుకు 100 మందిని పెట్టుకున్నారు. వీళ్ల పని ఏంటో తెలుసా? ఎన్ని లారీలు వెళ్లాయి, టైం, డేట్ అంతా రాసి రాత్రికి కలక్షన్ ఎంత వచ్చిందో చెప్పాలి. గూడూరు నియోజకవర్గంలో లో ఉన్న విలువైన సిలికా స్యాండ్ ని జగన్ అండ్ కంపెనీ కొట్టేసింది. ఈ దోపిడీ విలువ ఎంతో తెలుసా? 5 వేల కోట్లు. విజయసాయి రెడ్డి ఈ ఆపరేషన్ మొత్తం నడిపాడు. సిలికా, సిలికా స్యాండ్ వ్యాపారాలు ఒక్క ఛాన్స్ అనగానే పడిపోయారు. ఇప్పుడు చెప్పండి దున్నపోతు బాగా తన్నిందా? టిడిపి హయాంలో ఎప్పుడైనా మీ జోలికి వచ్చామా? ఎప్పుడైనా మైన్ యజమానులను ఇబ్బంది పెట్టామా?

## మత్స్యకారులను మోసం చేసిన జగన్

మత్స్యకారులను కూడా మోసం చేసిన వ్యక్తి జగన్. దుగ్గరాజపట్నం, కోండూరు సముద్ర ముఖ ద్వారం వద్ద పూడిక తీస్తానని హామీ ఇచ్చి మర్చిపోయారు. గూడూరు పట్టణంలో ఫ్లై ఓవర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ గాల్లో కలిసిపోయింది. చిల్లకూరు,కోట,వాకాడు,చిట్టమూరు మండలాల్లో 7 వేల ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతుంది. విద్యుత్ ఛార్జీలు, పెట్టుబడి పెంచి జగన్ ఆక్వారైతుల్ని కోలుకోలేని దెబ్బతీశాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆక్వా జోన్ తో సంబంధం లేకుండా సబ్సిడీలు అందిస్తాం. జగన్ పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం. తూర్పు-పడమర గూడూరు ని కలుపుతూ ఫ్లై ఓవర్ నిర్మాణానికి టిడిపి హయాంలో 63 కోట్లు మంజూరు చేసాం. ఈ ప్రభుత్వం ఆ పనులు పట్టించుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన ఆ పనులు పూర్తిచేస్తాం.

## నిమ్మరైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

నిమ్మ రైతుల కష్టాలు నాకు తెలుసు. మీ పెట్టుబడి తగ్గించి గిట్టుబాటు కల్పిస్తాం. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం. వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికంగా యువతకు ఉపాధి కల్పిస్తాం. టిడిపి హయాంలో పేదలకు 5,102 టిడ్కో ఇళ్ళు నిర్మిస్తే వాటిని ఇవ్వకుండా వైసిపి ప్రభుత్వం వేధిస్తుంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అందిస్తాం. టిడిపి కార్యకర్తల జోలికి వచ్చిన ఏ ఒక్కరిని వదిలిపెట్టను. పారిపోయినా పట్టుకొచ్చి లోపలేస్తాం. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల్ని గుండెల్లో పెట్టుకుంటా.

## నువ్వొక సిల్లీ బచ్చా... బహిరంగచర్చకు సిద్ధమా!

మూడు కీలకపోస్టులు నెల్లూరు జిల్లాకి వచ్చాయి. హాఫ్ నాలెడ్జ్ ఉన్న వ్యక్తి ఇరిగేషన్ మంత్రి అయ్యాడు. అయనకి నోటి దూల ఫుల్లు...మ్యాటర్ నిల్లు. పోలవరానికి బుల్లెట్ దింపుతా అన్నాడు. పాపం ఆయనకి జగన్ బుల్లెట్ దింపేసాడు. పిల్ల కాలువ తవ్వడంరాని బచ్చా, 25 వేల కిలోమీటర్ల సిసి రోడ్లు వేసిన నన్ను ఛాలెంజ్ చెయ్యడం వింతగా ఉంది. ఈ సిల్లీ బచ్చా సీఎంని కలవడానికి వెళితే ఛీ పొమ్మన్నాడట. సిల్లీ బచ్చాకి ఒక బంపర్ ఆఫర్ ఇస్తున్నా. ప్లేస్ అండ్ టైం నువ్వు ఫిక్స్ చెయ్యి. ఎనీ టైం, ఎనీ ప్లేస్ చర్చకు నేను రెడీ. అయితే ఒక కండీషన్ జగన్ ని కూడా చర్చకు తీసుకొచ్చి నెల్లూరు సిటీ సీటు నీకే అని చెప్పించు. నేను మీ నాయకుడిలా కంచుకోట లో నిలబడి కాలర్ ఎగరవేయడం లేదు. కేవలం రెండు సార్లు మాత్రమే గెలిచిన మంగళగిరి లో పోటీ చేసి ఓడిపోయాను. అయినా ప్రజలతో నిలబడి సేవ చేస్తున్నాను. దమ్ముంటే మీ నాయకుడిని కంచుకోట నుండి బయటకి రమ్మను.

మార్పు కోసం యువగళం

చైతన్యరథం

## ఎస్సీ, ఎస్టీల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించిన

# దళిత ద్రోహి జగన్‌రెడ్డి





గూడూరు నియోజకవర్గంకోటపట్టణ ప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కోట పట్టణంలో దళితవాడ మీదుగా వెళ్లే పంట కాల్వ ఆక్రమణకు గురైంది. పంట కాల్వలోకి మురుగునీరు కలవడం వల్ల దోమల బెడద, అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయి. డ్రైనేజీ సమస్యను పరిష్కరించేలా నిధులుకేటాయించాలి.450ఎకరాలకు పైగా ఆయకట్టుకు నీరందించే పంట కాలువ పూడిక తొలగించి, సిమెంట్ లైనింగ్‌తో ఆయకట్టు నీరు పారేలా చేయాలి. మా గ్రామ గిరిజన కాలనీలో ఎన్టీఆర్ హయాంలో పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం అఇళ్లు దెబ్బతిని శిథిలావస్థలో ఉన్నాయి. గ్రామంలోని శ్యామసుందరపురం కాలనీ ఏర్పడి 30ఏళ్లు అయిం ది. ఇప్పటికీ పలు వీధుల్లో డ్రైనేజీ, రహదారులు, నీటి వసతి వంటి మౌళికసదుపాయాలు లేవు.మీ ప్రభు త్వం కోటపట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందాల్సిన 33,502 కోట్లు దారిమళ్లించిన దళిత ద్రోహి జగన్‌రెడ్డి. దళితులు నివసించే ప్రాంతంలో పంట కాల్వలోకి డ్రైనేజీనీటిని కలపడం దారుణం. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మురుగునీటి పారుదలకు ప్రత్యేకంగా డ్రైనేజీలను నిర్మించి దోమల సమస్యను నివారిస్తాం.పంట కాలువ పూడిక తొలగించి, సిమెంట్ లైనింగ్ తో ఆయకట్టు నీరు పారేలా చేస్తాం.కోట పట్టణంలో ఎస్సీ, ఎస్టీలు, ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తాం. పట్టణంలో రోడ్లు, డ్రైనేజి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తాం.

### కోట కల్లుగీత కార్మికులు

గూడూరు నియోజకవర్గం కోట ఆర్టీసి బస్టాండు వద్ద కల్లుగీత కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.టీడీపీ పాలనలో మాకు అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయి.మీరు అధికారంలోకి వచ్చాక 30శాతం బ్రాందీ షాపులను మాకు కేటాయించాలి.కల్లుగీత చెట్లు పెంచుకునేందుకు జీఓ ఎంఎస్-560తో ప్రతి సొసైటీకి 5ఎకరాలు మించకుండా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. కానీ అ జీఓ అమలు కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.రాష్ట్రంలో ఉన్న వెయ్యి సొసైటీలకు ఒక్కో సొసైటీకి లక్ష చొప్పున రూ.10కోట్లు కేటాయించాలి.కల్లు గీత చెట్టు అంతరించిపోతున్నందున సముద్రతీర ప్రాంతాల్లో తాటి,ఈత,కొబ్బరిచెట్లను పెంచి గీత కార్మికులను ఆదుకోవాలి.చెట్ల యజమానులకు ఎక్కువ రేట్లు చెల్లించుకోలేక ఇబ్బందులు పడుతున్నాం.వన సంరక్షణ సమితులతో మాకు భాగస్వామ్యం కల్పించి గీత చెట్లను పెంచేందుకు అవకాశం కల్పించాలి.

**నారా లోకేష్ స్పందిస్తూ...**

బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి బిసిల నడ్డి విరుస్తున్నారు.గత నాలుగేళ్లలో బిసిలకు చెందాల్సిన రూ.75,760 కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించి తీరని అన్యాయం చేశారు. టీడిపి అధికారంలోకి వచ్చాక కల్లుగీత కార్మికులకు మద్యం షాపుల్లో రిజర్వేషన్ అమలుచేస్తాం. నీరా కేఫ్‌లు పెట్టి కల్లు గీతకార్మికులకు ఉపాధికి చర్యలు తీసుకుంటాం. ఉపాధిహామీతో అనుసంధానం చేసి సముద్రతీర ప్రాంతాల్లో తాటిచెట్ల పెంపకానికి చర్యలు తీసుకుం టాం. వనసంరక్షణ సమితుల్లో గీత కార్మికులకు అవ కాశం కల్పించి, తాటిచెట్ల పెంపకానికి అవకాశం కల్పిస్తాం.

### ఉత్తమ నెల్లూరు గ్రామస్తులు

గూడూరు నియోజకవర్గంఉత్తమ నెల్లూరు గ్రామస్తులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో సీసీ రోడ్లులేవు...మీ ప్రభుత్వం వచ్చాక సీసీ రోడ్లు నిర్మించండి. టీడీపీ ప్రభుత్వం వచ్చాక కాలనీలు ఏర్పాటు చేసి, ఇళ్లులేనివారికి పక్కా ఇళ్లు ఇప్పించాలి. మా ప్రాంతంలో ఆక్వాసాగు సుమారు 10వేల ఎకరాలకు పైగా ఉంది. విద్యుత్ బిల్లులు పెంచడం వల్ల ఆక్వా రైతులు ఇబ్బంది పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వా రైతులను ఆదుకోవాలి. కరెంట్ బిల్లులు తగ్గించేలా భరోసా కల్పించాలి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో పరిస్థితి దుర్భరంగా మారింది. పంచాయితీల్లో మౌలిక సదుపాయాల కోసం కేంద్రం ఇచ్చిన డబ్బును జగన్ ప్రభుత్వం దొంగిలించడంతో కనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధుల్లేని పరిస్థితి నెలకొంది. జగన్మోహన్‌రెడ్డి నిర్వాకం కారణంగా వైసిపికి చెందిన సర్పంచ్‌లు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారు. టీడీపీ ప్రభుత్వం రాగానే పంచాయితీలను పరిపుష్టం చేసి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.అధికారంలోకి వచ్చాక ఇళ్లు లేని వారందరికీ పక్కా గృహాలు నిరిస్మాం.జగన్ అధికారంలోకి వచ్చాక ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన దుస్థితి నెలకొంది.ఆక్వారైతులకు 1.50 పైసలకే విద్యుత్ ఇస్తానన్న జగన్ రూ.4 వసూలు చేస్తున్నాడు.టిడిపి అధికారంలోకి వచ్చాక ఆక్వారైతాంగానికి 1.50పైసలకే విద్యుత్ అందజేస్తాం.

### కర్లపూడి గ్రామప్రజలు

గూడూరు నియోజకవర్గం కర్లపూడి గ్రామప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.కర్లపూడి గ్రామంలో గత నాలుగేళ్లుగా వ్యవసాయ రంగం కుంటుపడింది. నాణ్యతలేని విత్తనాలు, కల్తీ ఎరువుల కారణంగా అన్నదాతలు అప్పుల పాలవుతున్నారు. గతం కంటే ఎరువులు, పురుగుమందుల ధరలు విపరీతంగా పెరిగాయి. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతున్నారు.టీడీపీ హయాంలో వృద్ధాప్య, వికలాంగ, ఒంటరిమహిళలకు పెన్షన్లు అందాయి.కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రకరకాల కారణాలతో పెన్షన్లు తొలగించారు.టీడీపీ హయాంలో నిర్మించుకున్న ఎన్టీఆర్ గృహాలకు బిల్లులను ఈ ప్రభుత్వం నిలిపేసింది.బిల్లులు రాక ఇంటి నిర్మాణం కోసం తెచ్చుకున్న అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.మా గ్రామంలో ఇప్పటి వరకూ ఒక్క ఇంటిని కూడా ఈ ప్రభుత్వం నిర్మించలేదు.గ్రామంలోని రైతులు నీటి సమస్య ఎదుర్కొంటున్నారు, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలి.సముద్రం సమీపంలో ఉండటంతో బోర్లలో ఉప్పు నీరు వస్తోంది..దీంతో తాగునీరు, సాగునీరుకు ఇబ్బంది పడుతున్నాం.మా గ్రామంలో నెలకొన్న తాగు, సాగునీటి సమస్యలను పరిష్కరించండి.

**నారా లోకేష్ మాట్లాడుతూ...**

జగన్మోహన్‌రెడ్డి చేతగాని పాలన కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోయింది. గత నాలుగేళ్ల వైసిపి పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం, కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానానికి చేరుకుంది.గతంలో ఒక్కో రైతుపై రూ.75 వేలు అప్పు ఉంటే.. వైసీపీ వచ్చాక రూ.2.5 లక్షలకు చేరిదేశంలోనే మొదటి స్థానంలో నిలచింది. నకిలీ విత్తనాల మాఫియాను జగన్ పెంచి పోషిస్తున్నారు. టీడీపీ వచ్చాక నకిలీ విత్తనాల విక్రేత లపై పీడీయాక్టు ఉక్కుపాద మోపుతాం.ఎపిసీడ్స్‌ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందజేస్తాం.టీడీపీ వచ్చాక జగన్ ప్రభుత్వం కుంటిసాకులతో తొలగించిన పెన్షన్లన్నీ పునరుద్ధరిస్తాం.పేదల ఇళ్లకు సంబంధించి పెండింగ్ బిల్లులన్నీక్లియర్ చేస్తాం. వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేసి సాగు, తాగునీటి ఇబ్బందులను పరిష్కరిస్తాం.





చైతన్యరథం

# రాష్ట్రంలో ఓట్ల దొంగలు

- దొంగ ఓట్ల నమోదుతో సరికొత్త రికార్డులు
- జగన్ ప్రపంచంలోనే 8వ వింత నమోదు చేశారు
- వ్యవస్థల్ని అడ్డుపెట్టుకొని గెలవటమే
- జగన్ గెలుపు ప్రజాబలంతోకాదు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- వైసీపీ దొంగఓట్ల బాగోతంపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టీడీపీ ఫిర్యాదు
- టీడీపీ ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారించి, చర్యలు తీసుకుంటామన్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్




రాష్ట్రంలో ఓట్లదొంగలు పడ్డారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. అచ్చెన్నాయుడి నేతృత్వంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వర రావు, నక్కా ఆనంద్‌బాబు, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, మాజీ శాసనసభ్యులు దివి శివరాం బుధవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం అచ్చెన్నాయుడు విలేకరులతో మాట్లాడుతూ వైసీపీకి, జగన్మోహన్ రెడ్డికి వ్యవస్థల్ని దుర్వినియోగం చేయటం అలవాటుగా మారింది. 2019 తర్వాత జరిగిన ఎన్నికలన్నింటిలో (ఏ ఎన్నికైనా సరే) జగన్ వ్యవస్థల్ని దుర్వినియోగం చేసి గెలిచాడు తప్ప, ప్రజాబలంతో కాదు. ఏ ఎన్నికా సక్రమంగా జరగడం లేదని మేము గతంలోనే నెత్తీనోరు కొట్టుకున్నాం. ప్రజలకు కూడా ఇది అర్థమైంది. 2100 ఇంటి నంబర్లతో లక్షా 85 వేల దొంగ ఓట్లు చేర్పించారు. 14 నియోజకవర్గాల్లో వైసీపీ ప్రభుత్వం ఇష్టానుసారం దొంగఓట్లు చేర్పించింది. ఈ దొంగ ఓట్ల తంతుకి సంబంధించిన ఆధారాల్ని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్‌కుమార్ మీనా ముందు ఉంచాము. దొంగఓట్ల నమోదులో వైసీపీ ప్రభుత్వం సాధించిన ఘనత, నిజంగా ప్రపంచంలో ఎనిమిదో వింతే.జగన్మోహన్‌రెడ్డి, ఆయన పార్టీ నేతలు ఏ స్థాయిలో అధికారుల్ని, వ్యవస్థల్ని మేనేజ్ చేస్తున్నారో చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుంది? ఒక్కో ఇంటిలో 50 నుంచి 500 వరకు దొంగ ఓట్లు చేర్పించారు. ఈ దొంగ ఓట్లపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కోరాం.మేము చెప్పిన అంశాలతో ఆయన ఏకీభవించారు. మీరు చెప్పిన అంశాలు మా దృష్టికి కూడా వచ్చాయన్నారు. జూలై 21వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్ జాబితా పరిశీలన జరుగుతుందని, ఆ ప్రక్రియ అక్టోబర్ 7వరకు కొనసాగుతుందన్నారు. ఆ పరిశీలనలో బీ.ఎల్.వో లు అందరూ ప్రతి ఇంటికెళ్లి, ప్రతి ఓటర్‌ని వెరిఫై చేసి, అసలు ప్రతి ఇంటిలో ఉన్న ఓటర్లు ఎంతమంది.. ఉండాల్సినవారు ఎక్కడికైనా వెళ్లారా.. వలసవెళ్తే ఎంతమంది వెళ్లారనే వివరాలు సేకరిస్తారని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి చెప్పారన్నారు. కానీ చాలాచోట్ల బీ.ఎల్.వో లు ఇంటింటికీ వెళ్లకుండా ఎక్కడో ఒకచోట కూర్చొని ఓటర్ల జాబితాలోని ఓటర్ల వివరాలపై టిక్కులు పెడుతున్నారని ఆయనతో చెప్పాం. దానివల్ల దొంగఓట్లు తొలగించడం సాధ్యం కాదని చెప్పాం. ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానంతో గూగుల్‌లోని హౌస్ మ్యాపింగ్ సాయంతో బీ.ఎల్.వోలు గ్రామానికి వెళ్లాక, ఇంటింటికీ తిరుగుతున్నారో లేదో తెలుసుకోవచ్చని చెప్పాం. మేం సూచించిన విధంగా సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దొంగఓట్లను కట్టడిచేయడంపై తప్పకుండా ఆలోచిస్తామని ఎన్నికల ప్రధానాధికారి చెప్పారు. అక్టోబర్ 17 నాటికి ఓటర్ల జాబితాకు సంబంధించిన ముసాయిదా నోటిఫికేషన్ బయటకు వస్తుందని, దాన్ని మీ అందరికీ ఇస్తామని, అదిచూశాక, మీరు చెప్పిన విధంగా ఇంకా దొంగఓట్లు ఉంటే, ఆధారాలతో సహా మరోసారి ఫిర్యాదు చేయమని, అప్పుడు తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకుంటామని రాష్ట్రఎన్నికల ఎన్నికల ప్రధానాధికారి చెప్పారు. ముఖ్యమంత్రికి, అధికారపార్టీ నేతలకు భయపడి దొంగఓట్లు నమోదు చేసే అధికారుల్ని టీడీపీ నేతలు, కార్యకర్తలు వాచ్ డాగ్స్‌లా పసిగట్టి, ప్రజలముందు నిలబెడతారని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. గ్రామస్థాయి టీడీపీ నేతలందరూ దొంగ ఓట్లపై నిఘాపెట్టి, అవి పుట్టడానికి కారణమైన వారి వివరాలు సేకరించి టీడీపీ అధిష్టానానికి అందిస్తారు. కలెక్టర్ల తీరుపై కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ఫిర్యాదుచేశాం. తప్పుచేసిన కలెక్టర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికలో విపరీతంగా దొంగఓట్లు పోలయ్యాయి. మొన్న జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా అధికారపార్టీ అదేపంథాను నమ్ముకుంది. ఈ విషయాల్ని కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి ముందు ఉంచామన్నారు.

దొంగఓట్ల వ్యవహారంపై టీడీపీ న్యాయపరంగా, క్షేత్రస్థాయిలో పోరాడుతుంది.

అసలు ఇప్పటి వరకు ఎన్ని దొంగఓట్లు నమోదయ్యాయి.. ఏ గెజిటెడ్ అధికారి సంతకంతో వాటిని చేర్చారు. ఎవరి ప్రలోభంతో సదరు అధికారి దొంగ ఓట్ల నమోదుకు సహకరించారనే వివరాలు కూడా సేకరించాము. వీటన్నింటినీ హైకోర్టు ముందు ఉంచి త్వరలోనే కేసు వేయబోతున్నామని అచ్చెన్నాయుడు చెప్పారు. అటు న్యాయపరంగా, ఇటు క్షేత్రస్థాయిలో దొంగఓట్లను తొలగించేవరకు టీడీపీ పోరాడుతుంది. బీ.ఎల్.వోలు క్షేత్రస్థాయిలో ఓటర్‌వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు, మేంకూడా వారితోపాటు వెళ్తాం. తొలగించిన ఓట్లు, దొంగ ఓట్లపై నిగ్గుతేలుస్తామన్నారు. విశాఖపట్నం పార్లమెంట్ పరిధిలోని ఒక నియోజకవర్గంలో నమోదైన దొంగఓట్లకు ముగ్గురు బీ.ఎల్.వోలను బాధ్యుల్నిచేసి వారిపై చర్యలు తీసుకున్నారు. ఈ విషయం కూడా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి దృష్టికి తీసుకెళ్లాము. ఏ పార్టీ బీ.ఎల్.వో లు ఏ ఇంటికెళ్లినా, వారితోపాటు మీరు కూడా వెళ్లండి..వారు తప్పుచేస్తే మా దృష్టికి తీసుకురండి అని ఆయన చెప్పారన్నారు.



---

చిలమత్తూరు గిరిజన కాలనీలో..

## బాలయ్య పల్లెనిద్ర





చైతన్యరథం

# రోడ్ల నిర్మాణం, ఉత్తుత్తి సమీక్షలకే పరిమితం

- గుంతలమయమైన రోడ్లపై ప్రయాణంతో ప్రాణాలు పోతున్నా, ముఖ్యమంత్రిలో చలనం లేదు
- రోడ్ల పరిస్థితిపై శ్వేతపత్రం విడుదలచేయాలి
- టీడీపీ అధికారప్రతినిధి సయ్యద్ రఫీ



ప్రధాన పత్రికల్లో రాష్ట్రంలోని రోడ్ల దుస్థితిపై వస్తున్న కథనాలు, వార్తలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనితీరుకి నిదర్శనమని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఎద్దేవాచేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు వేసిన రోడ్లపై దర్జాగా ప్రయాణించారని, ముఖ్యమంత్రి అయ్యాక రోడ్లపై ప్రయాణించే ధైర్యం చేయలేక 20 కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్లోనే ప్రయాణిస్తున్నారని, రాష్ట్రంలోని రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని తెలిసే జగన్ గాల్లో ప్రయాణిస్తున్నారని రఫీ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కాబట్టి గాల్లో తిరుగుతున్నా ప్రజలకు రోడ్లపై తిరగక తప్పడం లేదు. జగన్ వచ్చాక ఎంత మేరకు డబ్బులు ఖర్చుపెట్టారు? ఎన్ని రోడ్లు వేశారు, ఇంకా ఎన్ని రోడు వేయాల్సి ఉంది? ఎన్ని గుంతలు పూడ్చారు, ఇంకా ఎన్ని పూడ్చాల్సి ఉంది అనే వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని రఫీ డిమాండ్ చేశారు. తఅల్లూరి సీతారామరాజు జిల్లా మంచంగిపుట్టు మండలంలో రూ. 16 కోట్లతో మూడేళ్ల క్రితం ప్రారంభించిన రోడ్డు నిర్మాణం మూడువారాల క్రితం పూర్తయింది. అది పూర్తవ్వగానే మొన్న కురిసిన వర్షాలకు కొట్టుకుపోయి పూర్తిగా ధ్వంసమైంది. ఒకవైపు రోడ్లువేస్తుంటే, మరోపక్క కొట్టుకుపోతున్నాయి. మరోపక్క ప్రతిపక్షాలే ప్రజల బాధలు చూడలేక రోడ్లపై గుంతలు పూడ్చడం చేస్తున్నాయి. ఇంకా కొన్నిచోట్ల రోడ్లు వేస్తామని ప్రతిపక్ష నేతలు ముందుకొస్తుంటే, అధికారులు అడ్డుకుంటున్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక 2020-21లో ఒకసారి రోడ్లపై సమీక్ష సమావేశం పెట్టారు. మేనెలలో సమీక్ష సమావేశం పెట్టి, జూలై నాటికి రోడ్లు వేయాలని, మరమ్మతులు చేయాలని చెప్పారు. 2021-22లో కూడా సమీక్షా సమావేశంపెట్టి, అదే విషయం చెప్పారు. గతంలో వేసినరోడ్లు, ఇప్పుడు తమ ప్రభుత్వం వేస్తున్న రోడ్ల ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టమన్నారు. అసలు రోడ్లువేస్తే కదా ఫోటోలు తీయడానికని రఫీ ప్రశ్నించారు. మొన్నటికి మొన్న కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలానికి చెందిన వైసీపీ ఎంపీపీ ప్రసన్నలక్ష్మి తన ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తూ, గుంతలోపడి ప్రాణాలు కోల్పోయింది. ఇటీవలే తెలంగాణ ఎంపీ సోయం బాబూరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో రోడ్లపై ప్రయాణించాలంటే నరకం కనిపించిందన్నారు. తెలంగాణ మంత్రి హరీశ్ రావు ఏపీ రోడ్లను తెలంగాణ రోడ్లతోపోల్చి, ఈ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశాడు. కేంద్రమంత్రి మురళీధరన్ కూడా ఏపీ రోడ్ల దుస్థితిపై ట్వీట్ చేశాడు. కేంద్రమంత్రి వస్తున్నాడని తెలిసి కూడా రోడ్లపై గుంతల్ని పూడ్చని ప్రభుత్వం, ప్రజలకోసం రోడ్లు వేస్తుందా అని ప్రశ్నించారు.

కాంట్రాక్టర్లని రోడ్లువేయమని అధికారులు బతిమాలుతున్నారు. వారేమో పాత బిల్లులు చెల్లిస్తేనే వస్తామంటున్నారు. చంద్రబాబు హయాంలో మొదలుపెట్టిన రోడ్లనిర్మాణం గానీ, టిడ్కో ఇళ్లు, అమరావతి నిర్మాణం ఏదైనాసరే, జగన్ అన్నింటినీ గాలికి వదిలేశాడు. 2022-23లో ఏఐఐబీ, ఏపీ రూరల్ రోడ్డుప్రాజెక్ట్ కింద రూ.1500కోట్లు కేటాయిస్తే, జగన్ రెడ్డి రూ.655కోట్లే ఖర్చుపెట్టారు. దాంతో 2023-24లో కేవలం రూ.455 కోట్లే కేటాయించారు. మూలధనంలో ఖర్చుపెడితేనే ఉత్పాదకత పెరిగి, అభివృద్ధి జరిగి సంపద పెరుగుతుంది. కానీ జగన్ ఆ ఖర్చుని పూర్తిగా విస్మరించారు. రాష్ట్రబడ్జెట్ లో 2022-23లో రోడ్ల పునర్నిర్మాణానికి రూ.979 కోట్లుకేటాయించి, కేవలం రూ.247 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టారు. 2022-23లో రూ.844 కోట్లుకే టాయించి, ఇప్పటికి రూ.238 కోట్లు ఖర్చు పెట్టారు. బడ్జెట్లో నిధులు కేటాయించి, వాటిని ఖర్చు పెట్టకపోతే రోడ్లు ఎలా బాగుపడతాయి? రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్ల పునరుద్ధరణకు రూ.2,205 కోట్ల అంచనాలతో బ్యాంక్ ఆఫ్ బరోడానుంచి రూ.2వేల కోట్ల రుణం తీసుకొని ఆ సొమ్ముని దారి మళ్లించారు. పెట్రోల్ డీజిల్ పై రోడ్లసెస్సుపేరుతో ఇప్పటివరకు రూ.2,500 కోట్లు వసూలుచేశారు. అలా వసూలు చేసిన సెస్సుపై కూడా మరలా అప్పులు తీసుకొచ్చారు. అప్పులు కావాలంటే రూ.205కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా గా చెల్లించాలని బ్యాంకులు నిబంధన పెడితే, ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో బ్యాంక్ ఆఫ్ బరోడా రుణం ఇవ్వమని చెప్పేసింది. బ్యాంకులకు, కేంద్రానికి జగన్ మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఇవ్వకపోవడంతో అనేక ప్రాజెక్టులు రాష్ట్రం నుంచి వెనక్కు వెళ్లిపోయాయి. నితిన్ గడ్కరీ ప్రారంభించిన జాతీయరహదారుల పనుల్ని తానే చేశానంటూ ఫోజులు కొడుతున్నారు. జాతీయ రహదారుల్ని కూడా జగనే నిర్మించాడంటూ నీలిమీడియా కోతలు కోస్తుంది.

దెందులూరి లాంటి నియోజకవర్గాల్లో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తనసొంతడబ్బుతో గ్రావెల్‌తో రోడ్లమరమ్మతులు చేయించడానికి సిద్ధమైతే, ఆయనపై కేసులుపెట్టారు. వీళు చేయరు..ఎవరైనాచేస్తే ఊరుకోరు.

చంద్రబాబు పనులు ప్రారంభిస్తే జగన్ ఆపేస్తారు. అది ఫ్లైఓవర్ అయినా, ఓవర్ బ్రిడ్జి అయినా ఆపేస్తారు. విజయవాడ మధురానగర్ ఫ్లైఓవర్ గురించి కోర్టుకు వెళ్లిన సందర్భంకూడా ఉంది. జగన్మోహన్ రెడ్డి ఆయన అధికారంలోకి వచ్చినప్పుడు రోడ్లు ఎలాఉన్నాయి? ఇప్పుడెలా ఉన్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి నాలుగేళ్లు గోళ్లు గిల్లుకుంటూ కూర్చొని ఈ 8 నెలల్లో ఏం చేస్తారన్నారు. కనీసం రోడ్లపై గుంత లైనా పూడ్చాలన్నారు.

## ప్రతిపక్షాలపై జగన్ విషం చిమ్మటం దుర్మార్గం

**- టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

సీఎం జగన్ అమ్మఒడి కార్యక్రమం ప్రతిపక్షాలను తిట్టడానికే పెట్టినట్టుందని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. సభలో విద్యార్థులకు సందేశం ఇవ్వాల్సిన సీఎం ప్రతిపక్షాలపై విషం చిమ్మటం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో 84 లక్షలమంది విద్యార్థులుంటే, కేవలం 42 లక్షల మందికి ఆర్థిక సాయం అందిస్తూ, మిగిలినవారికి జగన్ అన్యాయం చేస్తున్నారు. పేదలకు అన్యాయం చేస్తూ ఆ సొమ్ముని తన ఖజానాకు మళ్లిస్తున్నారు. అమ్మఒడి కింద ఒక సంవత్సరం తల్లులకు రూపాయి కూడా ఇవ్వకుండా పంగనామాలు పెట్టారు. అమ్మఒడి కింద రూ.26వేల కోట్లు తల్లులకు ఇచ్చిన జగన్, నాన్నబుడ్డి కింద తండ్రుల నుంచి రూ.91వేల కోట్లు కొట్టేశారు. వైసీపీ ప్రభుత్వానికి ముగింపు దగ్గర పడింది . ఎన్నికలు ఏడాది ఉండగానే సీఎం ముఖంలో ఓటమి భయం కన్పిస్తోంది. 2024 తర్వాత ఏపీలో వైసీపీ జెండా పీకేయటం ఖాయమని బుధవారం ఒక ప్రకటనలో రాంగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

## బేతవోలు రామబ్రహ్మంకు టీడీపీ అధినేత చంద్రబాబు శుభాకాంక్షలు

ప్రముఖ రచయిత, సాహితీవేత్త బేతవోలు రామబ్రహ్మంకు కేంద్ర సాహిత్య అకాడమీ నుంచి ప్రతిష్ఠాత్మక భాషా సన్మాన్ పురస్కారం దక్కడం ఎంతో గర్వకారణమని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. కవిగా, అష్టావధానిగా పేరొందిన రామబ్రహ్మం సాహితీ లోకానికి చేసిన సేవలకు లభించిన గుర్తింపే ఈ పురస్కారమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు.

## గురివింద గింజలా సీఎం జగన్ తీరు

### ముఖ్యమంత్రిపై ట్వీట్టర్ వేదికగా మండిపడ్డ గంటా శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల చేస్తున్న ప్రసంగాలు, మాట్లాడుతున్న తీరు చూస్తుంటే గురివింద గింజ సామెతను గుర్తుకు తెస్తోందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ఎద్దేవా చేశారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపాలి, చెప్పులతో కొట్టాలి, చీపుర్లు చూపించాలంటూ హేళనగా మాట్లాడిన విషయం మర్చిపోయారేమోనని అనిపిస్తోందని మండిపడ్డారు.

ఈ మేరకు బుధవారం సీఎం జగన్ ను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. "జగన్మోహన్‌రెడ్డి గారు కురుపాం పర్యటనలో ప్రతిపక్ష నాయకులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ వారి నోటికి అడ్డూ అదుపు లేదని, ఆ రౌడీల మాదిరిగా మేము తొడ కొట్టలేమని, బూతులు తిట్టలేమని, వ్యాఖ్యానించడం చాలా హాస్యాస్పదంగా ఉంది. జగన్మోహన్‌రెడ్డి.. మరి మీరు ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రిని నడిరోడ్డు మీద కాల్చి చంపాలి, చెప్పులతో కొట్టాలి, చీపుర్లు చూపించాలంటూ స్వరాన్ని పెంచి మాట్లాడిన మీ మాటలు మర్చిపోయారా... మీరు ఒక ముఖ్యమంత్రి హోదాలో మీ స్థాయి మర్చిపోయి పబ్లిక్ మీటింగ్‌లో నా వెంట్రుక కూడా పీకలేరు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి మర్చిపోయారా...? ఈరోజు మీ మాటలు వింటుంటే గురివింద గింజ సామెతను గుర్తుకొస్తుంది జగన్మోహన్ రెడ్డి గారు..!" అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

# దళితుల్ని బానిసలుగా మార్చడమే జగన్ వ్యూహం

ఏపీలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలు చేబట్టిన తర్వాత దళితుల భవితను నాశనం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. రాజ్యాంగ బద్ధంగా దళితుల దక్కవలసిన సంక్షేమాన్ని తప్పుదోవ పట్టించారు. గత ప్రభుత్వాలు దళితుల నిర్మాణాత్మక అభివృద్ధి కోసం పథకాల్ని రూపొందించాయి. ఇప్పుడు ముఖ్యమంత్రి ఏకపక్షంగా దళితుల్ని బానిసలుగా మార్చే విధంగా వీటిని అమలు చేస్తున్నారు. దళితుల సంక్షేమానికి సంబంధించిన సుమారు 27 పథకాలన్ని నీరుగార్చారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన డాక్టర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పేరు మార్చేసి ముఖ్యమంత్రి 'జగనన్న విదేశీ విద్య పథకంగా తన పేరు పెట్టుకున్నారు. ఇలా దళితుల్ని అవమానపరిచే విధానాలను అవలంభిస్తున్నారు. దళితుల సంక్షేమానికి, అభివృద్ధికి గండి కొట్టడమే కాకుండా వారి ఆత్మాభిమాన్ని దెబ్బతీస్తున్నారు. వారి భవిత మీద కనీస ఆత్మస్థైర్యం లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో రోజూ ఎస్సీలపై గతంలో ఎన్నడూ లేనన్ని అత్యాచారాలు జరుగుతున్నాయి. ఈ పరిస్థితిని నియంత్రించడానికి ప్రభుత్వ చర్యలు శూన్యం. పైగా అధికారపార్టీకి చెందిన వ్యక్తులే దళితుల మీద దాడులు చేస్తున్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోంది. ప్రభుత్వానికి వాలంటీర్లు, సచివాలయాలు గురించి గొప్పలు చెప్పుకోవడానికి సరిపోతుంది. ఈ నాలుగేళ్ళు యువతని గాలికొదిలేసి ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉద్యోగ ప్రకటనలు చేస్తూ మరోసారి వాళ్లని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా ముఖ్యమంత్రే ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే విధంగా గ్రామ, వార్డు వాలంటీర్లను మహా నాయకుల్ని చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారు. దళిత ఎమ్మెల్యేలకు, మంత్రులనే అవమానపరుస్తున్న ముఖ్యమంత్రి వాలంటీర్లను నాయకుల్ని చేస్తానని చెప్పడం హాస్యాస్పదం. వైసీపీ దాని అధినేత గెలుపు వ్యూహాల కోసం, తన పంతాన్ని నెగ్గించుకోవడం కోసం 'ఐప్యాక్' సంస్థ మీద ఆధారపడే నాయకుడు నాయకుల్ని ఎలా తయారు చేస్తారో అర్థంగాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి గ్రామస్థాయి నుంచి నాయకులు తయారయ్యే పరిస్థితుల్ని అంతం చేశారు. ఇప్పటికే జగన్మోహనరెడ్డి చేస్తున్న కుట్రలను అణగారిన ప్రజలు అర్థం చేసుకున్నారు. అందరికి ఇళ్లు అని హామీ ఇచ్చి దళితుల నుంచే వేలాది ఎకరాల డి పట్టా భూములను లాక్కుంది జగన్మోహనరెడ్డి ప్రభుత్వం. ఉద్దేశపూర్వకంగానే కొన్ని కులాలను బానిసలుగా చేసి తాను మాత్రమే నియంతలా కొనసాగేందుకు కుయుక్తులు పన్నుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగేళ్ళుగా షెడ్యూల్డ్ కులాల ఉపప్రణాళిక నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం వహించారు. కేటాయించిన నిధుల్ని కూడా సక్రమంగా వినియోగించాల్సింది పోయి విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారు. ఎస్సీ ఉపప్రణాళికలో కేటాయించిన బడ్జెట్‌లో కేవలం 60 శాతం మాత్రమే ఖర్చు చేయగలిగారు. నిధుల సమకూరక ఉపప్రణాళిక నిధులను సకాలంలో ఖర్చు చేయలేకపోతున్నామని సంబంధిత అధికార వర్గాలు వెల్లడించాయి. గత నాలుగేళ్లలో ఎస్సీల ఉపప్రణాళిక కోసం కేటాయించిన నిధుల్లో సగం కూడా. ఖర్చు చేయలేకపోయామని స్వయంగా సాంఘిక సంక్షేమమంత్రి మేరుగ నాగార్జున ప్రకటించారు. ఎస్సీ ఉపప్రణాళిక మొదలయిన తర్వాత గతంలో ఏ ప్రభుత్వంలోను ఇలా జరగలేదు. నవరత్నాల పేరిట వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎస్సీ ఉపప్రణాళిక నిధులు వినియోగిస్తున్నట్టు ఉన్నతాధికారులే ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. ఎంతో బాధ్యతాయుతంగా అమలు చేయవలసిన ఎస్సీ ఉపప్రణాళిక విధానాన్ని, దాని స్ఫూర్తిని మంటగలుపుతున్నారు. దళితుల సామాజిక, ఆర్థిక, విద్య, మానవ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. ఇటువంటి రాజ్యాంగ లక్ష్యాలను కూడా తుంగలో తొక్కి దళిత వర్గాలకు అన్యాయం చేస్తోంది జగన్మోహనరెడ్డి ప్రభుత్వం, కేంద్రప్రభుత్వ మార్గదర్శకాలను సైతం విసిరి కొడుతున్నారు. వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఉపప్రణాళిక నిధులను మాత్రమే కాదు, గత ప్రభుత్వాలు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేసిన ఎన్నో సంక్షేమపథకాలను నిర్వీర్యం చేసింది. ఎస్సీ, ఎస్టీలకు చెందిన సంక్షేమపథకాల్ని ఉద్దేశపూర్వకంగానే రద్దు చేసింది. రాష్ట్రంలో విద్యారంగాన్ని అయోమయం లోకి నెట్టాశారు. పాఠశాల నుంచి పాలిటెక్నిక్, జూనియర్, డిగ్రీ కళాశాలలు, విశ్వవిద్యాలయాల వరకు ఉపాధ్యాయులు, అధ్యాపకులు లేరు. పైగా వీటిని రాజకీయ కేంద్రాలుగా మార్చేశారు. ప్రభుత్వ కళాశాలల్లో, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులు 80 శాతం మంది 'పేద, అణగారిన వర్గాల విద్యార్థులే. వీళ్ళందరికీ నాణ్యమైన విద్య అందించకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తోంది. పేదల చదువులకు లేనిపోని అవాంతరాలను సృష్టిస్తోంది. ఉపకారవేతనాల మంజూరులో అర్హులకు సైతం అన్యాయం జరుగుతుంది. అణగారిన వర్గాల ఆత్మబంధువునని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వాళ్ళ భవిష్యతు ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. పథకాల పేరుతో దళితుల్ని బానిసలుగా మార్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. నాయకుల, ప్రభుత్వాల విధానాలను దళితులు అర్థం. చేసుకోవాలని ఉద్యోగ విరమణ చేసిన ఉన్నతాధికారులు గగ్గోలు పెడుతున్నారు. తమ ఉజ్వల భవిత కోసం దళిత యువత ఇటువంటి ప్రభుత్వాల కుట్రల భగ్నం చేసేందుకు నడుంబిగించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా దళిత విద్యావంతులు మేలుకొని ఇటువంటి ప్రభుత్వ విధానాలను ప్రశ్నించకపోతే భవిత అగమ్యగోచరమే.



మోకా అనంద సాగర్,
రాష్ట్ర అధికార ప్రతినిధి

# చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్

- వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు
- విజయవాడలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టిన బొండా ఉమామహేశ్వరరావు



రాష్ట్ర ప్రజల అభ్యున్నతికి కోసం ముందుచూపుతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్ సత్యనారాయణపురంలో నిర్వహించిన భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకం కింద ప్రతి ఆడబిడ్డకు రూ.1500 నిధితో పాటు, తల్లికి వందనం ద్వారా ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఏటా రూ.15000 ఆర్థిక సాయం చేస్తామన్నారు. దీపం పథకంతో ప్రతి కుటుంబానికి ఏటా మూడు సిలిండర్లు ఉచితం అందిస్తామన్నారు. యువగళంనిధి పథకం ద్వారా ప్రతినిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 ఆర్థిక సహాయం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకి ఏడాదికి రూ.20,000 ఆర్థిక సాయం, ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి పంపు ఏర్పాటు, బీసీలకు రక్షణ చట్టం వంటి పథకాలు తీసుకురాబోతున్నామని వివరించారు. వైసీపీ పాలనలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని దాటుతున్నాయని, దీనితోడు చెత్తపన్ను, ఇంటి పన్నులు, డ్రైనేజీ పన్నులు వేసి ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు. చెత్తపై పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. విజయవాడ నగరంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో పరిసరాలన్నీ అపరిశుభ్రంగా మారడంతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారని, స్థానిక ఎమ్మెల్యే కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో నాలం కోటేశ్వరరావు, గార్లపాటి విజయ్‌కుమార్, చామర్తి రవిబాబు, తుమ్మలపెంట శ్రీనివాస్, వేమూరి ఆనంద్ సూర్య, ధనలక్ష్మి, తంగిరాల లక్ష్మి,యాబాజీ మహేష్, డి. మాధవరావు, శంకర సాయి, నిర్మలా చౌదరి, కలర్స్ రామకృష్ణ, దెందుకూరి మురళీకృష్ణంరాజు, కావలి భాను, వేమూరి భాను, చందలూరి నాగయ్య, పొట్లూరి కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జారిపోతున్న దళిత ఓటు, వైసీపీకి తలపోటు




టీడీపీ కార్యాలయంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశం



టీడీపీ కార్యాలయంలో జరిగిన మాలల ఆత్మీయ సమావేశం

- **చుట్టుముడుతున్న దళిత సునామీని తట్టుకునేదెలా?**
- **తాడేపల్లి ప్యాలెస్‌లో కలవరం**
- **టీడీపీ కార్యాలయంలో దళిత ఆత్మీయ సమావేశాలు గ్రాండ్ సక్సెస్**
- **దళిత ద్రోహి జగన్‌ను ఓడిద్దాం అంటూ దద్దరిల్లిన నినాదాలు**

దళితులు ముఖ్యంగా మాల, మాదిగ వర్గాల్లో తెలుగుదేశం పార్టీ పట్ల నానాటికీ పెరుగుతున్న ఆదరణతో అధికార వైసీపీలో వణుకు మొదలయింది. చుట్టుముడుతున్న దళిత సునామీని తట్టుకునేదెలా అంటూ జగన్‌మోహన్‌రెడ్డి భీతిల్లుతున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ప్రధాన కార్యాలయం సాక్షిగా మాలల పంతం - వైసీపీ అంతం, నేను మాదిగ - తెలుగు దేశం మాదిగా, దళితద్రోహి జగన్‌ను ఓడిద్దాం - రాష్ట్రానికి పట్టిన శని వదిలిద్దాం అంటూ దళిత వర్గాలు చేసిన నినాదాలతో తాడేపల్లి ప్యాలెస్ కలవరపాటుకు గురవుతోంది. వాస్తవానికి రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దమనకాండ పెరిగిపోయింది. శిరోముండనాలు, హత్యలు, అత్యాచారాలు, వరుస దాడులు, అణిచివేతపై దళితుల్లో అంతర్మథనం మొదలయింది. దానికి తోడు టీడీపీ హయాంలో ప్రత్యేకంగా దళితుల కోసం అమలు చేసిన 27 పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. జగన్‌రెడ్డి తమను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారనే విషయం దళితులకు అర్థమైంది. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల మొదట్లో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమావేశానికి, తాజాగా మంగళవారం నిర్వహించిన మాలల ఆత్మీయ సమావేశానికి మండుటెండలను కూడా లెక్క చేయకుండా వేలాదిగా మాల, మాదిగలు తరలి రావటం.. అధికార వైసీపీపై ఆ వర్గాల్లో పేరుకుపోయిన అసంతృప్తిని, ఆగ్రహాన్ని బయటపెట్టింది. ఈ సమావేశాల సక్సెస్‌తో అధికార వైసీపీ పట్ల దళిత వర్గాల ఉక్రోషం, తమను నమ్మించి మోసం చేసిందనే ఆగ్రహం తీవ్రస్థాయిలో ఉన్నాయనే విషయం స్పష్టమవుతోంది. అదే సమయంలో ప్రస్తుత వైసీపీ పాలనతో పోలిస్తే టీడీపీ హయాంలో తమ వర్గాలకు జరిగిన మంచిని బేరీజు వేసుకుంటున్నారు. ఆ రెండు సమావేశాలు అంచనాలకు మించి విజయవంతం కావటంతో వైసీపీ శిబిరంలో కలవరం రేగింది. ముఖ్యంగా మాలల ఆత్మీయ సమావేశం మొదలైన గంటల వ్యవధిలోనే తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు వరుసగట్టి మరీ ప్రెస్‌మీట్‌లు పెట్టి టీడీపీపై విమర్శలు గుప్పించటం చూస్తుంటే వారెంతగా భయాందోళనలకు గురవుతున్నారో తెలిసిపోతోంది. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్‌ని నిర్వీర్యం చేశారు. ఇసుక మాఫియాను ప్రశ్నించినందుకు తూర్పుగోదావరి జిల్లాలో దళిత యువకుడికి శిరోముండనం చేశారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పిచ్చోడిని ముద్రవేసి ప్రాణాలు తీసుకునేలా చేశారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు దళితుడైన తన కారు డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడు. చీరాలలో కిరణ్ అనే యువకుడిని కొట్టిచంపారు. మద్యం ధరలపై ప్రశ్నించినందుకు ఓంప్రకాష్ అనే యువకుడిని చంపేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దళితుల అసైన్డ్ భూము లను అక్రమించుకుంటున్నారు. ఈ విధంగా చెప్పు కుంటూ పోతే ఎన్నెన్నో దాడులు, అరాచకాలు. వీటన్నిటిపై సహజంగానే దళిత వర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వం లోని దళిత మంత్రులు, కీలక పదవుల్లోని దళిత నాయకుల్లో ఒక్కరు కూడా దళితులపై జరుగుతున్న దమన కాండపై ఒక్కసారి కూడా ప్రశ్నించిన దాఖలాలు లేవు. టీడీపీ నేతలు మాత్రం ఎప్పటికప్పుడు వీటిపై పోరాడుతూనే ఉన్నారు. ప్రభుత్వ సలహాదారులందరినీ సొంత సామాజిక వర్గానికి చెందిన వారినే తీసుకుంటూ, మేధావులు కాబట్టే తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి సమర్థించుకోవటంతో దళితుల మనోభావాలు తీవ్రంగా గాయపడ్డాయి. దళితుల్లో సమర్థులు ఉండరా అనే ఆవేదన ఆ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో దళిత ఓటర్లు పెద్ద సంఖ్యలో టీడీపీ వైపు మొగ్గు చూపుతున్నారనే నివేదికలు ఒక పక్కనా, టీడీపీ కార్యాలయంలో దళితుల్లోని రెండు ప్రధాన వర్గాలు నిర్వహించిన సమావేశాల గ్రాండ్ సక్సెస్ మరో పక్కనా వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికీ, ఆయన పార్టీ నేతలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. తాను పూర్తిగా నమ్ముకున్న ఓటు బ్యాంకు కళ్ల ముందే కరిగిపోతుంటే జగన్‌రెడ్డి అయోమయ పరిస్థితుల్లో పడ్డారు. నష్ట నివారణ చర్యల్లో భాగంగా వైసీపీ ప్రభుత్వంలోని దళిత మంత్రులు, పార్టీలోని పెద్ద నాయకులు టీడీపీపైనా, చంద్రబాబునాయుడు పైనా అడ్డగోలు విమర్శలతో విరుచుకుపడుతున్నారు. దానికి తోడు టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన దళితుల సమావేశాలకు పార్టీలో క్రియాశీలకంగా ఉండే నాయకులే కాకుండా సాధారణ దళితులు కూడా పెద్ద సంఖ్యలో తరలి రావటంతో జగన్‌మోహన్‌రెడ్డిలో అంతర్మథనం మొదలయింది. సమావేశాల్లో మాట్లాడిన వారందరూ కూడా ఎలాంటి శషభిషలు లేకుండా జగన్‌రెడ్డి ఓటమే తమ ధ్యేయమని, వైసీపీ అంతమే తమ పంతమని ప్రతిజ్ఞ చేసి మరీ చెప్పటంతో వైసీపీ అధినేతకు కాళ్లు, చేతులు ఆడని పరిస్థితి. దళితులు వ్యతిరేకంగా మారితే తన పుట్టి మునగటం ఖాయమనే విషయం గ్రహింపులోకి రావటంతో జగన్‌రెడ్డి దిక్కుతోచని పరిస్థితిలో పడిపోయినట్లు తెలుస్తోంది. జగన్ అడ్డగోలు నిర్ణయాలతో ఇప్పటికే సమాజంలోని మెజారిటీ వర్గాలు అసంతృప్తితో రగిలిపోతుండగా, దళిత వర్గాలు కూడా దూరమైతే పరిస్థితి కష్టమేనని వైసీపీ వర్గాలు పెదవి విరుస్తున్నాయి.

## ఎన్నికలకు ముందు మాటలు, నేడు కోతలు

- **అమ్మఒడిపై సీఎం వైఎస్ జగన్ ట్వీట్‌కు టీడీపీ అధినేత చంద్రబాబు కౌంటర్ ట్వీట్**
- **నువ్వు చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే కదా జగన్ రెడ్డీ!**
- **లబ్ధిదారులు 83 లక్షల మంది పైగా ఉంటే... మీరు ఇచ్చేది ఎంతమందికి?**

అమ్మఒడి పథకంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ట్విట్టర్‌లో చేసిన కోతలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ట్విట్టర్ వేదికగానే బుధవారం కౌంటర్ ఇచ్చారు. ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికీ రూ.15 వేలు చొప్పున ఇస్తానని ఎన్నికలకు ముందు చెప్పింది వాస్తవం కదా? ఇద్దరు బిడ్డలు ఉంటే... ఇప్పుడు ఒక్కరికే పథకం ఇవ్వడం వివక్ష కాదా? ఇప్పుడు ఇస్తున్నది ఎంత...దాంట్లో కోస్తున్నది ఎంత? 300 యూనిట్ల కరెంట్ వాడారని, 75 శాతం హాజరు లేదని....ఇంట్లో వారికి కారు(జీవనోపాధిగా ఉండే టాక్సీ) ఉందని....ఇలా సవాలక్ష కొర్రీలతో కోతలు పెడుతున్నది నిజం కాదా కోతల రాయుడూ అని చంద్రబాబు నిలదీశారు. పాఠశాలల నిర్వహణ పేరుతో పథకానికీ కోతలు పెట్టిన ఘనత నీకే దక్కుతుంది. విద్యారంగంపై మీ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ...విద్యా ప్రమాణాలు మాత్రం గడప దాటడం లేదు. అమ్మఒడి అంటూ నాన్న బుడ్డితో మీరు చేసే దోపిడీకి సమాధానం చెప్పగలరా?

విద్యతోనే బతుకు మారుతుంది అని బలంగా నమ్మే మేం అధికారంలోకి వచ్చిన తరువాత తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ ఏడాదికి రూ.15 వేలు చొప్పున ఇస్తాం అంటూ చంద్రబాబు నాయుడు ముగించారు.

చైతన్యరథం

# జగన్‌రెడ్డి నాలగేళ్ల పాలనలో నిరుపేదలుగా పేదలు




**వైసీపీ నాలుగేళ్ల పాలనలో పేదలు నిరుపేదలుగా మారిపోయారని టీడీపీ నేతలన్నారు. పేదలను ధనికుల్ని చేయాలన్నదే చంద్రబాబునాయుడు లక్ష్యమని. టీడీపీ మినీ మ్యానిఫెస్టోతో ప్రజల జీవితాల్లో మార్పులు ఖాయమని అన్నారు. రాష్ట్రంలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ నేతలు భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో ప్రజా చైతన్య బస్సు యాత్రను చేపట్టారు. ఇందులో భాగంగా టీడీపీ మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. బుధవారం నాడు టీడీపీ నేతలు చేపట్టిన బస్సు యాత్ర వివరాలు ఈ విధంగా ఉన్నాయి.**

**జోన్ -1 పరిధిలో :**

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఉదయం. 10:30 గంటలకు ములగాడ అంజనేయ స్వామి గుడిలో టీడీపీ నేతలు పూజలు నిర్వహించి చైతన్యయాత్రను ప్రారంభించారు. అనంతం గాజువాక డిపో దగ్గర డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి డిపో ఎదురుగా మూసేసిన అన్న క్యాంటీన్ వద్ద సెల్ఫీ దిగారు. మరిడిమాంబ మండపం వద్ద వరద నీరు గడ్డ 40 కోట్ల హెచ్‌పీసీఎల్ నిధులతో ఆధునీకరణ చేసిన డ్రైన్‌ను సందర్శించారు. తర్వాత టీడీపీ హయాంలో రూ. 18 కోట్లతో హిందుస్థాన్ షిప్‌యార్డ్ నుంచి జింక్ వరకు రోడ్డు విస్తరణ , డబుల్ రోడ్డు, డివైడర్ మధ్యలో సుందరీకరణ చేసిన ప్రదేశాల్లో సెల్ఫీ తీసుకొన్నారు. అనంతరం మల్కాపురం మెయిన్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి నుంచి మెయిన్ రోడ్డు మల్కాపురం జంక్షన్ ఎస్‌బీఐ వరకు భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రాలు పంచి ప్రచార కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నాం శ్రీహరిపురం మెయిన్ రోడ్ మార్కెట్ సాయిబాబా గుడి పక్కన శ్రీహరిపురంలో సుమారు బహిరంగ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పిజివిఆర్ గణబాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఎన్‌ఏడి పై ఓవర్, రామూర్తి పంతులు పేట అండర్ పాస్ నిర్మించాం. రెండు ఎమ్మార్వో ఆఫీసులు సాధించాం. వైసీపీ పాలనలో మార్కెట్లో రేట్లు మండి పోతున్నాయి. టమోటా, అల్లం, పచ్చి మిర్చి కొనలేని స్థితి వచ్చింది. మహిళల కోసం మహిళా శక్తి, అమ్మకు వందనం పథకాలు రూపొందించామని అన్నారు.

మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విశాఖలో మూడు సార్లు ఎమ్మెల్యే గణబాబు గెలిచారు. టీడీపీ హయాంలో పేదలందరికీ సంక్షేమ పథకాలు అమలు అందించాం. హుద్ హుద్ సమయంలో చంద్రబాబు నాయుడు విశాఖలోనే ఉండి ఆదుకున్నారు. ఆదాయం తాడేపల్లి సీఎం ఇంటికి చేరితే అప్పులు మాత్రం ప్రజల ఇంటికి వస్తున్నాయి. ఏడాదికి మద్యం ద్వారా ప్రతి వ్యక్తి నుంచి రూ. 36,000 వేలు గుంజుకుంటున్నారు.

తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల పాలైయ్యింది, యువతకు ఉద్యోగాలు లేక డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలయ్యారు. గ్యాస్ ధరలు పెరిగిపోయాయి, మహిళల బాధలు గమనించే టీడీపీ అధికారంలోకి రాగానే ఏడాదికి మూడు సిలెండర్లు ఉచితంగా ఇవ్వాలని చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు.


విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్ తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని అరాచకాలు చేశారు. నాలుగేళ్లలో 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు. రాష్ట్రం బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, శ్రీ వేపాడ చిరంజీవి రావు, దక్షిణ నియోజవర్గం ఇంచార్జ్ గండి బాబ్జి, పీలా గోవింద సత్యనారాయణ, కోళ్ల లలిత కుమారి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ దూళి రంగనాయకులు, బోండా జగన్, పుచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ గల్లా చిన్న, బమ్మిడి రమణ, దాడి రమేష్, పల్లా శ్రీనివాసరావు, శరగండం రాజశేఖర్, రాజమండ్రి నారాయణ, తోటరత్నం, ఉరుకూటి ఉండేవిడ్, నక్క లక్ష్మణ్ రావు,సర్వసిద్ధి అనంతలక్ష్మి, సిహెచ్ రామ్మోహన్, శ్రీనివాసరావు, ఈతలపాక సుజాత , కుట్టా కార్తిక్, తదితరులు పాల్గొన్నారు

**జోన్ -2 పరిధిలో :**

రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం రాయుడుపాకల గ్రామం నుంచి యాత్ర ప్రారంభమైంది. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్థానిక వినాయక, అంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి బస్సు యాత్రను ప్రారంభించారు. కొంతమూరులో టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అక్కడ నుండి కాతేరు వెంకటాద్రి ఫంక్షన్ హాల్ వరకూ బస్సుయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు దేశంలో శ్రీకారం చుట్టిందే తెలుగుదేశం పార్టీ అని స్పష్టం చేశారు. నాడు ఎన్టీఆర్ తిండి, బట్ట, ఇల్లు ప్రతి పేదవాడి సంక్షేమానికి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. ఆ తరువాత చంద్రబాబు ప్రతి పేదవాడూ ఆనందంగా జీవించాలనే లక్ష్యంతో మరిన్ని సంక్షేమ పథకాలు సృష్టించారని తెలిపారు. టిడిపి హయాంలో అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వైసీపీ పాలనలో రద్దు చేశారని విమర్శించారు. జగన్ సంక్షేమ పథకాల అమలులో కూడా ఆర్థిక అక్రమాలకు పాల్పడ్డాడని, అప్పులు తెచ్చి పేదవాడి పేరు అడ్డం పెట్టుకుని సొంత ఖజానాకు తరలించుకున్నాడని ఆరోపించారు. ఇప్పుడు టిడిపి మినీ మేనిఫెస్టో రాగానే ఎలా సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారని, సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేయగల సత్తా టిడిపికి ఉందన్నారు. జగన్ దోచుకున్న అక్రమ ఆస్తులను వెనక్కు తెచ్చి, ప్రభుత్వ నిధుల దుబారాను అరికట్టి, సంపద సృష్టించి సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తామని మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగానే మహిళలు, యువత, రైతులు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ఈ మినీ మేనిఫెస్టోలో హామీలిచ్చామని చెప్పారు. ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని సృష్టించి పేదరిక నిర్మూలనకు కృషి చేస్తామని యనమల ప్రకటించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, తిరిగి రాష్ట్రం ప్రగతిపథంలో పయనించాలంటే చంద్రబాబును సిఎం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ టిడిపి హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాల పేర్లు మార్చి, మరికొన్ని పథకాలను రద్దు చేసి సంక్షేమానికి నవరంధ్రాలు పెట్టారని మండిపడ్డారు. టిడిపి పాలనలో సంక్షేమ పథకాలకు ఖర్చు చేసిన నిధుల గురించి ఆయన సుదీర్ఘంగా వివరించారు. రాష్ట్రం విడిపోయి అంధ్రప్రదేశ్ అర్థిక సంక్షోభంలో పడినా ఒక పక్క అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. మళ్ళీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే ఈ

12లో





# జగన్‌రెడ్డి నాలగేళ్ల పాలనలో నిరుపేదలుగా పేదలు

(11వ పేజీ తరువాయి)

రాష్ట్రానికి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. రూరల్ నియోజకవర్గంలో 5800 ఇళ్ళు కట్టించామని, వాటిని సకాలంలో లబ్ధిదారులకు అందించకుండా వైసీపీ వేధిస్తోందన్నారు. జగనన్న కాలనీలు అంటూ ముంపు ప్రాంతాలలో పట్టాలిచ్చారని విమర్శించారు. విద్యుత్ బిల్లులు సాకుగా చూపి సంక్షేమ లబ్ధిదారులలో వైసీపీ ప్రభుత్వం కోత విధించడాన్ని ఆయన తప్పుబట్టారు.

టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ రెడ్డి అరాచక పాలనపై నాలుగేళ్లుగా చేస్తున్న పోరాటం ఫలిస్తోందన్నారు. ప్రజల్లో చైతన్యం మొదలైందని, వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధమవుతున్నారని చెప్పారు. టిడిపి మినీ మేనిఫెస్టోను ఇంటింటికీ ప్రచారం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాలను మించి మన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు.

తూర్పుగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షుడు



కె.ఎస్. జవహర్ మాట్లాడుతూ నాలుగేళ్ల వైసీపీ పాలనలో సంక్షేమం సంక్షోభంలో పడిందని విమర్శించారు. దేశంలో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందే టిడిపి అన్నారు. రాష్ట్రంలో ఐదుగురు దళిత మంత్రులు ఉన్నారని, వారిలో ఒకరి పేరైనా మీకు తెలుసా అని ప్రశ్నించారు. మంత్రి తానేటి వనిత నల్లజర్ల నియోజకవర్గంలో ఒక పాఠశాల విషయంలో 3.5 కోట్ల విలువైన స్థలం కబ్జా చేశారని ఆరోపించారు. వైసీపీ అక్రమాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులని చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ శిష్టా లోహిత్ మాట్లాడుతూ వైసీపీ పరిపాలనలో రాష్ట్రంలో అరాచకం పెరిగిపోయిందని, నిరుద్యోగం ప్రబలిపోతోందని విమర్శించారు. జగన్ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో వైసీపీ ప్రభుత్వం మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు నవరంధ్రాలు పొడిచిందని విమర్శించారు. జగన్ మాదిరి అప్పులు తెచ్చి దోచుకోవడం కాదని, సంపద సృష్టించి చంద్రబాబు సంక్షేమం పంచుతారని చెప్పారు. మినీ మేనిఫెస్టోలోని హామీల గురించి ఆయన వివరించారు.



ఈ సభలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు ఆదిరెడ్డి శ్రీనివాస్, డొక్కా నాథ్ బాబు, యర్రా వేణుగోపాలరాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు వెలుగుబంటి ప్రసాద్, మీసాలరాజు, కాశి నవీన్ కుమార్, జోన్-2 మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు కందుల రాయుడు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రామప్రసాద్ చౌదరి, రాష్ట్ర టిడిపి బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుమహిళ ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మ, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కొయ్యల కుమారి తదితరులు పాల్గొన్నారు.

### జోన్ 3 పరిధిలో:



గురజాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పిడుగురాళ్ళ మండలం జూలకల్లు గ్రామంలో ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రారంభించాంరు. అనంతరం గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన వివిధ అభివృద్ధి పనులు, పిడుగురాళ్ల రూరల్ బ్రహ్మనపల్లి గ్రామం వద్ద నిర్మించిన అండర్ పాస్‌ను, పిడుగురాళ్ల పట్టణం లోని పోలీస్ స్టేషన్ ను, 60 శాతం నిర్మించిన పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు ను, టిడ్కో గృహాలను టీడీపీ నేతలు సందర్శించారు.



సాయంత్రం 4 గంటలకు పిడుగురాళ్ల పట్టణం లోని వల్లెల గార్డెన్స్ లో కార్యకర్తలు, మేధావులు, తటస్థులు, ప్రజా సంఘాలతో చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇదేం కర్మ మన గురజాలకి అంటూ ప్రదర్శించిన లఘు చిత్రం చర్చా వేదికకు హాజరైన అందరినీ ఆలోచింపజేసింది. పల్నాడు ప్రాంతంలో వైకాపా అరాచకాలు, హత్యా రాజకీయాల పై మేధావులు, తటస్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు. అనంతరం సాయంత్రం 7 గంటలకు పిడుగురాళ్ల పట్టణం లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి, అనంతరం భారీ ర్యాలీ తో బ్రాహ్మణ పల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన రచ్చ బండ కార్యక్రమ సభాస్థలికి చేరుకున్నారు.

రచ్చబండ కార్యక్రమం సందర్భంగా తెదేపా నేతలు వైసిపి నాయకులు అధికార అండతో పల్నాడు లో చేసిన అరాచకాలను ప్రజలకు తెలియజేశారు, అదేవిధంగా మినీ మ్యానిఫెస్టోలో ఉన్న పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సభ సందర్భంగా పల్నాడు ప్రాంత పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ధైర్యం చెప్పి, భరోసాను కల్పించారు.

కార్యక్రమంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీ నారాయణ, గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, ఇంచార్జి లు జూలకంటి బ్రహ్మారెడ్డి, చదలవాడ అరవింద్ బాబు, మొహమ్మద్ నజీర్, రాష్ట్ర నాయకులు పిల్లి మాణిక్యరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, గోనుగుంట్ల కోటేశ్వరరావు, నల్లపాటి రాము, కనుమూరి బాజీ, షేక్ ఫిరోజ్, తురక వీర స్వామి , నాతాని ఉమా మహేశ్వరరావు, దాసరి రాజా మాష్టర్, చిట్టాబత్తిన చిట్టి బాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, బోంతు శివసాంబి రెడ్డి, కుర్రి శివారెడ్డి, కర్నాటి వరలక్ష్మి, జిల్లా తెలుగు యువత అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి, టి.ఎన్.ఎస్ ఎఫ్ అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలి, బిసి సెల్ అధ్యక్షులు మున్నా రాంబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతులూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### జోన్ - 4 పరిధిలో:

నెల్లూరు పార్లమెంట్ కోవూరు నియోజకవర్గంలోని కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం నుంచి యాత్ర ప్రారంభించారు. అనంతరం రాజుపాలెం లోని ఏఎంసి గోడౌన్స్‌ను సందర్శించి అక్కడ సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా సెల్ఫీలు

13లో

చైతన్యరథం

# జగన్‌రెడ్డి నాలగేళ్ల పాలనలో నిరుపేదలుగా పేదలు











(12వ పేజి తరువాయి)

తీసుకున్నారు. రామతీర్థం గ్రామంలోని పైడేరు వంతెనను తెలుగుదేశం పార్టీ హయాంలో అభివృద్ధి చేశామని అక్కడ సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. అనంతరం ఇందుకూరుపేట మండలం పల్లిపాలెం గ్రామం నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు పనబాక లక్ష్మి, కొవ్వూరు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహ ప్రసాద్, ఎమ్మెల్సీ దొరబాబు, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాద్, పార్లమెంట్ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి భూలోకం విజయకుమార్, మాజీ ఎంపీపీ ఏకశిరి వెంకటరమణమ్మ తరితరులు పాల్గొన్నారు.

**జోన్ -5 పరిధిలో:**

అనంతపురం పార్లమెంట్ రాయదుర్గం నియోజకవర్గం ఇంచార్జీ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉదయం 11.30 గంటలకు కాశీపురం క్రాస్ వద్ద యాత్ర ప్రారంభమైంది. కదరంపల్లి మీదుగా అవులదట్ల వద్ద ప్రజలు, మహిళలు స్వాగతం పలికారు. అక్కడ తెదేపా హయాంలో వేసిన రోడ్డును చూపిస్తూ నాయకులందరు సెల్ఫీ ఛాలెంజ్ చేసారు. ర్యాలీ కోర్ట్ కాంప్లెక్స్, ఆర్ అండ్ బీ ఆఫీసు, బస్టాండ్ దాటిన తరువాత వినాయక సర్కిల్ వద్ద ర్యాలీ నాయకులతో పెద్దఎత్తున సాగింది. ఇక్కడ 2500-3000 మంది వరకు పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె పార్థసారథి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ రెడ్డి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, అలూరు మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, తదితరులు ప్రసంగించారు.అనంతరం ర్యాలీ బళ్లారి క్రాస్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నాయకులూ సమర్పించారు. సాయంత్రం 5:30 గంటలకు బస్సు యాత్ర కణేకల్ క్రాస్ వద్దకు చేరుకుంది, ఇక్కడి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు, నాయకులు పార్టీ పథకాల గురించి ప్రసంగించారు. సాయంత్రం 7:15 నిమిషాలకు బస్సు యాత్ర కణేకల్ మండల కేంద్రం చేరుకుంది, పెద్దఎత్తున ప్రజలు, కార్యకర్తలు యాత్రకు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు గారితోపాటు బికె పార్థసారథి, పార్లమెంటు అధ్యక్షులు, హిందూపురం, కర్నూలు పార్లమెంట్ అధ్యక్షలు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ రెడ్డి, ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, కళ్యాణదుర్గం ఇన్ చార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు, ఉన్నం హనుమంతారాయ చౌదరి, గుండుమల తిప్పేస్వామి, కోట్ల సుజాతమ్మ, మీనాక్షీ నాయుడు, ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, కరణం రామమోహన్, బి. బుగ్గయ్య చౌదరి, జి. వెంకటశివుడు యాదవ్, తలారి అదినారాయణ, జెఎల్ మురళీధర్, డాక్టర్ శ్రీనివాసమూర్తి, కమతం కాటమయ్య, రాష్ట్ర కార్యదర్శి గాండ్ల విశాలాక్షి, జె. గౌస్ మొద్దీన్, స్వరూప, జీ. అదెన్న, రాయదుర్గం నియోజకవర్గం నుండి అన్ని మండలాల పార్టీ నాయకులు గ్రామ / పట్టణ నాయకులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు, ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నేడు భవిష్యత్తుకు గ్యారంటీ టీడీపీ బస్సు యాత్ర వివరాలు

**జోన్-1** లోని విశాఖ పార్లమెంట్?లోని విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది

**జోన్-2** రాజమండ్రి పార్లమెంట్?లోని రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి వాంబే గృహాల నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది

**జోన్-3** నరసరావుపేట పార్లమెంట్?లోని సత్తెనపల్లి నియోజకవర్గంలో కొండమోదు గ్రామం నుంచి బస్సు యాత్ర ప్రారంభమవుతుంది












## ముస్లీం సోదరులకు అచ్చెన్న బక్రీద్ శుభాకాంక్షలు



ముస్లీం సోదరులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తి, భావం, కరుణ, సహనాన్ని బక్రీద్ చాటి చెబుతుంది. త్యాగానికి ప్రతీకగా ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. మహ్మద్ ప్రవక్త బోధనలు, విధానాలు అందరికి అనుసరణీయమైనవి. బక్రీద్ దేవుని పట్ల సంపూర్ణ భక్తి భావం, పేదల పట్ల సాయం, ఇతరుల పట్ల సోదర భావాన్ని పెంపొందిస్తుంది.

## ముస్లీం సోదరులకు బాలకృష్ణ బక్రీద్ శుభాకాంక్షలు



త్యాగలకు ప్రతీక అయిన బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు. సమాజ హితం కోసం అల్లాహ్ అజ్ఞ మేరకు మహ్మద్ ప్రకవక్త తన ప్రియ కుమారుల్లో ఒకరిని త్యాగం చేయడానికి సిద్ధపడగా.. ఆ త్యాగాన్ని స్మరిస్తూ జరుపుకునే పండుగే ఈద్- అల్- అదా. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుంది. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తి సూత్రంతో సంతోషకరంగా నా ముస్లిం సోదరులంతా కుటుంబ సమేతంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నా.

# సమగ్ర భూసర్వే ముసుగులో లక్ష కోట్ల అవినీతి

- విలువైన భూములను జగన్ సర్కార్ దోచేస్తోంది
- 22 ఏలో 2 లక్షల ఎకరాలు ఎందుకు పెట్టారో సీఎం సమాధానం చెప్పాలి
- ఎప్పటి నుంచో నిషేధిత జాబితాలో ఉన్న భూముల్ని 22ఏ పరిధి నుంచి ఎందుకు తొలగించారో కూడా తేలాలి
- సెటిల్‌మెంట్ల పేరుతో కోట్లు దోచుకుంటున్నారు
- భూ దోపిడీపై సమగ్ర దర్యాప్తు జరపాలి
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు



**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రాన్ని తనఆదాయ వనరుగా మార్చి, కొల్లగొట్టిన సొమ్ముతో జగన్మోహన్‌రెడ్డి తన ధనదాహం తీర్చుకుంటున్నాడని, లెక్కలేనన్ని మాఫియాలతో 4ఏళ్లుగా ప్రజల్ని నిలువు దోపిడీ చేస్తున్నాడని, కొండలు, గుట్టలు, వాగులు, వంకలతో పాటు, ఆఖరికి ప్రజల భూముల్ని కూడా జంకూ బొంకూ లేకుండా జగన్ అండ్ కో దొరికినకాడికి దోచేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

**2లక్షల ఎకరాల్ని 22ఏ జాబితాలో ఎందుకు చేర్చారు?**

"శాశ్వత భూహక్కు, భూరక్ష పేరుతో రాష్ట్రంలోని భూముల్ని సర్వేచేస్తున్నామనే నెపంతో తరతరాల నుంచి సాగుచేసుకుంటున్న వారిని రోడ్డున పడేసి, భూముల్ని కొట్టేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అతని ప్రభుత్వం దొంగసర్వేల ద్వారా ఇప్పటికే 2లక్షల ఎకరాల్ని 22ఏ జాబితాలో చేర్చింది. అధికారుల్ని సాగుదార్నులు, భూయజమానుల ఇళ్లకు పంపించి, మీరు సాగుచేసుకుంటున్న భూములు 22ఏ జాబితాలో ఉన్నాయని వారిని భయపెట్టి, కారుచౌకగా భూములు కాజేస్తున్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన సమగ్రభూసర్వే పథకంలో లక్షకోట్ల అవినీతి జరిగింది. జగన్ అతని ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, కింది స్థాయినాయకులు ఇష్టారీతిన ప్రజల వారసత్వ సంపదగా ఉన్నభూముల్ని 22ఏ జాబితాలో చేర్చి, రూ.లక్ష కోట్లవరకు దోచేశారు. తరతరాల నుంచి భూములు సాగు చేసుకుంటున్న వారిని బెదిరించి, భూములు మీకుదక్కవని వారిని ప్రలోభపెట్టి, అయినకాడికి వారినుంచి భూముల్ని లాక్కుంటున్నారు. జేగ్యాంగ్ సాగిస్తున్న భూమాఫియా ప్రతిరూ పమే 22ఏ. ప్రజలభూముల్ని కావాలనే 22ఏజాబితాలో చేర్చి, తిరిగి వారిని తమకాళ్ల వద్దకు రప్పించుకొని, నయానో భయానో వారినుంచి అందినకాడికి దోచేస్తున్నారని బొండా ఉమా మండిపడ్డారు.

**తాడేపల్లి ప్యాలెస్ కొత్తదోపిడీ కోసం తీసుకొచ్చిన ఆయుధమే 22ఏ"**

నిన్నటి వరకు విశాఖపట్నం కేంద్రంగా ఉత్తరాంధ్రలోని విలువైన భూముల్ని కొల్లగొట్టిన జగన్ భూమాఫియా, ఇప్పుడు ప్రజల భూముల్ని కావాలనే 22ఏజాబితాలో చేర్చి, వారి నుంచి బలవంతంగా లాక్కుంటున్నారు. ఊళ్లల్లోని రైతులు ఎప్పటి నుంచో సాగు చేసుకుంటున్న భూముల్ని 22ఏ జాబితాలో ఎలా చేరుస్తారని ఇప్పటికే ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. అధికారుల్ని ఇళ్లపైకి పంపి, ప్రజల్నిభయపెట్టి, వారిని దారికి తెచ్చుకు నే ప్రయత్నాల్లో జగన్ అండ్ గ్యాంగ్ నిమగ్నమయ్యారు. మొన్నటికి మొన్న పెనమలూరులో ఎన్.ఆర్.ఐ శ్రీనివాసరావుని బెదిరించి, ఆయన భూమిని కాజేయాలని ప్రయత్నించారు. రాష్ట్రంలో భూములున్న వారంతా జగన్ ధనదాహంతో బెంబేలెత్తిపోతున్నారు. ఎప్పుడు ఎవరు తమభూముల్ని ఆక్రమిస్తారోనన్న భయం ఖండాంతరాల అవల ఉన్నవారిని కూడా పట్టిపీడిస్తోంది. ఎలాంటి వివాదాలు లేని భూముల్ని ఆక్రమించుకోవడానికే జగన్ ప్రభుత్వం 22ఏ జాబితాను తమకు అనుకూలంగా వాడుకుంటోంది. తాడేపల్లి ప్యాలెస్ కొత్తదోపిడీ కోసం తీసుకొచ్చిన అయుధమే 22ఏ. రోడ్లపక్కన, పట్టణాలు నగరాలకు సమీపంలో ఉండేభూముల్ని ఏరికోరి కావాలనే 22ఏజాబితాలో చేర్చి, భూ యజమానుల్ని తమవద్దకుపిలిపించుకొని, భయపెట్టి వైసీపీ భూబకాసురులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని బొండా ఉమా వ్యాఖ్యానించారు.

**హైకోర్టు తీర్పుని, నిబంధనల్ని తుంగలో తొక్కేస్తారా?**

"ప్రభుత్వం ఇష్టానుసారం ప్రజల భూముల్ని 22ఏజాబితాలో చేర్చడానికి వీల్లేదని చెబుతూ, గతంలోనే హైకోర్టు చాలా స్పష్టమైన తీర్పుఇచ్చింది. 22ఏలో ఉన్నభూముల్ని తొ లగించాలంటే జిల్లాస్థాయిలో రిటైర్డ్ జడ్జితో ఒకకమిటీవేసి, ఆయనపర్యవేక్షణలోనే భూ ముల్ని 22ఏ జాబితానుంచి తొలగించాలని న్యాయస్థానంచెప్పింది. సదరు తీర్పుకు అనుగుణంగా గతంలో టీడీపీప్రభుత్వం జీవోలు ఇచ్చింది. న్యాయస్థానాల్ని, గత ప్రభుత్వ జీవోలు, విధివిధానాల్ని తుంగలోతొక్కిన జగన్ అండ్ కో యథేచ్ఛగా రాష్ట్రంలోని భూముల్ని గద్దల్లా తన్నుకుపోతున్నారు. ఇష్టమొచ్చినట్టు భూముల్ని 22ఏజా బితాలో చేర్చడం, తోచినట్టు తిరిగివాటిని తొలగించడం ఎందుకు చేస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. 22ఏజాబితాలో చేర్చిన పేదలభూములు ఎవరిపరం అయ్యాయో తేలాలి. ఎవరి ఆదేశాలతో అధికారులు 22ఏ జాబితాను ప్రజలభూముల్ని చెరబట్టడానికి దుర్వినియోగం చేస్తున్నారని ఉమా అన్నారు.

**జగన్ అండ్ కోసాగిస్తున్న భూకబ్జాలపై చర్యలు చేపడతాం**

గతంలోఉన్న 13 జిల్లాల్లోని ప్రజలకు చెందిన విలువైన భూముల్ని ఎవరు ఎప్పుడు కాజేశారో ప్రజలకు చెప్పాలి. రాష్ట్రలోని భూ సమస్యల పరిష్కారానికే భూరక్షభూహక్కు పథకం జగన్ చెబుతున్నవన్నీ పచ్చిఅబద్ధాలే. రాష్ట్రంలో ఎక్కడా చుక్కల భూములు లేకుండా, 22ఏ జాబితా తలనొప్పులు లేకుండా చూస్తానన్న జగన్ హామీ ఎక్కడా అమ లుకావడం లేదు. రాష్ట్రంలో జరుగుతున్న భూదోపిడీపై, 22ఏ జాబితా నిర్వీర్యంపై సమగ్రమైన దర్యాప్తు జరగాల్సిందే. ప్రభుత్వానికి సహకరిస్తూ, ప్రజల్ని ఇబ్బందిపెడుతున్న అధికారుల్ని టీడీపీ ప్రభుత్వం రాగానే కచ్చితంగా జైలుకు పంపుతాం. జగన్ అండ్ కో ఆదేశాలతో రెచ్చిపోయి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రతి అధికారి కచ్చితంగా మూల్యంచెల్లించుకుంటారు. రాష్ట్రంలోని భూమాఫియా దెబ్బకు అధికారపార్టీ ఎంపీ చివరికి రాష్ట్రాన్నే విడిచిపెట్టిపోయే పరిస్థితికి వచ్చాడు. టీడీపీ ప్రభుత్వం రాగానే జగన్ అండ్ కోసాగించిన భూకబ్జాల్లోని అవకతవ కల్ని నిగ్గుతేల్చి, దోషుల్ని కఠినంగా శిక్షించి, ప్రజల భూముల్ని తిరిగి వారికి అప్పగిస్తామని బొండా స్పష్టం చేశారు.

చైతన్యరథం

# అమ్మఒడి కాదు అబద్ధాల ఒడి.. పెద్ద దగా ఒడి!

- రాష్ట్రంలో 84లక్షల మంది విద్యార్థులుంటే, 42లక్షల మందికి ఆర్థికసాయం అందిస్తూ, మిగిలిన వారికి జగన్ అన్యాయం చేస్తున్నాడు.
- పేద కుటుంబాల పొట్టకొడుతూ, ఆ సొమ్ముని తన ఖజానాకు మళ్లిస్తున్నాడు.
- అమ్మఒడి ఒక సంవత్సరం ఎగ్గొట్టి తల్లులకు పంగనామాలు పెట్టాడు.
- అమ్మఒడి కింద రూ.26 వేల కోట్లు తల్లులకు ఇచ్చిన జగన్, నాన్నబుడ్డి కింద తండ్రుల నుంచి రూ.91వేల కోట్లు కొట్టేశాడు.
- మాజీ మంత్రి పీతల సుజాత



**అమరావతి (చైతన్యరథం):** అమ్మఒడి పెద్ద దగాఒడి, అబద్ధాల ఒడి అని, గతఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి, ఆయన సతీమణి ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి అమ్మఒడి పథకం కింద తల్లులకు ఆర్థికసాయం అందిస్తామని రాష్ట్రమంతా తిరిగి ప్రజల్ని నమ్మించి, అధికారంలోకి వచ్చాక దారుణంగా మోసగించారని, మహిళై ఉండి, సాటి మహిళల్ని మోసగించినందుకు భారతిరెడ్డి వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీమంత్రి పీతల సుజాత డిమాండ్ చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ "రాష్ట్రంలో 84లక్షల మంది విద్యార్థులుంటే జగన్ కేవలం 42లక్షల మందికే అమ్మఒడి ఇస్తున్నాడు. 4ఏళ్లలో వారి సంఖ్యను తగ్గిస్తూ, ఇవ్వాల్సిన ఆర్థిక సాయంలో మూడేళ్ల పాటు కోతపెట్టాడు. ఒక సంవత్సరమైతే పూర్తిగా అమ్మఒడి సొమ్ము ఎగ్గొట్టాడు. 42లక్షల మందికి అరకొరగా అమ్మఒడి ఇస్తూ, మిగిలిన 42లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేయడం ఎలాంటి సంక్షేమమో జగన్ వారి తల్లులకు సమాధానం చెప్పాలని అన్నారు. ఏటేటా అమ్మఒడి తీసుకునే విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతోంది జగన్? పేదలకు అన్యాయం చేస్తూ, వారికివ్వాల్సిన సొమ్ముని నీ ఖజానాకు తరలించుకుంటున్నావా అని ప్రశ్నించారు. జగన్ 4ఏళ్లలో అమ్మఒడిని నాన్నబుడ్డిగా మార్చాడు. అమ్మఒడి పథకం కింద జగన్ రూ.26వేలకోట్లు ఖర్చుపెట్టి, పత్రికా ప్రకటనల్లో మాత్రం పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. నాన్నబుడ్డి ద్వారా ప్రజలజేబులకొట్టి, కల్తీమద్యం అమ్మకాలతో జగన్ రూ.91వేల కోట్లు లాగేస్తున్నాడు. అమ్మఒడి కింద తల్లులకు ఇచ్చేది గోరంత అయితే, తండ్రుల నుంచి కొట్టేస్తోంది గుప్పెడంత. ఇదేనా జగన్ రెడ్డి అమ్మఒడితో నువ్వు విద్యార్థుల్ని, వారి తల్లుల్ని ఉద్ధరిస్తున్న విధానం? ఏప్రభుత్వమైనా ఏటికేడు పథకాల లబ్ధిదారుల సంఖ్యను పెంచుకుంటూపోతుంది. కానీ జగన్మోహన్ రెడ్డిమాత్రం తనపాలన ముగిసే కొద్దీ పథకాల్లోకోతలు పెడుతూ, అర్హులకు తీవ్రఅన్యాయంచేస్తున్నాడు. వైసీపీ ప్రభుత్వంలో పేదలకు మాత్రమే పథకాల్లో కోతపెడుతున్నారు. ఆంక్షలు, తలతిక్క నిబంధనల తో జగన్ ఏటా లబ్ధిదారులకు అన్యాయంచేస్తూ, ఆ సొమ్ముని తనఖాతాకు మళ్లించు కుంటున్నాడు. ప్రాథమికవిద్యతో పాటు, ఉన్నతవిద్యను కూడా జగన్ సర్వనాశనం చేశాడు. చంద్రబాబు హయాంలో కూడా మున్సిపల్ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టారు. అదే సమయంలో మాతృభాషకు ప్రాధాన్యతఇస్తూ, ఇంగ్లీష్ మీడియం చదువుని ఐచ్ఛికంగా ఎంచుకునేలా విద్యార్థులకు అవకాశం కల్పించారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో డిగ్రీ, పీజీ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందిస్తే, జగన్ వచ్చాక వాటిని ఎత్తేశాడు. దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థుల విద్యకోసం చంద్రన్న తీసుకొచ్చిన విదేశీ విద్య పథకాన్ని అటకెక్కించాడు. దళిత, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఉన్నత విద్యను దూరంచేసిన ఘనత జగన్‌కే దక్కింది. నిండా అవినీతి, తప్పుల్లో కూరుకుపోయిన జగన్ ఏముఖం పెట్టుకొని సిగ్గులేకుండా ఎదుటివారి భార్యల గురించి, వారి వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడుతున్నాడు చెప్పాలని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి మోసాలతో, ఉత్తుత్తి సంక్షేమంతో దారుణంగా బలైన పేదలకు న్యాయం చేయడానికే చంద్రబాబు నాయుడు మహానాడు సాక్షిగా మినీ మేనిఫెస్టో ప్రకటించారన్నారు. దానిలో భాగంగా 'తల్లికి వందనం' పథకంతో ప్రతితల్లికి న్యాయం చేస్తానని, ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఏటా రూ.15వేల చొప్పున అందిస్తానని టీడీపీ అధినేత భరోసా ఇచ్చారు. దానిపై ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లుల నుంచి అనూహ్యస్పందన వ్యక్తమవుతోంది." అని సుజాత తెలిపారు.

# చైతన్య రథయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కోళ్ల

**విశాఖపట్నం (చైతన్యరథం):** విశాఖ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పెతకంశెట్టి గణ వేంకట రెడ్డి నాయుడు ఆధ్వర్యంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్రలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర యొక్క షెడ్యూల్ బస్సు యాత్ర ప్రారంభం ములగాడ ఆంజనేయ స్వామి ఆలయం నుండి మొదలుకొని గుడిలో పూజల నిర్వహిస్తారు. గాజువాక డిపో దగ్గర డాక్టర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి డిపో ఎదురుగా మూసేసిన అన్నా క్యాంటీన్ వద్ద సెల్ఫీ కార్యక్రమం నిర్వహించారు. మరిడిమాంబ మండపం వద్ద గల వరద నీరు గడ్డ హెచ్పీసీఎల్ 40 కోట్ల నిధులతో అధునీకరణ చేసిన డ్రేన్ వద్ద సెల్ఫీ తీసుకోవడం, 18 కోట్లతో హిందుస్థాన్ షిప్యార్డ్ నుంచి జింక్ వరకు రోడ్డు విస్తరణ, డబల్ రోడ్డు, డివైడర్ మధ్యలో సుందరీకరణ చేసిన (గత ప్రభుత్వంలో) వద్ద సెల్ఫీ తీసుకొని, మల్కాపురం మెయిన్ రోడ్డు ఆంజనేయస్వామి గుడి నుంచి మెయిన్ రోడ్డు మల్కాపురం జంక్షన్ వరకు భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో కరపత్రా పై ప్రజలకు వివరించారు. మల్కాపురం మెయిన్ రోడ్డు, మల్కాపురం జంక్షన్ నుంచి బస్సులో బయలుదేరి మల్కాపురం ఎదురుగా పెట్రోల్ బంక్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు. గత ప్రభుత్వంలో ప్రతి పాదించిన, హుడా కాలనీ, శ్రీహరిపురం మీదుగా గుల్లల పాలెం నుంచి హెచ్పీసీఎల్ వరకు మంజూరైన వరద నీరు గడ్డ నిర్మాణానికి నోచుకోని గడ్డ వద్ద సెల్ఫీ, శ్రీహరిపురం మెయిన్ రోడ్ మార్కెట్



సాయిబాబా గుడి పక్కన (శ్రీహరిపురం గ్రౌండ్ వద్ద) బహిరంగ సభలో పాల్గొంటామని, మధ్యాహ్నం జరిగే సభతో నేడు భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ఉంటుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్చార్జ్ కోళ్ల లలిత కుమారి, విశాఖ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు, గాజువాక నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, గండి బాబ్జి, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవరావు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు చెందిన ముఖ్య టీడీపీ రాష్ట్ర నాయకులు, రాష్ట్ర కమిటీ కార్యవర్గం, సీనియర్ నాయకులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, పార్లమెంట్ అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు, సాధికార కమిటీ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ కార్యవర్గ సభ్యులు, వార్డు కమిటీ కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ ఇంఛార్జిలు, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ ఇంఛార్జ్ లు, సెక్షన్ ఇంచార్జ్‌లు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు, పెద్ద ఎత్తున టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# మహిళా సంక్షేమంలో కోతలు- అడ్డూ అదుపులేని అత్యాచారాలు, హత్యలు

అన్ని రంగాల్లోనూ పురుషులకు ధీటుగా మహిళలు రాణిస్తున్నారు. మహిళ ఆర్థికంగా తన కాళ్లపై తాను నిలబడితే కుటుంబానికే కాదు దేశానికి కూడా ఎంతో ఉపయోగం. ఇంటిని సమర్ధవంతంగా నడిపే మహిళ రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు అవకాశాలిచ్చారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు గారు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రాకు శ్రీకారం చుట్టి వారి స్థితిగతులను మార్చేశారు. ఈరోజు ఐటీ రంగంలో మహిళలు పెద్ద పెద్ద ఉద్యోగాలు పొందారంటే అది చంద్రన్న ముందుచూపే. గడిచిన ఐదేళ్లలో మహిళలకు చంద్రన్న లక్ష కోట్లకు పైగా సంక్షేమం అందించగా జగన్ రెడ్డి గృహ నిర్మాణం పేరుతో వారి నుంచి లక్ష కోట్లు దోచుకుంటున్నాడు. మహిళా సాధికారతకు నిలువెత్తు రూపంగా టీడీపీ నిలిస్తే మోసకారి సంక్షేమంతో జగన్ రెడ్డి తూట్లు పొడుస్తున్నాడు.

## 1. అమ్మ ఒడి X నాన్న బుడ్డి

### జలగన్న మోసకారి సంక్షేమం

1. అమ్మఒడికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి అందులో కూడా రూ.2 వేలు కోత పెట్టి రూ.13 వేలకు కుదించి నాన్న బుడ్డీలో రూ.70వేలు గుంజుకుంటున్నాడు - నాసిరకం మద్యం వల్ల ఇప్పటికి 81 మంది ప్రాణాలు కోల్పోయారు. వారి భార్యల మాంగల్యాలు మంటగలిశాయి. ఇంట్లో ఇద్దరు బిడ్డలకు అమ్మ ఒడి రూ.30 వేలు ఇస్తామని భారతిరెడ్డి ప్రచారం చేశారు - ఆ లెక్కన 82 లక్షల మందికి ఇస్తామని 43 లక్షల మందికి కుదించారు.

### చంద్రన్న సాధికార సంక్షేమం

1. MTF (Maintenance of Tution Fees) మరియు RTF (Reimbursement of Tuition Fee) కింద ఇంటర్ విద్యార్థుల వరకు ఫీజు రీయంబర్స్ చేయడమైనది. అలాగే ప్రతిభా అవార్డుల కింద ఇంటర్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు+రూ.20 వేలు ఇవ్వడమైనది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో డే స్కాలర్స్‌కు రూ.20 వేలు, హాస్టల్ విద్యార్థులకు రూ.40 వేలు ఇవ్వడమైంది. స్కూల్ విద్యార్థులకు ప్రతిభా అవార్డుల కింద రూ.20 వేలు ఇవ్వడమైంది. చంద్రన్న ఇచ్చిన పై స్కీములన్నీ రద్దు చేసి దాని స్థానంలో 'అమ్మఒడి' అని కొత్త పేరు పెట్టారు.

# ఆసరా కాదు - టోకరా

| జలగన్న మోసకారి సంక్షేమం | చంద్రన్న సాధికార సంక్షేమం |
|---|---|
| 1. మొండి బకాయిలున్న 25% మంది డ్వాక్రా మహిళలకే లబ్ది - సకాలంలో రుణాలు చెల్లించిన 75% మహిళలకు టోకరా వేశారు - నాలుగేళ్లలో ఇచ్చింది కేవలం రూ.19,178 కోట్లు మాత్రమే - ధరలు పెంచి ఇచ్చిన దానికన్నా గుంజుకొనేదే ఎక్కువగా వుంది.<br>నాలుగేళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం ఖర్చు పెట్టిన బడ్జెట్=రూ.9.40 లక్షల కోట్లు. ఇందులో మహిళలకు ఇచ్చింది రూ.19,178 కోట్లు మాత్రమే. | 1. "డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ, వడ్డీ రాయితీ ద్వారా ఇచ్చింది రూ.21,000 కోట్లు లబ్ది.<br>పసుపు కుంకుమ ద్వారా లబ్ది.. రూ.10,000 కోట్లు<br>డ్వాక్రా రుణమాఫీ............. రూ. 8,500 కోట్లు<br>వడ్డీ రాయితీ.................... రూ. 2,500 కోట్లు<br>అయిదేళ్లలో చంద్రన్న ఖర్చు పెట్టిన బడ్జెట్ = రూ.7.08 లక్షల కోట్లు<br>ఇందులో డ్వాక్రా మహిళలకు ఇచ్చింది రూ.21,000 కోట్లు. |
| 2. డ్వాక్రా గ్రూపులకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ రాయితీ ఇస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చి మాటతప్పి, మడమ త్రిప్పి రూ.3 లక్షలకు కుదించారు - ఈ కుదింపు వల్ల లబ్ది రూ.30వేలకు తగ్గిపోయింది. | 2. సున్నా వడ్డీ రూ.5 లక్షల వరకు వర్తింపు దీని ద్వారా ప్రతి గ్రూపు రూ.50 వేలు లబ్ది పొందింది. |
| 3. అభయహస్తం నిధులు రూ.2,118 కోట్లు దారి మళ్లింపు - డ్వాక్రా పొదుపు సొమ్ము రూ.10,741 కోట్లు దారి మళ్లింపు ప్రయత్నాలు చేస్తున్నారు. | 3. డ్వాక్రా వ్యవస్థను చంద్రన్న దేశంలో ప్రథమ స్థానంలో నిలిపారు - పొదుపు పెంచారు. |
| 4. పెళ్లి కానుకలు ఇవ్వడం లేదు. రూ.లక్షకు పెంచుతానని హామీ ఇచ్చారు. పెంచకపోగా ఇచ్చేది కూడా నిలిపివేశారు. | 4. పెళ్లి కానుకలు (బీసీ రూ.35 వేలు, కాపు రూ.30 వేలు, ఎస్సీ, ఎస్టీ రూ.50 వేలు, కులాంతర వివాహాలకు రూ.75 వేలు ఇవ్వడమైంది. |
| 5. స్త్రీ నిధి రుణాలు ఇవ్వడం లేదు. | 5. స్త్రీ నిధి క్రింద రూ.5,800 కోట్లు 16 లక్షల డ్వాక్రా సభ్యులకు అదనపు రుణ సహాయం చేయడమైంది. |
| 6. బాలింతలకు రూ.5 వేలు నిలిపివేత, ఎన్టీఆర్ బేబీ కిట్స్ నిలిపివేత, డ్వాక్రా సభ్యుల మరణానికి ఇచ్చే రూ.30 వేలు నిలిపివేత, దీపం పథకం నిలిపివేత, గ్యాస్ ధరలు పెంపు - ఎస్సీ, ఎస్టీ మహిళల ఉన్నతి పథకం నిలిపివేత | 6. బాలింతలకు రూ.5 వేలు సహాయం చేయడమైంది - బేబీ కిట్స్‌కు రూ.50 కోట్లు ఖర్చు చేయడమంది - డ్వాక్రా సభ్యుల మరణానికి రూ.30 వేలు సాయం - పొగలేని పొయ్యి కోసం దీపం పథకం క్రింద గ్యాస్ కనెక్షన్ల మంజూరు - ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఉన్నతి పథకం ద్వారా రూ.800 కోట్లతో జీవనోపాధి కల్పించడమైంది. |





ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు. ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ త్యాగం, భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతం.

- నారా లోకేష్,
టీడీపి జాతీయ ప్రధాన కార్యదర్శి








## జార్ఖండ్ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది

**- ఆ రాష్ట్ర సీఎంను కలిసిన వెనిగండ్ల రాము, కేశినేని శివనాథ్**



జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పారిశ్రామిక విధానాన్ని అక్కడ ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రత్యేకంగా అభినందించాల్సిందేనని టీడీపీ నేత వెనిగండ్ల రాము వ్యాఖ్యానించారు. బుధవారం జార?ండ్‌లోని ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆ రాష్ట్ర సీఎం హేమంత్ సోరేన్‌ని టీడీపీ నేతలు వెనిగండ్ల రాము, కేశినేని శివనాథ్ (చిన్ని), ఎఫిసెన్స్ సంస్థ సీఈవో సంజీవ్ కుమార్ మర్యాధపూర్వకంగా కలిశారు. జార?ండ్ ప్రభుత్వ అభ్యర్థన మేరకు అక్కడి ప్రభుత్వ భాగస్వామ్యంతో ఎఫిసెన్స్ సంస్థ ద్వారా పెట్టుబడులు పెట్టేందుకు తమను ఆహ్వానించడం ఆనందంగా ఉందన్నారు. విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు స్మార్ట్ సిటీలతో సహా అనేక రంగాలలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సీఎం హేమంత్ సోరేన్ తమను కోరారని, జార?ండ్ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎఫిసెన్స్ సంస్థల మధ్య సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకు నేందుకు, పెట్టుబడులు పెట్టేందుకు అంగీకారం కుదిరిందని వెనిగండ్ల రాము ఒక ప్రకటనలో తెలిపారు.



# జగన్‌వి అవివేకపు మాటలు: జవహర్

తెలుగు దేశం పార్టీ పునాదులు గురించి మాట్లాడం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అవివేకమని టీడీపీ నేత, మాజీ మంత్రి జవహర్ అన్నారు. రాష్ట్రంలో సంక్షేమాన్ని పరిచయం చేసిన టీడీపీని విమర్శించటం మానుకోవాల న్నారు. పత్రికలు మీడియాపై పడి ఏడవటం తగదన్నారు. పత్రికా స్వేచ్ఛను హరించిన జగన్‌కు ప్రజాస్వామ్యంపై మాట్లాడే అర్హత లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలకు అంతే లేదన్నారు.

క్వారీ ఆక్రమణలు, సజీవ దహనాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. తండ్రి అధికారంతో జగన్ కోట్లాది రూపాయల సంపద వెనకేసుకున్నారన్నారు. 1994లో పరిస్థితి ఏమిటి, ప్రస్తుత పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇంత డబ్బు ఎక్కడినుంచి వచ్చిందన్నారు. జగన్ స్వతంత్ర్య సమరయోధుల కుటుంబం నుండి ఏమి రాలేదన్నారు. అమాయకుల రక్తంతో తడిసిన పునాదులపై జగన్ సామ్రాజ్యం నిర్మితమైందన్నారు. సాక్షి టీవీ, సాక్షి పత్రిక యాజమాని వైఎస్ భారతి కాదా అని జవహర్ ప్రశ్నించారు. అమ్మ ఒడిపై అసత్యాలు ఎలా చెపుతారన్నారు. ఇంట్లో ఒకరికే ఇస్తే రెండో బిడ్డ చదువును ఏమి చేయాలన్నారు. విదేశి విద్య లేదు, పీజీ విద్య లేదు. జగన్ మాట మార్చి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని ఒక ప్రకటనలో జవహర్ పేర్కొన్నారు.

# పట్టేన్నపాలెం బ్రిడ్జి నిర్మించాలని టీడీపీ నేతల జలదీక్ష

▼ ముఖ్య అతిధులుగా పాల్గొన్న పోలవరం ఇంచార్జి బొరగం శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు



**పోలవరం(చైతన్యరథం):** పట్టేన్నపాలెం వద్ద జల్లేరు వాగు మీద ఎప్పటినుంచో అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టిడిపి నేతలు కాలువలోకి దిగి జలదీక్ష చేశారు.ఈ జలదీక్షలో ముఖ్య అతిథులుగా పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ బోరగం శ్రీనివాసులు మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతాలైన వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టయిగూడెం మండలాల నుంచి జంగారెడ్డిగూడెం వెళ్ళడానికి ప్రధాన రహదారి ఇది అని, ఎంతో ప్రసిద్ధి గాంచిన గుబ్బల మంగమ్మ తల్లి దేవాలయం వెళ్ళడానికి కూడా ఇదే ప్రధాన మార్గం అని కావున దీని నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ.. రీ ఎస్టిమేషన్ల తరువాత 3 కోట్ల 20 లక్షల రూపాయలు బ్రిడ్జి నిర్మాణం కోసం అలాగే మరో 40 లక్షల రూపాయలతో అప్రోచ్ రోడ్డు నిర్మాణం కోసం బడ్జెట్ కేటాయింపులు చేసారని దీనిపై ప్రభుత్వ అధికా రులకు ఎన్నిసార్లు పిర్యాదు చేసిన సమాధానం మాత్రం ఒకటే వస్తుంది టెండర్ ఓపెన్‌లో ఉంది ఎవరైనా గుత్తేదారు వస్తే పనులు పూర్తి చేస్తామని చెప్పడం తోనే సరిపోతుంది అని గుత్తేదారుతో సంబందం లేకుండా ప్రభుత్వమే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి ఏటా వరద ప్రవాహంలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు.

జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు సాయిల సత్యనారా యణ మాట్లాడుతూ.. పనులు వెంటనే చేపట్టి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే త్వరలో ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, భీమేశ్వరరావు, ఆకుల దుర్గారావు, బొబ్బర ఎలిశా, పసుపులేటి సూర్యచంద్ర రావు, ఎలికే ప్రసాద్, రాగాని శ్రీను, తాళ్లూరి వెంకటేశ్వరరావు, రాజు, శ్రీనివాస్, గన్నిన సూర్యచంద్రరావు, చిలకముడి సుధాకర్, తుమ్మ పాటి దుర్గారావు, పోసుబాబు, పూసులూరి సర్వరా యుడు, విజయ్, అయ్యప్ప, అంజి,సందీప్, అత్యధి క సంఖ్యలో టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సుజలాం వాటర్ ప్లాంట్‌ను కూల్చివేసారని నిరసన

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు



**ఉంగుటూరు(చైతన్యరథం) :** పేద ప్రజల దాహార్తిని తీరుస్తున్న సుజలాం ప్లాంటును, వైఎస్సార్ విగ్రహం పెట్ట డం కోసం కూల్చివేసారని, ధ్వంసమైన వాటర్ ప్లాంట్‌ను ఏలూరు టీడీపీ అధ్య క్షులు, ఉంగుటూరు మాజీ ఎమ్మె ల్యే గన్ని వీరాంజనేయులు పరిశీ లించి, వాటర్ ప్లాంట్ వద్ద నిరసన చేపట్టారు. ఉంగుటూరు నియోజకవర్గం, నిడ మర్రు మండలం, క్రొవ్విడి గ్రామంలో గ్రామ అవసరాలు తీరుస్తూ శుద్దినీటి తో పేదప్రజల దాహార్తిని తీరుస్తున్న సుజలాం ప్లాంటును, వైఎస్సార్ విగ్ర హం పెట్టడం కోసం కూల్చివేస్తు న్న అధికారపార్టీ నాయకుల వైఖరికి నిరస నగా స్థానిక గ్రామస్తులు, మహిళలతో కలిసి ధ్వసంచేసిన వాటర్ ప్లాంట్‌ను గన్ని పరిశీలించారు. అనంతరం మహిళలు ఖాళీ బిందెలతో నిరసనకు దిగగా వారితో కలిసి వాటర్ ప్లాంట్ వద్ద నిరసనలో కార్యక్రమంలో గన్ని కూర్చున్నారు. ఆయన మాట్లాడుతూ.. మండల అధికారులతో మాట్లాడి తక్ష ణం ధ్వసం చేసిన వారిపై చర్యలు తీసు కోవడానికి, వారిపై ఇంతవరకు కేసు ఎందుకు నమోదు చేయలేదో విచారణ జరించాలని ఆయన కోరారు. దానిని పునర్నిర్మిస్తారా లేక మమ్మల్ని నిర్మించుకోమంటారా తేల్చి చెప్పాలని అధికారులకు గన్ని చెప్పా రు. ఒక గంట సమయం కావాలం టూ అధికారులు కాలాతీతం చేస్తు న్నారన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన కట్టడాన్ని కూల్చేస్తుంటే చోద్యం చూసిన అధికారులు భాద్యులపై ఎందుకు కేసులు నమోదు చేయలేదు, ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఒక విగ్రహం పెట్టడం కోసం ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించిన కట్టడాన్ని కూల్చివేయాలా అని ఆయన ప్రశ్నించారు.

ఇంత జరుగుతున్నా కనీసం స్థానిక గ్రామ రెవెన్యూ అధికారిగాని, పంచాయితీ కార్యదర్శికాని అ చాయలకు రాకపో వడం గమనార్హమన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ చైతన్యరథయాత్రను విజయవంతం చేయండి

▼ గుంటూరు తూర్పు నియోజకవర్గ శ్రేణులకు టీడీపీ నేత నసీర్ పిలుపు



**గుంటూరు తూర్పు, (చైతన్యరథం) :** భవిష్య త్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర ముఖ్య సన్నా హక సమావేశం బుధ వారం తూర్పు నియోజక వర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి మహ్మద్ నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. టీడీపీ మహానాడు వేదికగా అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకువెళ్లేందుకు ఏర్పాటు చేసిన చైతన్యరథయాత్రను గుంటూరు తూర్పు నియోజకవర్గంలో విజయవంతం చేయాలని, రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలో వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాల వివరాలను ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని మహ్మద్ నసీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల అధ్యక్ష, కార్యవర్గంతో పాటు, కార్పొరేటర్లు, కార్పొరేటర్ అభ్యర్థులు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, రాష్ట్ర, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గ అన్ని అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు, సమావేశంలో పాల్గొన్నారు.

## ఆషాడమాసం సందర్భంగా దుర్గామాతకు సారె సమర్పించిన టీడీపీ మహిళలు



**విజయవాడ(చైతన్యరథం):** ఆషాడమాసం సందర్భంగా అమలగన్న అమ్మ జగన్మాత శ్రీ శ్రీ దుర్గ మాతకి విజయవాడ పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సుకాసి సరిత మరియు కమిటీ ఆధ్వర్యంలో దుర్గదేవికి సారె సమర్పించారు. విజయవాడ పార్లమెం ట్ సభ్యులు శ్రీ కేశినేని శ్రీనివాస్(నాని) సూచనల మేరకు ఈ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఎస్ బేగ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించినారు. విజయవాడ పశ్చి మ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళలు తదితరులు పాల్గొని అందరూ కలిసి తెలుగుదేశం పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయం నుండి అమ్మవారి గుడి వరకు సారే తీసుకొని భారీ ఎత్తున వెళ్లి అమ్మవా రికి సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షు రాలు ఏడుపాటి రమణి ఉప అధ్యక్షురాలు కొప్పుల అరుణ శ్రీ ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ మరియు బూరా కనకారావు ధనేకుల సుబ్బారావు అధికార ప్రతినిధి జ్యోతి. పైడిమాల సుభాషిని. నసీమా బొబ్బిలి లలితాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీరుస్తున్న అన్నక్యాంటీన్

## చిలకలూరిపేటలో ప్రజల ఆకలి తీరుస్తున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** చిలకలూరిపేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 28వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు భోజన వసతి కల్పించారు. గడియార స్తంభం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్‌కు విశేష స్పందన లభిస్తోంది. పేదలకు కడుపు నిండా తిండి పెట్టాలన్న మహోన్నత లక్ష్యంతో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఈ అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అన్న క్యాంటీన్ వద్ద నిత్యం వందల మంది నిరుపేదలు, పట్టణానికి వలస వచ్చిన కార్మికులు భోజనం చేస్తున్నారు. అన్న క్యాంటీన్ ప్రతిరోజూ ఎంతోమంది అన్నార్తుల ఆకలి తీరుస్తోంది. పేదల ఆకలి తీరుస్తోన్న అన్న క్యాంటీన్... స్థానిక ప్రజల మాట పేద ప్రజల ఆకలి తిరుస్తున్న ప్రత్తిపాటి పుల్లారావుని ఆశీర్వదించారు. 28వ రోజు అన్న క్యాంటీన్ ద్వారా 450 మందికి భోజనాలు సరఫరా చేశారు. తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో తుపాకుల అప్పారావు, మటన్ సుభాని, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయ్ శంకర్ సింగ్, షేక్ బాజి బాషా, షేక్ నాగూర్(గోల్డ్), జవ్వాజి బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి, తాడేపల్లిలో కొనసాగుతున్న అన్న క్యాంటీన్లు

- నారా లోకేష్ సహకారంతో పేదలకు భోజనం అందజేస్తున్న నిర్వహకులు



మంగళగిరి (చైతన్యరథం) : మంగళగిరి పట్టణంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద బుధవారం 384వ రోజు పేదలకు భోజనం అందజేశారు. మందలపు రవి కుమార్ (అమెరికా) వారి సహకారంతో అన్న క్యాంటీన్ నందు భోజనం అందించారు.

తాడేపల్లి పట్టణంలో సైతం నారా లోకేష్ అధ్వర్యలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ వద్ద ప్రజలకు 311వ రోజు భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నోరుపారేసుకోవడం కాదు టీడ్కో ఇళ్లు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలి

▼ అనిల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన నెల్లూరు టీడీపీ నేత ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్

**నెల్లూరు (చైతన్యరథం) :** వైసీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ ప్రతిచిన్న విషయానికి నోరు పారేసుకుని మీడియా ముందు రంకేలు వేయడం కాదు... టీడీపీ హయాంలో పేదల కోసం నిర్మించిన టీడ్కో ఇళ్లను లబ్ధిదారులకు ఎందుకు కేటాయించలేదో చెప్పాలని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆస్తి పన్న కట్టడం ఒక నెల అలస్యం అయితే ముక్కు పిండి రెండు రూపాయలు వడ్డీ వసూల్ చేసే అధికారులు, పేదలు తమ ఆస్తిగా భావించి టీడ్కో ఇళ్ల కోసం కట్టిన డిపాజిట్‌పై వడ్డీ ఎందుకు చెల్లించడం లేదో చెప్పాలన్నారు. టీడీపీ హయాంలో పేదవాడు సైతం ధనికుడితో సమానంగా ఉండాలే ఆలోచనతో ప్రభుత్వం గేటేడ్ కమ్యూనిటీ తరహాలో టీడ్కో ఇళ్లను నిర్మిస్తే... వైసీపీ ప్రభుత్వం లబ్ధిదారులకు ఇంత వరకు వాటిని అందించలేదన్నారు. ఒక్క నెల్లూరు నగరంలోనే లబ్ధిదారులు 30 కోట్ల మేర డిపాజిట్లు చెల్లించారని, ఆ రూ.30 కోట్లకు 2 రూపాయల వడ్డీ వంతున 4 సంవత్సరాలలో 30 కోట్లు వడ్డీ రూపంలో ప్రభుత్వానికి సమకూరేదన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం 2018లో ప్రారంభించి 2020 నాటికి పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని లక్ష్యంతో స్థానిక వెంకటేశ్వరపురంలో 4800 టీడ్కో ఇళ్లను 95% పూర్తి చేసింది. ఎన్నికల కోడ్ రావడంతో లబ్ధిదారులకు కేటాయించ లేకపోయింది. వెంకటేశ్వర పురంతో పాటు అల్లిపురం, అక్కచేరువుపాడు, కల్లూరుపల్లి, కొండ్లపూడి, ఇరుకలమ్మ గుడి ప్రాంతాల్లో మొత్తం 27,312 ఇళ్ళు 50 శాతం నిర్మాణం ఎన్నికల సమయానికి పూర్తి చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి నారాయణపై నిత్యం అవినీతి ఆరోపణలు చేస్తున్న అనిల్ ఈ నాలుగేళ్లలో ఒక్క ఆధారమైనా నిరూపించగలిగారా? అని నిలదీశారు. మీడియా ముందుకు వచ్చి బూతులు తిడుతూ, రంకలేయాలని చూస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదన్నారు. రాబోయే రెండు నెలల్లో లబ్ధిదారులకు టీడ్కో ఇళ్లను కేటాయించాలని లేదంటే రాబోయే రోజుల్లో లబ్ధిదారులతో కలిసి పెద్దఎత్తున నిరసన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, మాజీ కార్పొరేటర్లు సత్య, ప్రశాంత్, జహీర్, నాయకులు కువ్వారపు బాలాజీ, మోహిద్దీన్, మహేంద్ర రెడ్డి, సుభాన్, తానే మస్తాన్, శ్రీకృష్ణ, వెంకటేశ్వర రెడ్డి, పెనుబర్తి సాయి, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల ద్రోహి జగన్‌రెడ్డి

▼ వైసీపీ హయాంలో మైనారిటీలు కోల్పోయిన హక్కుల్ని ప్రచారం చేయాలి

▼ నేతలకు సూచించిన నెట్టెం రఘురామ్, తంగిరాల సౌమ్య

**నందిగామ (చైతన్యరథం) :** మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుకే పరిమితం చేసి మైనారిటీలకు ద్రోహం చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్పాలని, ఈ నాలుగేళ్ల కాలంలో మైనారిటీలకు జరిగిన అన్యాయాలను,అక్రమాలను వారు కోల్పోయిన హక్కులను గ్రామగ్రామాన తిరిగి చెప్పాలని, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని పలువురు మైనారిటీ నేతలు రఘురామ్, తంగిరాల సౌమ్యలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత... వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు మైనారిటీ వర్గాలకు జరిగినంత అన్యాయం ఇతర ఏ వర్గానికి జరగలేదని, రంజాన్ తోఫా, దులహ్హన్ పథకం, దుకాణ్ మకాన్, మక్కా యాత్ర వంటి స్కీమ్‌లను నిలిపివేశారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఈ సైకో పోవాలి.. మళ్లీ చంద్రబాబే రావాలన్నారు. పార్టీలోని విభేదాలను పక్కనపెట్టి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. టీడీపీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మైనారిటీ నేతలు మహమ్మద్ అల్లి పాషా, షేక్ షబ్బీర్, షేక్ బడే హజరత్, షేక్ సైదా, అబ్దుల్ కలాం, నందిగామ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ దిలావర్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజ (వైస్ ప్రెసిడెంట్, సినిమా హాల్ ఖాజ) తదితరులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# బటన్ నొక్కుడుపై ఉన్న శ్రద్ధ.. పేదల సంక్షేమంపై లేదు

▼ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



**విజయవాడ తూర్పు నియోజకవర్గం (చైతన్యరథం)** : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల పేరుతో పేదలను బిచ్చగాళ్లను చేస్తున్నారని, బటన్ నొక్కుడుపై ఉన్న శ్రద్ధ... పేదల సంక్షేమంపై లేకపోవడం బాధాకరమని విజయవాడ తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలకు రూ.10లు ఇచ్చి రూ.90 కొట్టేస్తున్నారని ధ్వజమెత్తారు. పథకాల అమలపై విపరీతమైన ప్రచారం చేసుకుంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. బుధవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ నిమ్మతోట సెంటర్ కొండ ప్రాంతంలో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి కరప్రతాలు అందజేసి పథకాలను వివరించారు. అనంతరం నిమ్మతోట సెంటర్లో మొబైల్ అన్న క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ... బటన్ నొక్కాలనే అర్భాటం, సాక్షి ప్రతికకు ప్రకటనలు ఇవ్వాలనే ఉత్సాహం తప్ప పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే ఆలోచనను ముఖ్యమంత్రికి లేదన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు రద్దు చేయడం వల్ల వేల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాల ఆఫీస్ రూమ్ లోని బీరువాల్లో ఉన్నాయన్నారు. విద్యార్థులు కళాశాలల్లో చేరే సమయంలో అమ్మఒడి, ఫీజురీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా విడుదల చేస్తామని ఇచ్చిన హామీని జగన్ ఎందుకు నిలుపుకోలేదో చెప్పాలన్నారు. ప్రభుత్వ పథకాలకు విద్యుత్ బిల్లులు ముడిపెట్టి లబ్దిదారుల్ని సంఖ్య తగ్గించడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన ప్రభుత్వం... ఈ రోజు విద్యుత్ బిల్లులను సాకుగా చూపించి లబ్ధిదా రుల సంఖ్యను తగ్గిస్తున్నారని అన్నారు. టీడీపీ హయాంలో చేపట్టిన విద్యా విధానం వల్ల దేశంలోనే ఏపీ విద్యార్థులకు ప్రపంచ వ్యాప్తంగా విశేషమైన గుర్తింపు లభించిందని, జగన్ విద్యా విధానంతో విద్యా నాణ్యతలో దేశంలోనే అట్టడుగు స్థానానికి పడిపోయిందన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వం భ్రష్టుపట్టిపోయిందని, అభివృద్ధి లేకపోవడంతో యువత ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి గ్యారెంటీ అని వచ్చే ఎన్నికల్లో వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో పునుగుమాటి మోహనరావు, నాగుమోతు రాజా, మజ్జి రామినాయుడు, అబ్బూరి శ్రీనివాస్, కందుబోతు దుర్గారావు, ఎచ్చర్ల అనీల్, మొకర గురునాథం, అమిర్నేని కరుణ కుమారి, పడాల వాసు, మొకర రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ళు గడిచిన పిడుగురాళ్ల బైపాస్ పనులు పూర్తిచేయలేని జగన్‌రెడ్డి ప్రభుత్వం

▲ గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు



**పిడుగురాళ్ల(చైతన్యరథం):** తెదేపా ప్రభుత్వంలో ప్రారంభించిన బైపాస్ పనులను నాలుగేళ్లు అయినా కూడా పూర్తి చేయలేకపోవడం వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం జూలకల్లు నుంచి మూడో రోజు చైతన్యరథ యాత్ర ప్రారంభమైంది. జూలకల్లు వద్ద చైతన్యరథ యాత్రకు గురజాల మాజీ ఎమ్మెల్యే, ఇన్‌ఛార్జి యరపతినేని శ్రీనివాసరావు, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. పిడుగురాళ్ల బైపాస్ పనులను పరిశీలించి సెల్ఫీ దిగడం జరిగింది. యరపతినేని మాట్లాడు తూ.. పిడుగురాళ్ల పట్టణంలో ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా బైపాస్ పూర్తి చేయాలనే ఆలోచన వైకాపాకు లేకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. చైతన్య యాత్రలో భాగంగా పిడుగురాళ్లలో తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్ల వద్ద సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. 95 శాతం టిడ్కో ఇళ్లు మేము పూర్తి చేస్తే మిగిలిన 5 శాతం పనులను నాలుగేళ్లయినా కూడా పూర్తి చేయలేని అసమర్థ ప్రభుత్వం వైకాపా. టిడ్కో ఇళ్లను అందజేయడం పేదల సంక్షేమంలోకి రాదా అని ప్రశ్నించారు. చేతకాని పనికిమాలిన దద్దమ్మ పాలనలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేద్దామని, వైకాపాను చిత్తుచిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలిపితేనే పేదలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

## ఇంటింటికి వెళ్లి జగన్ దుర్మార్గపు పాలనను వివరిస్తున్న శ్రీరాం తాతయ్య



**జగ్గయ్యపేట(చైతన్యరథం):** ఇంటింటికి వెళ్లి జగన్ చేస్తున్న దుర్మార్గపు పాలన గురించి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వివరించారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి ,మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, 12 వ వార్డు కౌన్సిలర్ వేదులాపురి అలేఖ్య సైదా మరియు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వార్డులో పర్యటించారు. అదే విధంగా టిడిపి వస్తే సామాన్య ప్రజానీకానికి జరిగే మేలులను వివరించి, తెలుగుదేశం పార్టీకి మద్దతు ప్రకటించమని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, పట్టణ తెలుగుదేశం పార్టీ సెక్రెటరీ మైనేని రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్లు కంచేటి గీతారాణి, ఇర్రి నరసింహారావు, పేరం సైదేశ్వర రావు, గొట్టె నాగరాజు, నాయకులు కేలి నాగేశ్వరరావు, వేముల రామకృష్ణ చింతల పుల్లయ్య, కావేటి కోటి, గంజనబోయిన శ్రీను, మార్తి అచ్చయ్య, భారత జగన్, పసుపు నూరిపెద్ద శివ, షేక్ జాన్మియా, బత్తుల మోసోబు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే భవిష్యత్తు గ్యారెంటీ

▲ పెడనలో కాగిత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం

▲ ఇంటింటికి వెళ్ల కరపత్రాల పంపిణీ

**పెడన (చైతన్యరథం)** : టీడీపీ మహానాడు వేదికగా రూపొందించిన భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలనే ఉద్దేశంతోనే రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తు గ్యారెంటీ చైతన్యరథయాత్రలు చేపట్టడం జరిగిందని, టీడీపీ ఆధ్వర్యంలో నడుస్తున్న బస్సు యాత్రలకు ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని పెడన నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ కాగిత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గంలోని కృత్తివెన్ను మండలం చిన్న గొల్లపాలెం గ్రామంలో నిర్వహించిన "భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి టీడీపీ రూపొందించిన కరప్రతాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సాధారబోయిన ఏడుకొండలు, కృత్తివెన్ను మండల టీడీపీ అధ్యక్షులు ఓడుగు తులసీరావు, ప్రధాన కార్యదర్శి పిన్నెంట్టీ రత్నాకరరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇంటింటికి తిరుగుతూ 'భవిష్యత్తు గ్యారెంటీ' పథకాల వివరణ

- చెత్తపన్ను కట్టకపోతే అమ్మఒడి రాదు.. అసలు ప్రభుత్వ పథకాలేరావు
- వృద్ధాప్య ఫించన్ తొలగిస్తాం.. రేషన్ బియ్యం కట్ చేస్తాం
- 10వ వార్డులో 3వరోజు 'భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో మహిళల ఆవేదన



**చిలకలూరిపేట(చైతన్యరథం):** ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని 'భవిష్య త్తు గ్యారెంటీ' అంశాలను వార్డు అధ్యక్షుడు అజారుద్దీన్,జిల్లా మైనార్టీ సెల్ నాయకులు కమల్ బాషా, మహిళా నాయకురాలు రమాదేవి వివరించారు. మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు భవిష్య త్తుకు గ్యారంటీ " టీడీపీ మినీ మ్యానిఫెస్టో గురించి ఇంటింటికి తిరుగుతూ 10 వ వార్డులో 3 వ రోజు పిల్లల కంపెనీ వద్ద నుండి ప్రారం భించారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జరిగిన అభివృద్ధిని వార్డు ప్రజలకు గుర్తు చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు, 18 నుంచి 58 ఏళ్ల మహిళలకు రూ.1500 ఆర్థిక సాయం, రైతులకు రూ.20వేల సాయం ఇవ్వనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వల్ల కలుగుతున్న పలు ఇబ్బందులను టీడీపీ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. రెండు వందలు, మూడు వందలు వచ్చే కరెంట్ బిల్లు ,7 వందలు,7వందల యాభై వస్తుందని, 73 ఏళ్ళు ఉన్న నాకు వస్తున్న వృధ్యాప ఫించన్ తొలగించారని కార ణాలు అడుగుతుంటే చెప్పటం లేదని తనకు స్వంత గుడిసె కూడా లేదని వృద్ధులు తెలిపారు. చెత్త పన్ను కట్టక పోతే అమ్మఒడి రాదని,అసలు ప్రభు త్వ పథకాలే రావని వాలంటరీలు బయపెడుతున్నారని, మహిళలు టీడీపీ నాయకుల దృష్టికి తెచ్చారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటినుండి పేద మధ్య తరగతి కుటుంబాల పై అధిక భారం మోపరన్నారు. నిత్య అవసరాల దగ్గర నుంచి మొదలుకొని కరెంట్ చార్జీలు, గ్యాస్ ధరలు, చెత్త పన్నులు, ఇంటి పన్నులు, ఏవి చూసిన పదిరెట్లు పెంచడం జరిగిందని ,సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చేది గోరంత అయితే దోపిడీ చేస్తుంది కొండంత అని మండిపడ్డారు. అభివృద్ధి పనులు ఊసే లేదన్నారు. ముస్లిం బాలికల వివాహానికి ప్రభుత్వం ఇచ్చే దుల్హన్ పథకం 4 ఏళ్లుగా అమలు చేయడం లేదని, ప్రమాద భీమా ఇవ్వడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రెటరీ షేక్ దరియావలి, షేక్ అమీర్ హంజ ,సయ్యద్ హుస్సేన్, సయ్యద్ సత్తార్ ,షేక్ హనిఫాబి ,షేక్ నాగుల్ మీరా,పఠాన్ అయూబ్ ఖాన్,తెలుగు యవత నాయకులు షేక్ కరిముల్లా,షేక్ మజహరుద్దీన్,షైక్ మహ్మద్ మాలిక్, అరుణ రఫీ అన్నమయ్య,షేక్ సాధిక్, హబీబ్, జానీ,బడేమియా తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని వైసీపీ : ముద్దరబోయిన



**నూజివీడు(చైతన్యరథం):** కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేని ప్రజాప్రతినిధులు రాష్ట్ర చరిత్రలో ఎవరైనా ఉన్నారా అంటే అది వైసిపి ప్రజా ప్రతినిదులేనని నూజివీడు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ముద్దర బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ముసునూరు మండలం, రమణక్కపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్ర మాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నూజివీడు నియోజక వర్గానికి అన్యాయం జరుగుతున్నా ప్రశ్నించలేని ప్రజా ప్రతినిధిని మనం ఎన్నుకోవడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వచ్చి ఉంటే చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసుకునేవారమని నియోజకవర్గం పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండేది అన్నారు. కానీ గత సాధారణ ఎన్నికల్లో చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన వైసిపి నాయకులు తరువాత దానిని రద్దు చేసినా అసెంబ్లీలో పల్లెత్తు మాట మాట్లాడకపోవడం నియోజకవర్గం ప్రయోజ నాలను కాపాడినట్లు ఎలా అవుతుందన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం లో పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు వరిగేది ఏది లేదని వచ్చేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని ప్రతి ఒక్క పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను అందించడ ంతోపాటు రోడ్లు డ్రైన్ల సమస్య లేకుండా కృషి చేస్తామని చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందేలా చేస్తామని ఫారెస్ట్ రెవెన్యూ జాయింట్ సర్వే నిర్వహించి నిరుపేద రైతులకు భూ సమస్యను పరిష్కరిస్తామని అర్హులైన ప్రతి రైతుకు వ్యవసాయానికి కావలసిన బిందు సేద్యం తదితరాలను సబ్సిడీపై అందిస్తామని ముద్దరబోయిన హామీ ఇచ్చారు.

# అమ్మఒడి సభలో సీఎం వ్యాఖ్యలు దుర్మార్గం

- మండిపడ్డ టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్



**చిత్తూరు (చైతన్యరథం)** : కురుపాంలో జరిగిన నాలుగో విడత అమ్మఒడి సభలో ముఖ్యమంత్రి జగన్ పసి హృదయాలైన విద్యార్థుల ముందు రాజకీ య ప్రసంగం చేయటం ముఖ్యంగా, మాజీ ముఖ్య మంత్రి ప్రతిపక్ష నాయకుల్ని దోపిడి దొంగతో పోల్చడం.. దొంగే... దొంగ ...దొంగ అన్నట్లుగా ఉందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ... ముఖ్యమంత్రి జగన్ తన ఎన్నికల అఫిడవిట్ లో 31 కేసుల్లో ఉన్నాయని, సిబిఐ, ఈడి కేసులు, 420 కేసులు ఉన్నాయని స్వయంగా తానే డిక్లరేషన్ ఇచ్చిన వ్యక్తి జగన్ అని అన్నారు. చంచలగూడ జైల్లో 16 నెలలు ఉంటూ తాను ఖైదీ నెంబర్ 6093 అన్న విషయాన్ని మర్చిపోవడం విడ్డూరంగా ఉందని, ప్రతి శుక్రవారం సిబిఐ కోర్టుకు హాజరవుతూ బెయిల్‌పై ఉన్న ఖైదీ సైతంచంద్రబాబుపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు ఇచ్చిన ఎన్నికల అఫడవిట్ లో ఎటువంటి కేసులు లేవని, జగన్ పై మాత్రం 31 కేసులు ఉన్నాయన్నారు. విద్యార్థుల సమక్షంలో సభ నిర్వహించే సమయంలో నాలుగు మంచి మాటలు చెప్పాల్సిందిపోయి పవన్ కళ్యాణ్ పెళ్లిళ్ళు, వారి వ్యక్తిగత విషయాలు గురించి మాట్లాడటం పసి హృదయాలపై విషయం చిమ్మేటమేనన్నారు. ముఖ్య మంత్రి హోదాలో ఉన్న జగన్ విద్యార్థుల సమక్షం లో ప్రతిపక్షాలన్నీ కలిపి నా వెంట్రుక కూడా పీకలేరు అని నోరు పారేసుకోవడం దుర్మార్గమన్నారు. ముఖ్యమంత్రి తన నోటి దూలను తగ్గించుకుంటే మంచిదని లేదంటే జగన్ వెంట్రుకలో వచ్చే ఎన్నిక ల్లో ప్రజలే పీకుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్ సహకారంతో కొత్తపల్లి సాంబయ్యకు ఇస్త్రీ బండి అందజేత



**మంగళగిరి(చైతన్యరథం):** మంగళగిరి పట్టణం 17వ వార్డుకు చెందిన రజక సోదరుడు కొత్తపల్లి సాంబయ్య భార్గవపేటలో ఇస్త్రీ చేసుకుంటూ సొంత బండి లేక ఇబ్బంది పడుతున్న తనకు ఇస్త్రీబండిని అందజేయవలసిందిగా నారా లోకేష్ కి అర్జీ రూపంలో విన్నవించుకున్నారు. కొత్తపల్లి సాంబయ్య జీవనోపాధి నిమిత్తం టిడిపి నాయకు లచే బుధవారం ఇస్త్రీ బండిని టీడీపీ నాయకులచే అందజేయించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, టీడీపీ నాయకులు నక్క రాజశేఖర్, వాకా మంగా రావు, వాకా మాధవరావు, మునగాల నాగలక్ష్మి, మునగపాటి శివ నాగేశ్వరరావు, మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు, సింహాద్రి రామారావు, చింత వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నవరత్నాలతో నటన.. అధికారులతో భజన.. ఇదే జగన్ పాలన

- నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- పెద్ద కొట్టల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి పల్లె నిద్ర



**నంద్యాల(చైతన్యరథం):** నవరత్నాల పేరుతో నటిస్తూ..రాష్ట్రం అంతా సుభిక్షం అంటూ అధికారులతో భజన చేయిస్తూ నాలుగేళ్ల వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి మండి పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నిర్వహి స్తున్న 'మీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో భాగంగా నంద్యాల మండలం పెద్ద కొట్టల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న భూమాకు టీడీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం మీ భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో తెలుగు దేశం విడుదల చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తిరిగి ప్రజల కు వివరించి వారి సమస్యలు తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారంటీ ఇస్తామని మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తూ 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు అకౌంట్‌లో నెలకు 15 వందలు ప్రతి ఇంట్లో స్కూల్ కి వెళ్ళే చిన్నారులకు ఏడాదికి 15వేలు, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం రైతన్న లకు ఏడాదికి 20వేలు ఇస్తామన్నారు. జగన్ బటన్ నొక్కుడు ఒట్టి భూటకం అని బటన్ నొక్కిన ఆరు నెలలకు కూడా లబ్ధిదారులకు డబ్బులు అంద డం లేదన్నారు. ఇచ్చిన హామీలు మొక్కుబడిగా కేవలం 20శాతం ప్రజలకు మాత్రమే అందిస్తు 80శాతం ప్రజలపై పన్నులతో బాదుడే బాదుడు కార్యక్రమం జగన్ నిర్వహిస్తున్నా రని భూమా దుయ్యబట్టారు. జగన్ పాలన లో పేదోడి పరిస్తితి దారుణంగా వుంద ని భూమా ఆవేదన వ్యక్తం చేశారు.. రాబోయే ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి ఏక పక్షంగా వుంటాయని 2024 ఎన్నికలలో గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని భూమా పిలుపు ఇచ్చారు.. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండల కన్వీనర్ గురునాధ రెడ్డి, అన్నపురెడ్డి కొండారెడ్డి, తెలుగు దేశం పార్టీ కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- పంట మునిగింది.... నష్ట పరిహారం ఇవ్వండి నిరసన కార్యక్రమం చేపట్టిన టీడీపీ నేత వర్మ



**పిఠాపురం (చైతన్యరథం)** : వైసీపీ అధికారంలోకి వచ్చాక రైతులకు మీ ప్రభుత్వం చేసిన మేలు ఏంటో చెప్పాలని, రైతుల వద్ద సేకరించిన ధాన్యానికి నిధులు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని టీడీపీ ఎమ్మెల్యే ఎస్.వీ.ఎస్.ఎస్ వర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పంట మునిగింది... పరిహారం ఇవ్వండి కార్యక్రమం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండ లం దుర్గాడ గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ... గత ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్నాయని, రైతులకు నష్టపరిహారం అందించ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంద న్నారు. ప్రభుత్వ ఉదాసీతను ఎండగడుతూ నాడు చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయి పర్యటన చేసి ప్రభుత్వం దిగివచ్చేలా చేశారని అన్నారు. ప్రభుత్వం రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం దబ్బులు ఇంత వరకు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం డబ్బులు వెంటనే ఇస్తామన్నారు. రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు అన్నదాత పథకం ద్వారా రైతుకు ఏడాదికి రూ.20 వేలు అర్థిక సాయం చేస్తామన్నారు. నియోజకవర్గంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం, అకాల వర్షాలకు పూర్తిగా నష్టపోయిన రైతులను ఇంత వరకు స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల రైతాంగం నష్టపోయిందన్నారు. వచ్చే నెల 5వ తేదిన టీడీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్ర పిఠాపురంలో జరగనుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వర్మ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బుగ్గనగారు రోడ్లపైకి వచ్చి చూడండి ప్రజల కష్టాలేంటో తెలుస్తాయి

- రోడ్డుపై పెద్ద పెద్ద గుంటలు పడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు
- డోన్ నియోజకవర్గంలో తెలుగు యువత నేతల నిరసన

ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రజల్లోకి వస్తే నడిచేందుకు రోడ్లు లేక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తెలుస్తాయని డోన్ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం డోన్ పట్టణంలో గత నెలలో అధికార పార్టీ నాయకులు ప్రారంభించిన వెంకటనాయునిపల్లె తమలపాకంత రోడ్డు చిన్నపాటి వర్షానికి కొట్టపోవడం, తారకరామనగర్ నందు రోడ్డు దెబ్బ తినడం, శ్రీరాంనగర్‌లో రోడ్డుపై పెద్దపెద్ద గుంటలు పడటంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డోన్ మండలం టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కోనేటి కాశీ విశ్వనాథ్, డోన్ పట్టణ టిడిపి తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం గౌతమ్‌రెడ్డి యువకులతో కలసి ప్లే కార్డులతో నిరసించారు.

బుగ్గన కిటికీల రోడ్డు, బుగ్గన తమలపాకు రోడ్డు ,బుగ్గన స్విమ్మింగ్ పూల్ రోడ్డు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, పాలరాజు, నీలం ప్రభాకర్, వేంకటేశ్వర్లు, ఉమాపతి, డోన్ నియోజకవర్గ యువకులు పాల్గొన్నారు.



చైతన్యరథం

# ప్రజా సమస్యలు పట్టించుకోరా..?

▼ మైలవరం ఎమ్మెల్యేను నిలదీసిన మాజీ మంత్రి దేవినేని ఉమా

▼ నియోజకవర్గంలో భవిష్యత్తు గ్యారెంటీ, పల్లె నిద్ర కార్యక్రమం



**మైలవరం (చైతన్యరథం) :** "మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మాటలు కోటలు దాటుతుంటే, చేతలు మాత్రం గుమ్మం దాటడం లేదు. మైలవరం పంచాయతీ ఉందో లేదో కూడా ప్రజలకు తెలియడం లేదు. నేను పల్లెనిద్ర చేస్తున్నానని మంచి నీరు, బ్లీచింగ్ చల్లారు, రోజు పల్లెనిద్రలు చేస్తే ప్రజా సమస్యలు పరిష్కరిస్తారా?" అని అధికార పార్టీ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ను టీడీపీ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిలదీశారు. బుధవారం మైలవరం పట్టణంలోని తారకరామానగర్ లో చేపట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ అవగాహన కార్యక్రమాన్ని దేవినేని ఉమా చేపట్టారు. ఈ నేపథ్యంలో పలువురు కాలనీ వాసులు వారి సమస్యలను ఉమా వద్ద ఏకరువు పెట్టారు. వైసీపీ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని పూర్తిగా గాలికొదిలేసి వ్యాపారాలు చేసుకుంటున్నారని, నమ్మి ఓట్లు వేసిన జనాన్ని గాలికొదిలేశారని మండిపడ్డారు. వర్షాల కాలం ప్రారంభం కావడంతో పలు ప్రాంతాల్లో మురుగు నీరు రోడ్లపైకి ప్రవహించడంతో రహదారులు మురుగు కూపలుగా మారాయన్నారు. టీడీపీ పేదలకు రెండు సెంట్ల స్థలాలు ఇస్తే... ఎమ్మెల్యే వసంత కేవలం సెంటున్నర మాత్రమే ఇచ్చి గొప్పలు చెప్పుకోవడంవిడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అంశాలను వివరించడమే లక్ష్యంగా భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, వచ్చే దసరా నాటికి పూర్తిస్థాయి మ్యానిపెస్టోని ప్రజల్లోకి తీసుకు వెళ్తామన్నారు. మైలవరం టీడీపీ పట్టణ అధ్యక్షులు మల్లెల రాధ ఇంట్లో బుధవారం దేవినేని ఉమా పల్లెనిద్ర చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శవ రాజకీయాలు చేసేది జగన్ రెడ్డి కాదా..

▼ బాబాయి హత్య చేయించి చంద్రబాబుపై నెట్టడం దాన్ని రాజకీయం చేయడం కాదా..

▼ శ్యాం మణికంఠ మృతి సమగ్ర విచారణ చేపట్టాలని టీడీపీ నాయకుల డిమాండ్

▼ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు



**కొత్తపేట(చైతన్యరథం):** తండ్రి శవం పక్కన పెట్టుకుని ముఖ్యమంత్రి పీఠం కోసం శవ రాజకీయ చేసింది వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కాదా...సొంత బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యను తెలుగుదేశం పార్టీ పై నెట్టి వేసి శవ రాజకీయం చేసింది జగన్మోహన్ రెడ్డి కాదా అని రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ప్రశ్నించారు. రాష్ట్రంలో కానీ, కుటుంబంలో కానీ ఏ సంఘటన జరిగినా దాన్ని తెలుగుదేశం పార్టీకి ఆపాదిస్తూ శవ రాజకీయాలు చేసింది వైసిపి నేతలేనని, తెలుగుదేశం పార్టీ పైనా, చంద్రబాబు నాయుడు పైనా, ప్రతి దాన్ని రాజకీయం చేయడం వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై వైసీపీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని, చంద్రబాబు వ్యక్తిత్వంపై స్థాయి మరచి అహంభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం కడలివారిపాలెంలో జూనియర్ ఎన్టీఆర్ వీరాభిమాని శ్యామ్ మణికంఠ మృతిపై ఆయన తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేయడంతో అ సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. మృతుని శరీరంపై గాయాలు అనుమానాస్పదంగా ఉండడంతో హత్య, ఆత్మహత్య అనే కోణంలో పోలీసులను దర్యాప్తు చేసి నిజాలు బయట పెట్టాలన్నారు. మృతుడు శ్యాం మణికంఠ మరణానికి వేధింపులు ఏమైనా కారణమై ఉంటాయా.. అనే కోణంలో కూడా దర్యాప్తు జరిగితే నిజాలు వెలుగులోకి వస్తాయని బండారు సత్యానందరావు అన్నారు.

**అభిమాని కుటుంబానికి 2 లక్షలు ఆర్థిక సాయం**

అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమాని శ్యామ్ మణికంఠ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించను న్నారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు తెలిపారు.

## టీడీపీ సూపర్ సిక్స్ పథకాలు పేదలకు ఎంతో మేలు

▼ పామర్రులో ఇంటింటికి భవిష్యత్తు కార్యక్రమం చేపట్టిన వర్ల కుమార్ రాజా



**పామర్రు(చైతన్యరథం):** తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ మినీ మానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ బుధవారం పామర్రు మండలం కనుమూరు గ్రామంలో వర్ల కుమార్ రాజా ఇంటింటి ప్రచారం చేపట్టారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాల గురించి తెలిపే కరప్రతాలను పంపిణీ చేశారు.

సంపద సృష్టి, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్న ఆయన... మహిళా శక్తిని గౌరవించే మహాశక్తి, అమ్మకు వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, యువతకు తోడుగా నిలిచే యువగళం, బీసీల రక్షణ చట్టం, పూర్ టురిచ్ పథకాలు ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, తెలుగుయువత నేతలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భవిష్యత్తు గ్యారెంటీ చైతన్య రథయాత్రలో భాగంగా చర్చా వేదిక : టీడీపీ నేతలు

▼ ఇదేం ఖర్మ మన గురజాలకి లఘుచిత్రం ప్రదర్శన



**పిడుగురాళ్ల (చైతన్య రథం):** తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథ యాత్రలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని వల్లెల గార్డెన్స్ లో మేధావులు, తటస్థులు, ప్రజా సంఘాలతో నిర్వహించిన చర్చా వేదికలో పాల్గొనడం జరిగింది. ఇదేం కర్మ మన గురజాలకి అంటూ ప్రదర్శించిన లఘుచిత్రం చర్చా వేదికకు హాజరైన అందరినీ ఆలోచింపజేసింది. పల్నాడు ప్రాంతంలో వైకాపా అరాచకాలు, హత్యా రాజకీయాలపై మేధావులు, తటస్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు , తెనాలి శ్రావణ్ కుమార్ , మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# 1న అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం



జమ్ము: దక్షిణ కాశ్మీర్ హిమాలయ పర్వతాల గుండా అమర్‌నాథ్ పవిత్ర గుహ పుణ్యక్షేత్రం వరకు సాగే అమర్‌నాథ్ యాత్ర జూలై 1న ప్రారంభం కానుంది. ఈ వార్షిక తీర్థయాత్రలో పవిత్ర గుహ పుణ్యక్షేత్రంలో సహజంగా ఏర్పడిన మంచు లింగం రూపంలోని ఈశ్వరుడిని భక్తితో దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు వరలి వస్తారు. 62 రోజుల పాటు సాగే ఈ యాత్ర జూలై 1 నుంచి ప్రారంభమై ఆగస్టు 31న ముగుస్తుంది. ఈ ఏడాది యాత్ర కోసం రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 17న ప్రారంభమైంది. అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్ సాధారణంగా హిందూ క్యాలెండర్ ప్రకారం స్కందషష్ఠితో ప్రారంభమై శ్రావణ పూర్ణిమతో ముగుస్తుంది. జమ్మూ, కాశ్మీర్ రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఏర్పాటైన అమర్‌నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డుకి 2000లో ఈ పవిత్ర గుహ పుణ్యక్షేత్రం నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. జమ్మూ, కాశ్మీర్ గవర్నర్ బోర్డుకి ఎక్స్-అఫిషియో చైర్మన్‌గా వ్యవహరిస్తారు. యాత్ర సాఫీగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిపించేందుకు అమర్‌నాథ్ యాత్ర కోసం దశలవారీ రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నారు. సమూహంగా కలిసి ప్రయాణించాలనుకునే యాత్రికుల నమోదును సులభతరం చేయడానికి గత సంవత్సరం బోర్డు గ్రూప్ రిజిస్ట్రేషన్‌ని ప్రవేశపెట్టింది. బంధువులు, స్నేహితులు, పొరుగువారితో కలిసి గ్రూప్ రిజిస్ట్రేషన్ కోసం కొన్ని మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ వార్షిక తీర్థయాత్ర చేపట్టాలనుకునే ప్రవాస భారతీయుల కోసం కూడా ఏర్పాట్లు చేశారు. ప్రవాస భారతీయుల నమోదు కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసింది.

## కేరళ మెడికల్ కళాశాలలో హిజాబ్ వివాదం



తిరువనంతపురం: కేరళలోని ఒక మెడికల్ కళాశాలలో హిజాబ్ వివాదం తలెత్తింది. తిరువనంతపురంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ కోర్సు చదువుతున్న విద్యార్థినులు ఆపరేషన్ థియేటర్‌లో తమను హిజాబ్(బురఖా)తో అనుమతించటం లేదంటూ ఫిర్యాదు చేశారు. శస్త్రచికిత్సల సమయంలో బురఖాలు నిబంధనలకు విరుద్ధమని సీనియర్ వైద్యులు అంటున్నారు. దీనిపై విద్యార్థినులు ప్రిన్సిపాల్‌కు లేఖ రాశారు. తమ మత విశ్వాసాల ప్రకారం ముస్లిం మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ హిజాబ్ ధరించడం తప్పనిసరి అని లేఖలో పేర్కొన్నారు. విద్యార్థుల డిమాండ్‌పై చర్చించేందుకు కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ లినెట్ మోరిస్ తెలిపారు. విద్యార్థుల డిమాండును ఇప్పట్లో అంగీకరించలేమని, ఆపరేషన్ థియేటర్లలో అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తున్నామని, రోగి భద్రతే ప్రధానమని ఆమె మీడియాతో అన్నారు. ఈ విషయంలో తాను ఒక్కరినే నిర్ణయం తీసుకోలేనని, ఇందుకోసం ఏర్పాటైన కమిటీ 10 రోజుల్లో పరిష్కారం చూపుతుందని చెప్పారు.

## ఢిల్లీలో పట్టపగలు మరో దోపిడీ

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో పట్టపగలు మరో దోపిడీ జరిగింది. ఢిల్లీలోని ప్రగతి మైదాన్ సొరంగంలో దోపిడీ జరిగి మూడు రోజుల గడవక ముందే దేశ రాజధానిలోని కశ్మీర్ గేట్ ప్రాంతంలో దుండగులు మరో దోపిడీకి పాల్పడ్డారు. ఈసారి బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఓ వ్యాపారి స్కూటర్‌పై వచ్చి సుమారు రూ.3లక్షల నగదును దోచుకున్నారు.

దీనిపై దర్యాప్తు జరుగుతోందని ఢిల్లీ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,బాధితుడు మంగళవారం తూర్పు ఢిల్లీలోని షహదారా నివాసి యుధిష్ఠిర్ సేతు ఫ్లైఓవర్‌పై తన వాహనాన్ని ఆపి ఒన ఫోన్ మాట్లాతుండగా నిందితులు డబ్బును తీసుకెళ్లారు. బాధితుడి స్కూటర్‌పై దొంగలు పారిపోతున్న దృశ్యాలు ఆ ప్రాంతంలో అమర్చిన భద్రతా కెమెరాలలో నమోదయ్యాయి. వీధి నేరాలను అదుపు చేసేందుకు సీనియర్ అధికారులతో ఢిల్లీ పోలీసులు రాత్రిపూట పెట్రోలింగ్‌ను ముమ్మరం చేసినప్పటికీ, గత 10రోజుల్లో ఢిల్లీలో నమోదైన మూడో దోపిడీ కేసు ఇది. కేవలం మూడు రోజుల క్రితం జూన్ 24న ప్రగతి మైదాన్ సొరంగంలో డెలివరీ ఏజెంట్‌ను, అతని సహచరుడిని తుపాకీతో బెదిరించి రూ.2లక్షలు దోచుకున్నారు. ఢిల్లీ పోలీసులకు అందిన సీసీ కెమెరా ఫుటేజీలో నలుగురు మోటార్‌సైకిల్‌పై వచ్చిన వ్యక్తులు కారును అడ్డగించి, ఓమియా ఎంటర్‌ప్రైజెస్ డెలివరీ ఏజెంట్, అతని సహచరుడిని తుపాకీతో బెదిరించి దోచుకున్నారు. ఈ దోపిడీకి సంబంధించి ఇప్పటివరకు ఏడుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. జూన్ 19న మండోలి ప్రాంతంలో ఓ వ్యక్తి నుంచి పట్టపగలే ముగ్గురు దుండగులు రూ.లక్ష దోచుకున్నారు. ఇసు నమోదు చేశామని, నిందితులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నామని ఢిల్లీ పోలీసులు ఘటన అనంతరం తెలిపారు.

## ఉమ్మడి పౌరస్మృతిని బలవంతంగా రుద్దలేరు

### - కాంగ్రెస్ నేత పీ చిదంబరం



న్యూఢిల్లీ: యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి)ను దేశ ప్రజలపై బలవంతంగా రుద్దలేరని కాంగ్రెస్ సీనాయర్ నాయకుడు పీ చిదంబరం అన్నారు. ఒక నిర్దిష్ట ఎజెండాతో నడిచే మెజారిటీ ప్రభుత్వం తన చర్యల ద్వారా దేశ ప్రజల మధ్య విభజనలను మరింతగా పెంచుతోందన్నారు. యూనిఫాం సివిల్ కోడ్‌పై ప్రజలను బలవంతం చేయలేమన్నారు.

నిరుద్యోగం, ధరల పెరుగుదల, ద్వేషపూరిత నేరాల సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రధానమంత్రి యూనిఫాం సివిల్ కోడ్ అంశాన్ని తెరపైకి తెస్తున్నారన్నారు. సమాజంలో చీలికలకు బీజేపీ యూనిఫాం సివిల్ కోడ్ ఉపయోగిస్తోందని ఆరోపించారు. దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ అవసరంపై ప్రధానమంత్రి మంగళవారం మధ్యప్రదేశ్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన విషయం తెలిసిందే. దీనిని చిదంబరం ప్రస్తావిస్తూ ఈ సమయంలో అది సాధ్యపడదని సూచించిన గత లా కమిషన్ నివేదికను ప్రధాని చదవాలన్నారు. యూనిఫాం సివిల్ కోడ్ సొంత ఎజెండాతో నడిచే మెజారిటీ ప్రభుత్వం దీనిని ప్రజలపై బలవంతంగా రుద్దజాలదన్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ద్వేషపూరిత నేరాలు, వివక్ష, రాష్ట్రాల హక్కులను తిరస్కరించడం వంటి అంశాలనుండి ప్రజల దృష్టిని మరల్చడానికి ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని చిదంబరం బుధవారం ట్విట్టర్‌లో పేర్కొన్నారు. సుపరిపాలనలో విఫలమైనందున, ఓటర్లలో చీలికలు తెచ్చి వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీజేపీ యూసీసీని మోహరించిందని చిదంబరం ఆరోపించారు.యూనిఫాం సివిల్ కోడ్ కోసం మాట్లాడినప్పుడు ప్రధానమంత్రి ఒక దేశాన్ని, ఒక కుటుంబంతో పోలుస్తూ మాట్లాడారు.. ఒక కోణంలో ఆ పోలిక నిజమని అనిపించవచ్చు.. వాస్తవికత చాలా భిన్నంగా ఉంటుంది. ఒక కుటుంబం రక్త సంబంధాలతో కలిసి ఉంటుంది. ఒక దేశం రాజ్యాంగం ద్వారా కలిసి ఉంటుంది. రెండూ భిన్నమైన అంశాలన్నారు.

## దేశ ప్రగతికి పీవీ సేవలు అమూల్యం

**కొనియాడిన ప్రధాని మోదీ**



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. పీవీది దూరదృష్టి గల నాయకత్వం అన్నారు. భారతదేశాభివృద్ధికి ఆయన నిబద్ధతతో సేవలందించారన్నారు. పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటున్నాను. ఆయన దూరదృష్టి గల నాయకత్వాన్ని, భారతదేశ అభివృద్ధికి కట్టుబడ్డ ఆయన నిబద్ధతను, మన దేశ ప్రగతికి ఆయన చేసిన అమూల్యమైన కృషిని మేము గౌరవిస్తున్నాము" అని ప్రధాని నరేంద్ర మోడీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ నివాళి

పీవీ నరసింహారావుకు నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ తన అధికారిక ట్విట్టర్‌లో ఆయన భారతదేశాన్ని తిరిగి ఆవిష్కరించిన విశిష్ట రాజనీతిజ్ఞుడని పేర్కొంది. భారత ఆర్థిక వ్యవస్థలో చెప్పుకోదగ్గ ఉదారవాద సంస్కరణలను ప్రవేశపెట్టిన భారత మాజీప్రధాని పీవీ నరసింహారావును ఆయన జయంతి సందర్భంగా మేము స్మరించుకుంటున్నాము. భారతదేశాన్ని తిరిగి ఆవిష్కరించిన విశిష్ట రాజ నీతిజ్ఞుడు పీవీకి మేము నివాళులర్పిస్తున్నాము అని కాంగ్రెస్ ట్వీట్ చేసింది. భారతదేశ ఆర్థిక అభివృద్ధికి, దేశ నిర్మాణానికి పీవీ చేసినకృషిని ఎప్పుడూ మరువ లేమని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేఅన్నారు.

# చైనా ప్రయోగించిన జీవాయుధమే కరోనా

**- వూహాన్ వైరాలజిస్ట్ వెల్లడి**




బీజింగ్: చైనా ఉద్దేశపూర్వకంగానే కరోనావైరస్‌ను జీవాయుధంగా రూపొందించిందని వూహాన్‌లోని ఒక వైరాలజిస్ట్ వెల్లడించాడు. ఇంటర్నేషనల్ ప్రెస్ అసోసియేషన్ సభ్యురాలు జెన్నిఫర్ జెంగ్‌తో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో చైనా వైరాలజిస్ట్ చావో షాన్ ఈ విషయం చెప్పారు. మానవులతో సహా వివిధ జాతుల మధ్య వ్యాప్తి చెందడానికి అత్యంత ప్రభావవంతమైన వైరస్‌ను గుర్తించే బాధ్యత తనకు, తన సహచరులకు అప్పగించారని మానవ హక్కుల కార్యకర్త వుహాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ పరిశోధకుడు చావో చెప్పారు. చావోకి 2019లో నాన్‌జింగ్ సిటీలోని ఉన్నతాధికారి నాలుగు రకాల కరోనా వైరస్‌లను అందించారని, వాటిలో ఏది అత్యంత తీవ్రంగా వ్యాపిస్తుందో పరీక్షించే బాధ్యత అప్పగించారు. గబ్బిలాలు, కోతులు, ఇతర జాతులపై ఆ వైరస్‌ను పరీక్షించారు. 2019వుహాన్‌లో జరిగిన మిలిటరీ వరల్డ్ గేమ్స్ సందర్భంగా తన సహచరులు చాలా మంది తప్పిపోయారని ఆఇంటర్వ్యూలో చావో పేర్కొన్నాడు. తరువాత, వారిని ఆరోగ్యం, పరిశుభ్రత పరిస్థితులను తనిఖీ చేయ డానికి వివిధ దేశాల అథ్లెట్లు బసచేసిన హోటళ్లకు పంపించారని వెల్లడించారు. పరిశుభ్రతను తనిఖీ చేయడానికి వైరాలజిస్టులు అవసరం లేదని, వైరస్ వ్యాప్తి కోసమే వారిని అక్కడికి పంపించి ఉంటారని చావో షాన్ అనుమానించారు.



## రష్యా క్షిపణి దాడిలో
# తొమ్మిది మంది మృతి

కీవ్: ఉక్రెయిన్‌లో రష్యా తాజా క్షిపణి దాడిలో తొమ్మిది మంది మృతి చెందారు. క్రమాటోర్స్క్ పట్టణంలోని రియా పిజ్జా రెస్టారెంట్‌లో చనిపోయిన వారిలో ముగ్గురు చిన్నారులు ఉండగా, కనీసం 56 మంది గాయపడ్డారు. ఈ రెస్టారెంట్ సైనికులు, జర్నలిస్టులకు ప్రసిద్ధి చెందింది,ఇది తూర్పున ఉక్రేనియన్ నియంత్రణలో ఉన్న అతిపెద్ద పట్టణాల్లో ఒకటి.

రెస్క్యూ కార్యకలాపాలు, శిథిలాల తొలగింపు కొనసాగుతున్నాయని ఉక్రెయిన్ స్టేట్ఎమర్జెన్సీ సర్వీస్ పేర్కొంది. ముగ్గురు పిల్లలతో సహా చనిపోయిన 9 మంది మృతదేహాలను శిథిలాల కింద నుండి వెలికితీశారని తెలిపింది. వాగ్నెర్ కిరాయి సైన్యం అధినేత ప్రిగోజిన్ విఫల తిరుగుబాటు ప్రభావం రష్యా పోరాటంపై పెద్దగా కనిపించటం లేదు. దురదృష్టవశాత్తూ, ప్రిగోజిన్ చాలా త్వరగా మెత్తబడటంతో కాబట్టి ఆతడి రష్యన్ శిబిరాల్లోకి వెళ్లలేకపోయిందని ఉక్రేనియన్ విదేశాంగ మంత్రి డిమిట్రో కులేబా బుధవారం తెలిపారు. ఇలా ఉంటే కానీ వాగ్నర్ యోధులను నిరాయుధులను చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు రష్యా ప్రకటించడంతో, అధ్యక్షుడు పుతిన్ ప్రధాన శత్రువు, జైలు పాలైన క్రెమ్లిన్ విమర్శకుడు అలెక్సీ నావల్నీ తీవ్రమైన విమర్శల దాడి ప్రారంభించాడు. పుతిన్ పాలన కంటే రష్యాకు పెద్ద ముప్పు మరొకటి లేదని నావాల్నీ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

# ఇరాక్ డ్యామ్ మరమ్మత్తుల కోసం ఇటలీ నిధులు



బాగ్దాద్: ఇరాక్‌లోని అతిపెద్ద డ్యామ్ మరమ్మత్తు కోసం ఇటలీ ప్రైవేట్ నిధులను అందిస్తోంది. ఇరాక్‌లోని మోసుల్ పట్టణానికి 50కి.మీ దూరంలో టైగ్రిస్ నదిపై ఉన్న మోసుల్ డ్యామ్ ఇరాక్‌లోని ఉత్తర ప్రాంతాలకు విద్యుత్‌తో పాటు, తాగు, సాగునీటిని అందిస్తుంది. దీనిని 1980లో నిర్మించారు. సాధారణ నిర్వహణ కూడా సరిగా లేకపోవడంతో డ్యామ్‌కు అత్యవసరంగా మరమ్మతలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. డ్యామ్‌ను 2014లో తీవ్రవాదులు స్వాధీనం చేసుకున్న దరిమిలా నిర్వహణ లోపానికి దారితీసి, డ్యామ్ నిర్మాణాన్ని బలహీనపరిచింది. 2016లో ట్రెవీ అనే ఇటాలియన్ కంపెనీ ప్రపంచ బ్యాంక్ నిధులతో 300 మిలియన్ల డాలర్లతో నిర్వహణ, మరమ్మత్తు పనులను చేపట్టింది. ఈ ప్రాజెక్ట్ 2019లో ముగిసింది. ఆనకట్టను నిర్వహించడానికి, ఇరాకీలకు శిక్షణ ఇవ్వడానికి తమ దేశం ప్రైవేట్ నిధులను అందించిందని ఇరాక్‌లోని ఇటలీ రాయబారి మౌరిజియో గ్రిగంటి చెప్పారు. మోసుల్ ఆనకట్ట ద్వారా ఇరాక్‌లో సుదీర్ఘ కరువును నివారణకు మార్గం సుగమమయింది. డ్యామ్ పునాదులు భూగర్భంలోకి పడిపోకుండా నిరోధించడంలో కంపెనీ కృషి చేస్తుందని ఇటలీ రాయబారి చెప్పారు. ఇటాలియన్ ప్రభుత్వం నిధులు సమకూర్చే ఇటాలియన్ ఏజెన్సీ ఫర్ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ సంస్థ ఇరాక్ జలవనరుల మంత్రిత్వశాఖకు నైపుణ్య శిక్షణ, భద్రతాపరమైన సలహాలు. సాంకేతికత బదిలీకి సహాయం అందిస్తోంది. ఇటలీ ప్రభుత్వం మోసుల్ డ్యామ్ పునరుద్ధరణకు నిధులు సమకూర్చింది. ఈ ఆనకట్టకు సంబంధించి గొప్ప విజయాన్ని సాధించింది. ఆనకట్టలు, జలాశయాల సరైన నిర్వహణ చాలా మంది ఇరాకీల జీవనోపాధిపై భారీ ప్రభావాన్ని చూపుతుంది. దీనికి ఇటలీ సహకారం అందించినందుకు గర్వంగా ఉందన్నారు.

# మసీదు సమీపంలో ఖురాన్ దగ్ధం నిరసనకు స్వీడన్ అనుమతి



స్టాక్‌హోమ్: స్వీడన్‌లోని సెంట్రల్ స్టాక్‌హోమ్‌లోని ప్రధాన మసీదు సమీపంలో బక్రీదు రోజున ఖురాన్‌ను దగ్ధం చేసి నిరసన తెనిపేందుకు ఒక వ్యక్తికి పోలీసులు అనుమతిని ఇచ్చారు. నాటోలో స్వీడన్ సభ్యత్వానికి టర్కీ ససేమిరా అంటున్న నేపథ్యంలో ఇలాంటి నిరసన ద్వారా పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందేమోనని అధికారులు అనుమానిస్తున్నారు. స్వీడిష్ రాజధానిలోని ఇరాక్ రాయబార కార్యాలయం వెలుపల ఖురాన్‌ను కాల్చడానికి అనుమతి కోసం గతంలో చేసిన దరఖాస్తులను పోలీసులు తిరస్కరించిన తర్వాత కోర్టుకు వెళ్లి అప్పీళ్లను గెలుచుకున్న వ్యక్తికి ప్రస్తుతం పోలీసులు అనుమతి మంజూరు చేశారు. సిటీ సెంటర్‌లోని సోడెర్‌మాల్మ్ ద్వీపంలోని ప్రధాన మసీదు వెలుపల అనుకున్న ప్రకారం ఈనిరసన జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందోనని అధికారులు అనుమానిస్తున్నారు. గత జనవరిలో స్టాక్‌హోమ్‌లోని టర్కిష్ రాయబార కార్యాలయం సమీపంలో ఖురాన్ అనువాద కాపీని తగలబెట్టి కొందరు నిరసన వ్యక్తం చేశారు. దీంతో నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్(నాటో)లోకి స్వీడన్ ప్రవేశానికి మద్దతు ఇవ్వడానికి టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ తిరస్కరించారు. ఖురాన్ ప్రతులను తగలబెట్టే నిరసనలకు స్వీడిష్ పోలీసులు అనేక సందర్భాల్లో భద్రతా కారణాలను చూపుతూ అనుమతులను నిరాకరించారు,అయితేవారి నిర్ణయాలను న్యాయస్థానాలు తోసిపుచ్చాయి. ఇలా ఉంటే తాజా నిరసన సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు దేశంలోని ఇతర ప్రాంతాల నుండి బలగాలను స్టాక్‌హోమ్ పోలీసులు పిలిపించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

## తల్లులకు జగన్ రెడ్డి
# మోసం చూసే,

## భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ
## చంద్రబాబు ప్రకటించారు
# తల్లికి వందనం





### జగన్ రెడ్డి మోసపు పధకం

కేవలం ఒక్క పిల్లోడికే రూ .13 వేలు మాత్రమే

ఆనేక అంక్షలు

4 ఏళ్ళు మాత్రమే (5 వ ఏడాది వచ్చే ప్రభుత్వం ఇవ్వాలి)

### చంద్రబాబు పెట్టిన తల్లికి వందనం

ఎంత మంది పిల్లలున్నా, అంతమందికీ వర్తింపు

ప్రతి పిల్లోడికీ రూ.15 వేలు, ముగ్గురుంటే రూ.45 వేలు

ఆంక్షలు ఉండవు

5 ఏళ్ళు, ప్రతి ఏడాది ఇస్తారు

**అమ్మఒడి పథకంలో మరోసారి కోత పెట్టిన జగన్ సర్కార్**

